PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 81 | విజయవాడ, బుధవారం 23 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 23 October 2024 | Rs

శంకరన్ జీవితం స్ఫూర్తిదాయకం

- జయంతి సభల్లో వక్తలు 3

commonwealth games GLASGOW 2026 8

కామన్వెల్త్‌లో పది క్రీడలు తొలగింపు

- ఖర్చుల భారం తగ్గింపునకు అంటూ సమాఖ్య ప్రకటన

విజయవాడలోని పున్నమిఘాట్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన డ్రోన్ విన్యాసాలను తిలకిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

15 రోజుల్లో డ్రోన్ పాలసీ

- ఓర్వకల్లులో హబ్
- సమ్మిట్ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు
- అబ్బురపర్చిన విన్యాసాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు, విద్యావేత్తల నుండి సలహాలు, సూచనలు తీసుకుని 15 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ డ్రోన్ పాలసీని ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ, ఎపి డ్రోన్ కార్పోరేషన్ సంయుక్తంగా మంగళగిరిలోని సికె కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో 300 ఎకరాలను డ్రోన్ హబ్ కోసం కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. హబ్ ఏర్పాటు అనంతరం 35 వేల మందికి డ్రోన్ పైలట్లుగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ హబ్‌లోనే డ్రోన్ల తయారీ రంగాన్ని ప్రారంభిస్తామని, దీనికి సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డ్రోన్ సిటి ఆఫ్ ఇండియాగా అమరావతిని తీర్చిదిద్దడం తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే కాలమంతా డేటాదేనని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్‌తో డేటా ను ఉపయోగించి నిర్ధిష్టమైన సమాచారాన్ని పొందవచ్చని చెప్పారు. ఎపి డ్రోన్ కార్పొరేషన్ సిఎం సమక్షంలో క్వాలిటి కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తిరుపతి ఐఐటిలతో ఎంఒయూ కుదుర్చుకుంది. డ్రోన్ ఎకో సిస్టమ్ కొరకు స్ట్రాటజీ ఫ్రేమ్ వర్క్ కాన్సెప్ట్ పేపర్‌ను విడుదల చేసిన అనంతరం డ్రోన్ ఎక్స్‌పోను సిఎం చంద్రబాబు ప్రారంభించారు.

ప్రపంచ డ్రోన్ హబ్‌గా ఎపి : రామ్మోహన్‌నాయుడు

ప్రపంచ డ్రోన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి బాధితులకు ఆహారం, నీరు పంపిణీ చేయడం సరికొత్త విప్లవమన్నారు. దీనిపై ప్రధాని మోడీ సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. దేశంలో పదేళ్ల కిందట 74 ఎయిర్ పోర్టులుంటే ఇప్పుడు ఆ సంఖ్య 157కు చేరిందన్నారు. పౌర విమానయానం అభివృద్ధి కోసం మిగతా 7లో

ప్రత్యామ్నాయ విధానాలతోనే వ్యవసాయాభివృద్ధి

- ఎపి రైతు సంఘం జాతీయ సదస్సులో కేరళ మంత్రి ఎంబి రాజేష్

వ్యవసాయ రంగ సమస్యలపై నిర్వహించిన జాతీయ సదస్సులో మాట్లాడుతున్న కేరళ మంత్రి ఎంబి రాజేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రత్యామ్నాయ విధానాలతోనే వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని కేరళ స్థానిక స్వపరిపాలన, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి ఎంబి రాజేష్ అన్నారు. 'వ్యవసాయ రంగ సమస్యలు - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు' అనే అంశంపై మంగళవారం విజయవాడ ఎంబివికెలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు జరిగింది ఎపిరైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో రాజేష్ మాట్లాడుతూ పరిమిత అధికారాలతో పాటు, కేంద్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేసినప్పటికీ ప్రత్యామ్నాయ ప్రజా ప్రణాళిక ద్వారా వ్యవసాయ రక్షణకు, రైతుల సంక్షేమానికి కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. 1957లో ఇఎంఎస్ నంబూద్రిపాద్ నేతృత్వంలో ఏర్పడిన తొలి ప్రభుత్వంలోనే ఈ దిశలో బీజం పడిందని అన్నారు. నాడు భూ సంస్కరణలు, అధికార వికేంద్రీకరణ మీద దృష్టి పెట్టారని, ఆ కృషే నేడు కేరళ పలు రంగాల్లో మొదటి స్థానంలో నిలిచేందుకు దోహదపడిందన్నారు. కేరళలో స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా తీర్చిదిద్దుతున్నామని, వీటికి కేటాయించే నిధుల్లో 30శాతం వ్యవసాయ, అనుబంధ రంగాల రక్షణకు ఖర్చు చేస్తున్నామన్నారు. కుడుంబశ్రీ(సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు)ను ఏర్పాటు చేసి మహిళా సాధికారికతకకు కృషి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం మీద 3.16లక్షల సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో 46లక్షల మంది మహిళలు ఉన్నారని తెలిపారు. 90వేల సాగు గ్రూపులు ఏర్పాటు చేసి లక్షలాదిమంది మహిళలను భాగస్వామ్యులను చేసినట్లు మిగతా 2లో

రూ.9 లక్షల కోట్లు ఆవిరి

- సెన్సెక్స్ 930 పాయింట్ల పతనం 3

ఉక్రెయిన్‌లో శాంతి నెలకొనాలి

- అవసరమైతే సాయానికి సిద్ధం : ప్రధాని మోడీ
- కజన్‌లో పుతిన్‌తో భేటీ

7

పండమేర వంక ప్రవాహంతో నీట మునిగిన అనంతపురం రూరల్ ఉప్పరపల్లి జగనన్న లేఅవుట్

'అనంత'లో వర్ష బీభత్సం

- నీటమునిగిన కాలనీలు, లోతట్టు ప్రాంతాలు
- పలు పంటలకు నష్టం
- 80 గొర్రెలు మృతి

ప్రజాశక్తి- యంత్రాంగం

కరువు సీమ ఉమ్మడి అనంతపురం జిల్లాలో కురిసిన కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు పంటలకు నష్టం వాటిల్లింది. సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు ప్రారంభమైన వర్షం మంగళవారం ఉదయం ఆరు గంటల వరకూ కొనసాగింది. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి, రాప్తాడు, పెనుకొండ, కొత్తచెరువు మండలాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. అనంతపురంలోని పండమేరు వంక పొంగి పొర్లడంతో శివారు కాలనీలు నీటమునిగాయి. పండమేరువంక పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అర్ధరాత్రి మూడు గంటల సమయంలో ఒక్కసారిగా మోకాళ్లలోతు వరద నీరు రావడంతో కాలనీవాసులు కట్టుబట్టలతో అక్కడి నుంచి బయటకు వచ్చేశారు. కొందరు ప్రాణభయంతో మిద్దెలపైకి ఎక్కారు. ఇళ్లలోకి నీరు చేరి సామగ్రి మొత్తం తడిసిపోయింది. పలు ద్విచక్ర వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. పోలీసులు, రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు. మిద్దెలపై ఉన్న వారిని సురక్షితంగా కిందకు దించి పునరావాస కేంద్రాలకు తరలించారు. శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి, రాప్తాడు మండల పరిధిలోని బండమీదపల్లి చెరువులు తెగాయి. వీటి కింద ఉన్న పంట పొలాలు నీటమునిగాయి. బండమీదపల్లి గ్రామంలో బోయ మాధవయ్యకు చెందిన 80 గొర్రెలు చనిపోయాయి. రాప్తాడు, రామగిరి, ఎన్ఎస్ గేటు, కనగానపల్లి, పెనుకొండ, పుట్టపర్తి, ధర్మవరం, కొత్తచెరువు ప్రాంతాల్లో రహదారులు జలమయం కావడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. రాప్తాడు మండలం పర్వతదేవరపల్లి వద్ద ఎన్‌హెచ్ 44పై వరద నీరు ప్రవహించడంతో బెంగళూరు-హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలు ఉదయం 11 గంటల వరకు నిలిచిపోయాయి. అనంతపురం రూరల్, ధర్మవరం, కొత్తచెరువు, పుట్టపర్తి, రాప్తాడు, కనగానపపల్లి, బొమ్మనహాల్ తదితర మండలాల్లో పంటలు నీటమునిగాయి. రాయదుర్గం మండలంలో వర్షం ధాటికి పలు చెక్ డ్యామ్‌లు దెబ్బ తిని నీరు వృథాగా బయటకుపోయింది. చిత్రావతి నదికి భారీగా వరద నీరు పోటెత్తింది. ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి ప్రసాద్ ముంపు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలు పరిశీలించారు. వర్షం వల్ల నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో ద్వారా తెలిపారు.

బహుదా నదిపై కల్వర్టు తెగిపోవడంతో రాకపోకలకు అంతరాయం

చిత్తూరు జిల్లాలో కురిసిన వర్షాలకు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కల్వర్టులు తెగి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తవణంపల్లి మండలం అరగొండ-సరకల్లు మార్గంలోని తొడతర వద్ద బహుదా నదిపై కల్వర్టు తెగిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సోమల మండలం పెద్దఉప్పరపల్లి అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి గార్గేయ నది ఉధృతంగా ప్రవహించడంతో కొర్లగుంటవారిపల్లి ప్రాజెక్టు నిండి మొరవ పారుతోంది.

ఉధృతంగా కట్టలేరు వాగు

ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో, వినగడప వద్ద డైవర్షన్ రహదారిపై నుండి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. ఈ రహదారిపై నుండి లోడుతో వెళు _న్న టిప్పర్ నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సాయంత్రానికి టిప్పర్‌ను రహదారి నుండి పక్కకు తీసుకొచ్చారు. అనంతరం వాహనాల రాకపోకలు కొనసాగాయి.

విశాఖ ఉక్కుపై విఆర్ఎస్ పిడుగు

- సర్వేకు సిద్ధమైన యాజమాన్యం
- ప్రైవేటీకరణ కోసం వేగంగా కేంద్రం చర్యలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి నేతలు చెప్పే మాటలు ఎలా ఉన్నప్పటికీ, నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రైవేటీకరణ దిశలో వేగంగా చర్యలు తీసుకుంటోంది. తాజాగా ఉక్కు కార్మికులు, ఉద్యోగులపై స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (వలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ -విఆర్ఎస్) పిడుగు పడింది. సిబ్బంది సంఖ్యను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా స్టీల్‌ప్లాంట్‌లోని మానవ వనరుల విభాగం మంగళవారం జారీ చేసిన సర్క్యులర్ కలకం రేపింది. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం తాము ఆందోళన చేస్తుంటే దానిని ఏమాత్రం పట్టించుకోకుండా విఆర్ఎస్ సర్క్యులర్‌ను జారీ చేయడం ఏమిటని కార్మికులు ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

'సర్వే ' నిజమేనా..?

సర్క్యులర్‌లో సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ కార్మికులు, ఉద్యోగుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఎంప్లాయ్ పోర్టల్ సపోర్ట్ సిస్టమ్‌లో 'సర్వే ఫర్ విఆర్ఎస్' పేరుతో ఒక మాడ్యుల్‌ను రూపొందించినట్లు సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొంది. భాగస్వాములయ్యేవారి అభిప్రాయాల ను తీసుకునేందుకు సర్వేలను నిర్వహించే సంగతి తెలిసిందే. ఈ తరహా సర్వేల్లో అవును, కాదు అని సమాధానం వచ్చేలా ప్రశ్నలు ఉంటాయి. అయితే, ఉక్కు యాజమాన్యం జారీ చేసిన సర్క్యులర్‌లో దీనికి భిన్నంగా అర్హులైన ఉద్యోగులు విఆర్ఎస్‌కు ఈ మాడ్యుల్ ద్వారా 'అంగీకారం (విల్లింగ్‌నెస్) తెలపాలని పేర్కొనడం చర్చనీయాంశమైంది. అయితే, సర్వేలో పాల్గొన్న వారు 'అంగీకారం' తెలిపినంత మాత్రాన దానికి విఆర్ఎస్‌కు దరఖాస్తుగా పరిగణించబోమని సర్క్యులర్‌లో తెలిపారు.

ఉద్యోగుల కుదింపు కుట్రలను ఆపాలి : సిపిఎం

విఆర్ఎస్ సర్వే పేరుతో విశాఖ ఉక్కు కార్మికులు, అధికారుల తగ్గింపు కుట్రలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒకవైపు స్టీల్‌ప్లాంట్‌ను అభివృద్ధి బాట పట్టిస్తామని, నవంబర్ నుంచి రెండో బ్లాస్ట్ ఫర్నేస్‌ను నడిపించే పనులు ప్రారంభిస్తామని ప్రకటనలు చేస్తూ.. మరో వైపు కార్మికులను, ఉద్యోగులను తగ్గించడానికి పూనుకోవడం దారుణమని పేర్కొన్నారు.



RASHTRIYA ISPAT NIGAM LIMITED
VISAKHAPATNAM STEEL PLANT
VISAKHAPATNAM-530031

HUMAN RESOURCE DEPARTMENT – POLICIES & RULES

No. HR/RR/8(3)/e-dak: 188 | Date: 22nd October, 2024

CIRCULAR NO.10 / 24

Sub: Survey for RINL Voluntary Retirement Scheme

1. It is planned to ascertain the willingness of eligible employees of RINL to avail the Voluntary Retirement Scheme (VRS).
2. In this regard, a module titled "VRS" has been created on the Employee Portal Support System (EPSS), featuring a sub-module titled "Survey for VRS."
3. This survey is applicable to all regular employees (executives and non-executives) of RINL. Employees must have at least 15 years of service at RINL and should attain 45 years as on 30 September, 2024. Eligible employees are only provided access for submitting willingness in EPSS.
4. Employees may give their willingness in the screen available on or before 29.10.2024.
5. This survey is only for assessing willingness for VRS and the same cannot be considered as an application for VRS.

(V Aruna)
DGM (HR)-P&R & Rectt.

Distribution: Standard.

సర్క్యులర్‌లో ఏముంది?

10/24 నెంబర్‌తో జారీ అయిన ఈ సర్క్యులర్‌లో ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు, ఎగ్జిక్యూటివ్‌లకు ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నట్లు పేర్కొంది. ఎవరైనా విఆర్ఎస్ తీసుకోవాలని భావిస్తే యాజమాన్యం ఆ సౌకర్యం కల్పిస్తుందని, ఆ దిశలో ఆలోచించే వారు ముందుకు రావాలని ఆ సర్క్యులర్‌లో పేర్కొంది. రెగ్యులర్ ఉద్యోగు (ఎగ్జిక్యూటివ్‌లు, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు)లకు ఈ విఆర్ఎస్ వర్తిస్తుందని తెలిపింది. 2024 సెప్టెంబర్ 30 నాటికి 45 ఏళ్లు నిండిన వారు (15 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకుని ఉంటే) విఆర్ఎస్‌కు అర్హులని పేర్కొంది. ఉద్యోగులు ఈ నెల 29లోగా తమ ఇష్టాన్ని వెల్లడించాలని డెడ్‌లైన్ విధించింది. ఈ సర్క్యులర్ హెచ్ఆర్ అండ్ పిఆర్ డిజిఎం వి.అరుణ పేరిట విడుదలైంది.

బిఎస్ఎన్ఎల్ కాషాయీకరణ

మూడు రంగులతో కొత్త లోగో

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికాం దిగ్గజ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) చిహ్నానికి కేంద్రంలోని బిజెపి నేతృత్వ ఎన్‌డిఎ ప్రభుత్వం కాషాయ రంగు పులిమింది. దూరదర్శన్ చిహ్నాన్ని ఇదివరకే కాషాయీకరణ చేసిన మోడీ సర్కార్ తాజాగా బిఎస్ఎన్ఎల్ లోగోను కూడా మార్చేసింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ నూతన లోగోను, ఏడు కొత్త సర్వీసులను కేంద్ర టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు. ఇదివరకు ఉన్న నమూనాలోనే చిహ్నాన్ని కొనసాగించి..అందులోని రంగులను మాత్రమే మార్చారు. ఇందులో కాషాయ రంగు కొట్టొచ్చినట్టు కనిపిస్తుండగా..తెలుపు, ఆకుపచ్చ రంగులను కొద్దిగా వినియోగించారు. మధ్యలో భారత చిత్ర పటాన్ని ఉంచారు. అయితే మునుపటి లోగోనే చాలా మెరుగ్గానూ, గుర్తు పట్టేందుకు వీలుగానూ ఉండిందని, కేవలం కాషాయీకరణలో భాగంగానే లోగో మార్చారని విమర్శలొస్తున్నాయి.

బొటనవేలు, చూపుడు వేలుకు గాయమైన టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ

వక్ఫ్ బిల్లుపై జెపిసి సమావేశంలో వాగ్వాదం

- గ్లాస్ పగలగొట్టిన టిఎంసి సభ్యులు కల్యాణ్ బెనర్జీ
- బొటనవేలు, చూపుడు వేలుకు గాయం
- ఒకరోజు సస్పెన్షన్ వేటు 7

డిస్టిలరీల్లో సిఐడి తనిఖీలు

3

తప్పించుకునేందుకు తప్పదోవ!

- పైపులైన్ ద్వారానే నీటి కాలుష్యం?
- మరణాలకు ఆరోగ్య శాఖ నిర్లక్ష్యమే కారణమా?
- గుర్ల డయేరియా నివేదికలపై సందేహాలు

గుర్ల పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న డయేరియా రోగులు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా మరణాలపై వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. సోమవారం జిల్లాకు వచ్చిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, విచారణ అధికారిగా జిల్లాకు మంగళవారం వచ్చిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వద్ద కూడా ఇవే కథనాలు వినిపించారు. ప్రభుత్వం హుందాగా వాస్తవాలను బయటపెట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటుందా? లేక ప్రతిపక్ష పార్టీల విమర్శలకు తావిచ్చినట్టుగా ఉంటుందని భావించి జిల్లా యంత్రాంగం వైఫల్యాలను దాచిపెడుతుందా? చూడాలి. చంపావతి నదిలో ఆర్ఎస్ఆర్‌పేట వద్దగల సమగ్ర రక్షిత మంచినీటి పథకం ద్వారా గుర్లతోపాటు 27 పంచాయతీలకు తాగునీరు సరఫరా అవుతోంది. ఇందులో మూడు మార్గాలు ఉన్నాయి. గుర్ల, కోటగండ్రేడు, గోషాడ, పున్నపురెడ్డిపేట, గూడెం, గరికివలస తదితర గ్రామాలకు ఒకటవ మోటర్ ద్వారా నీరు సరఫరా అవుతోంది. రెండో మోటర్ ద్వారా ఎస్ఎస్ఆర్‌పేట, మన్యపురిపేట, వల్లాపురం, దమరసింగి సహా పలు గ్రామాలకు నీరందుతోంది. మూడో మోటార్ ద్వారా నేరుగా గుజ్జింగివలస మీదుగా చుక్కపేట, అచ్యుతాపురం, గరివిడి కొండపాలెం పంచాయతీ నీళ్ల ట్యాంకు వరకు వెళు _ంది. అక్కడి నుంచి వివిధ గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. ఇందులో గుర్ల గ్రామంలో ఏడు, అదే లైనులోని కోటగండ్రేడులో ఒకటి మొత్తం ఎనిమిది డయేరియా మరణాలు సంభవించడంతో అధికారులు తొలుత భూగర్భజలాలు కలుషితమయ్యాయని నమ్మబలికారు. సోమవారం వచ్చిన పవన్ కల్యాణ్‌కు బహిరంగ మలవిసర్జన కారణంగా నీరు కలుషితమైనట్లు సమీక్షా సమావేశంలో నివేదిక ఇచ్చారు. అయితే, మూడు రూట్లలోని అనేక గ్రామాల్లో డయేరియా కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా గుర్ల మీదుగా పైపులైన్లు వెళ్లే కోటగండ్రేడులో ఒక మహిళ డయేరియాతో మృతి చెందారు ఇదే రూటులోని గోషాడ, పున్నపురెడ్డిపేట, గూడెంలో ఇప్పటికీ డయేరియా కేసులు ఉన్నాయి. ఎస్ఎస్ఆర్‌పేట, మన్యపురిపేట, వల్లాపురం, దబరసింగి, కెల్ల, మిగతా 2లో

సత్వరమే రైల్వే ప్రాజెక్టులు పూర్తి

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- రెవెన్యూ, ఆర్అండ్బి అధికారులతో టాస్క్‌ఫోర్స్
- డబ్లింగ్ సహా ఇతర ప్రాజెక్టులు నాలుగేళ్లలో పూర్తి



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో చేపట్టిన అన్ని రైల్వే ప్రాజెక్టులు నిర్దేశిత లక్ష్యంతో త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. దీనికోసం రెవెన్యూ, ఆర్అండ్బి అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో మొత్తం రూ.72 వేల కోట్లతో రైల్వే ప్రాజెక్టులు చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారని, దానికి అనుగుణంగా వేగవంతంగా పనులు చేపట్టాలని సూచించారు. రైల్వేలైన్ల పనులు, భూసేకరణ, ఆర్థిక అవసరాలు వంటి అంశాలపై రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిఎం సమీక్షించారు. ఆయా ప్రాజెక్టుల్లో జాప్యానికి కారణాలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రైల్వే ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా భూసేకరణ సమస్యలు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోటిపల్లి - నర్సాపూర్ రైల్వేలైన్‌కు నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి - కొవ్వూరు లైన్‌కు భూసేకరణ పూర్తిచేసి పనులు మొదలుపెట్టాలని అన్నారు. కడప-బెంగళూరు లైన్ ఎలైన్‌మెంట్లో మార్పులు జరిగాయని, దీనిపై మరింత చర్చించి నిర్ణయం తీసుకోవాలని, రేణిగుంట-గూడూరు 83 కిలోమీటర్లకు సంబంధించి రూ.884 కోట్ల పనులు చేపట్టాలన్నారు. ఈ ప్రాజెక్టుకు నాలుగు నెలల్లో భూసేకరణ పనులు పూర్తి చేసి మూడేళ్లలో పనులు పూర్తి చేయాలని తెలిపారు. నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో 11 ఎకరాల భూసేకరణకు రూ.20 కోట్లు వెంటనే ఇచ్చేందుకు సిఎం అంగీకరించారు. అలాగే డబ్లింగ్ పనులనూ నాలుగేళ్లలో పూర్తి చేయాలన్నారు. గుంటూరు-గుంతకల్లు మధ్య 401 కిలోమీటర్ల డబ్లింగ్ పనులను 12 నెలల్లో పూర్తి చేయాలని సూచించారు. అమృత్ ప్రాజెక్టు కింద కుప్పం రైల్వే స్టేషన్లో రూ.6.98 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అధికారులు తెలపగా, స్టేషన్ డిజైన్లు మెరుగుపరచాలని సిఎం సూచించారు. రూ.433 కోట్లతో విశాఖపట్నం, రూ.24 కోట్లతో విజయవాడ, గుణదల స్టేషన్ పనులు, రూ.40 కోట్లతో గుంటూరు, కర్నూలు స్టేషన్ పనులు వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. మొత్తం 72 స్టేషన్లలో రూ.3,170 కోట్లతో జరుగుతున్న పనులన్నీ రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని సిఎం సూచించారు. ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వేలైన్‌కు రూ.2,239 కోట్లు ఖర్చవుతుందని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 390 లెవెల్ క్రాసింగులు ఉండగా, ప్రస్తుతం 63 ఆర్ఓబిలు ఉన్నాయని తెలిపారు. 285 ఆర్ఓబిఆలు మంజూరు కావాల్సి ఉందని పేర్కొన్నారు. రైల్వే ప్రాజెక్టులపై మరింత సమగ్ర సమాచారంతో చర్చించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో రోడ్, రైల్, ఎయిర్ నెట్‌వర్కును అనుసంధానం చేస్తూ ప్రాజెక్టులు పూర్తి చేస్తే మంచి ఫలితాలు వస్తాయని, దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు బిసి జనార్ధనరెడ్డి, రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వన్య ప్రాణులను వేటాడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో చిరుత పులులను చంపుతున్న ఘటనలపై సమగ్రంగా విచారణ చేపట్టాలన్నారు. చిరుత పులిని చంపడం అత్యంత హేయమైన చర్యగా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కౌండిన్య అభయారణ్యం, తాళ్లమడుగు అటవీ ప్రాంతంలో చిరుతల అనుమానాస్పద మరణాలపై విచారణ చేసి నేరస్తులను గుర్తించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అన్ని వన్యప్రాణుల వేట ఘటనలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని వైల్డ్ లైఫ్ విభాగ అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ శిక్షణ

- సాంఘిక సంక్షేమశాఖ కమిషనరుకు కెవిపిఎస్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ పునరుద్ధరించి అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న దళిత, గిరిజన అభ్యర్థులకు వసతితో కూడిన శిక్షణ ఇప్పించాలని సాంఘిక సంక్షేమశాఖ కమిషనరును కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి కోరారు. ఈ మేరకు మంగళవారం కమిషనరుకు సమర్పించిన లేఖను మీడియాకు విడుదల చేశారు. శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ శిక్షణ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శిక్షణ ఇచ్చేందుకు నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించాలని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సి ప్రకటించినందున శిక్షణ అంశంపై అందరికీ వినతులు సమర్పించామని తెలిపారు. అలాగే దరఖాస్తు తేదీని అక్టోబరు 21గా పేర్కొన్నారని, దీన్ని పొడిగించాలని, దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంతమందికి శిక్షణ ఇస్తారో దాన్ని కూడా స్పష్టం చేయాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి

- సిఎస్‌కు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ జెఎసి వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యుత్, ఆర్‌టిసి, హౌసింగ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, సమగ్రశిక్షా, ఎన్‌హెచ్ఎం వంటి 30 ప్రభుత్వ పథకాల్లో మున్సిపల్, పంచాయతీ, ఆరోగ్యశ్రీ ధార్మిక సంస్థలు, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న మూడున్నర లక్షల మంది అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎపి సిఎస్‌కు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ జెఎసి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం పంపిన వినతిని జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, కో-ఛైర్మన్ బి కాంతారావు, కోశాధికారి డి దయామణి మీడియాకు విడుదల చేశారు. ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు మాత్రమే ఎంటిఎస్‌ను అమలు చేసిందని, దాదాపు 2.50 లక్షల మంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే ఎంటిఎస్ అమలు చేయాలని కోరారు. 2014 జూన్ నాటికి పనిచేస్తున్న ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులిచ్చినా ఇప్పటికీ రెగ్యులరైజ్ కాలేదని పేర్కొన్నారు. వారికి న్యాయం చేయాలని కోరారు.

ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరద

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా నదికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి ప్రకాశం బ్యారేజీకి మంగళవారం 2,15,377 క్యూసెక్కుల వరద వస్తుండగా అదే స్థాయిలో దిగువకు విడుదల చేశారు. దీంతో బ్యారేజీ 70 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ ప్రవాహం బుధవారం ఉదయానికి తగ్గుతుందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మంగళవారం రాత్రి 8 గంటలకు అందిన సమాచారం ప్రకారం నాగార్జున సాగర్‌కు ఎగువ నుంచి 1.12 లక్షలు క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా అదే స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు 71,923 క్యూసెక్కులు వస్తుండగా దిగువకు కేవలం 16 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో బుధవారం సాయంత్రానికి ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం తగ్గుతుందని భావిస్తున్నారు. మున్నేరు, కట్టలేరు తదితర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహం ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతోంది.

మీడియా సంస్థలకు అవార్డులు

- ఎంట్రీలకు ఆహ్వానం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఓటు హక్కు వినియోగ ఆవశ్యకతపై ఓటర్లకు చైతన్యం, అవగాహన ప్రచారంలో ఉత్తమంగా కృషి చేసిన మీడియా సంస్థలకు 2024 పేరిట కేంద్ర ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రదానం చేసేందుకు ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా (టెలివిజన్, రేడియో) ఆన్‌లైన్ (ఇంటర్నెట్, సోషల్) మీడియా రంగాల్లో ఓటర్లలో చైతన్యం, అవగాహన పెంపొందించేందుకు ఉత్తమ కృషి చేసిన వారికి రంగానికి ఒక అవార్డు వంతున కేంద్ర ఎన్నికల సంఘం 2012 నుంచి ప్రతియేటా అవార్డులు అందిస్తోందన్నారు. 2024కు సంబంధించి వచ్చే ఏడాది జనవరి 25వ తేదీ జాతీయ ఓటరు దినోత్సవం రోజున అవార్డులు ప్రదానం చేయనుందని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమాలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చొరవ వంటి అంశాలపై ప్రచురితమైన, ప్రసారం చేసిన కథనాలను పరిగణనలోకి తీసుకుంటుందని పేర్కొన్నారు.

ఎంట్రీలను డిసెంబరు 10వ తేదీలోగా రాజేశ్‌కుమార్‌సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్) ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోకారోడ్డు, న్యూఢిల్లీ-110001కి పంపాలన్నారు. మెయిల్‌లో పంపేవారు media-division@eci.gov.in లేక అదనపు సమాచారం కోసం 011-23052131ను సంప్రదించాలన్నారు.

మృత్యువుతో పోరాడి ఓడిన సహన

- బ్రెయిన్ డెడ్ అయిన యువతి మృతి

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)

ప్రేమికుడి చేతిలో దాడికి గురైన యువతి మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. ఆమె కథ విషాదాంతంగా ముగిసింది. మంగళవారం రాత్రి తుది శ్వాస విడిచింది. ఈ ఘటన కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చింది. గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలోని ఐతానగర్‌కు చెందిన సహన (25) ఈ నెల 19న తన ప్రియుడు రాగి నవీన్ చేతిలో దాడికి గురై, అపస్మారక స్థితికి చేరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆమెను బతికించుకునేందుకు సర్వ శక్తులూ ఒడ్డారు. దాడి చేసిన నవీన్ ఓ ప్రయివేట్ వైద్యశాలలో చేర్పించి పరారవ్వగా.. తల్లి రమణ తన కుమార్తెను బతికించుకునేందుకు మంగళగిరి ఎయిమ్స్‌కు, అనంతరం తాడేపల్లిలోని ఓ ప్రయివేటు వైద్యశాలకు, అక్కడి నుంచి తెనాలి జిజిహెచ్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని పరీక్షించిన వైద్యులు చెప్పడంతో ఆమెను తిరిగి గుంటూరు జిజిహెచ్‌లో చేర్పించారు. ఎంత తాపత్రయపడినా వారి ప్రయాస వృథా అయ్యింది. యువతి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించడంతో తల్లి తో పాటు కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. పోస్ట్‌మార్టం అనంతరం మృత దేహాన్ని అప్పగిస్తామని వైద్యులు వెల్లడించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎపిఎస్‌డిఆర్ఎఫ్ బలోపేతం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి ఎస్ డి ఆర్ ఎఫ్ బలోపేతం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో మంగళవారం ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విపత్తుల సమయంలో అత్యవసర సహాయక చర్యల్లో పాల్గొనే ఎపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సెస్ బృందాల పటిష్టతకు కృషి చేస్తామన్నారు. మారుతున్న పరిస్థితులను బట్టి ఎపిఎస్‌డిఆర్ఎఫ్, ఫైర్ సిబ్బందికి కనీసం 5 సార్లకు తగ్గకుండా వరదలు, తుపానులు, రసాయన ప్రమాదాలు, అగ్ని ప్రమాదాల వంటి అంశాలపై అత్యాధునిక సాంకేతిక శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఎన్‌డిఆర్ఎఫ్ కమాండెంట్‌ను మంత్రి ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఆపదమిత్ర వలంటీర్లకు శిక్షణ ఇచ్చి విపత్తుల వేళల్లో వారి సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకునేందుకు దిశా నిర్దేశం చేశారు. సహాయక చర్యల్లో వినియోగించే కొత్త సాంకేతిక పరికరాల జాబితా అందిస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 24 నుంచి ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు పడనున్నాయని, ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేసినట్లు మంత్రి అనిత పేర్కొన్నారు. అత్యవసర సహాయం కోసం ఎన్‌డిఆర్ఎఫ్ ఆరు బెటాలియన్లలోని 600 మంది సభ్యులతో కూడిన 12 బృందాలు సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 25 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లకుండా వర్ష ప్రభావమున్న ప్రాంతాలను ఎప్పటికప్పుడు విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా అప్రమత్తం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, ఎపిఎస్‌డిఎంఎ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్, ఎస్ఆర్ఎఫ్ డిఐజి రాజకుమారి, ఎన్‌డిఆర్ఎఫ్ కమాండెంట్ వివిఎన్ ప్రసన్న, ఎపి ఫైర్ సర్వీసెస్ డైరెక్టరు డి మురళీకృష్ణ పాల్గొన్నారు.

దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

- నలుగురు అరెస్టు
- రూ.39 లక్షల నగదు, కారు స్వాధీనం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా కొరిశపాడులో బంగారం వ్యాపారిని బెదిరించి నగదు చోరీ చేసిన కేసును బాపట్ల జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ మేరకు కేసు వివరాలను బాపట్లలో ఎస్‌పి తుషార్‌డూడి మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు పట్టణం లోని సాయిరామకష్ణ జ్యువెలరీ షాపునకు చెందిన తల్లం స్వరూప్‌కుమార్ చెన్నైలో బంగారం కొనుగో లు చేసేందుకు ఈ నెల 19వ తేదీ రాత్రి తన స్నేహితుడైన శ్రీనివాసరావుతో కలిసి ఐచర్ లారీలో బయలుదేరారు. లారీ కొరిశపాడు మండలం పి గుడిపాడు సమీపంలోకి చేరుకోగానే నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి అడ్డుకున్నారు. లారీ నుంచి స్వరూప్ కుమార్‌ను బలవంతంగా కిందికు దింపి వారి కారులో ఎక్కించుకున్నారు. ఒంగోలు వైపు కొంతదూరం తీసుకెళ్లి బెదిరించి ఆయన వద్ద ఉన్న రూ.39.50 లక్షల నగదు, మొబైల్ ఫోన్‌ను లాక్కున్నారు. అనంతరం స్వరూప్‌ను పి గుడిపాడు సమీపంలో వదిలి వెళ్లిపోయారు. బాధితుడు స్వరూప్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీరాల డిఎస్‌పి పి.జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసును ఛేదించారు. దోపిడీకి పాల్పడిన కష్ణా జిల్లా ఉయ్యూరు మండలం కాటూరు పంచాయతీ పరిధిలోని బిసి కాలనీకి చెందిన ధనికొండ వెంకన్నస్వామి, పగడాల మహేష్, టెంటు కార్తీక్, పూరేటి శివ శ్రీనివాసరావులను అరెస్టు చేశారు. గుంటూరులో బాధితుడు స్వరూప్‌కుమార్ కర్రల సంచితో లారీ ఎక్కడం గమనించి నిందితులు దోపిడీకి ప్లాన్ చేశారు. నిందితుల నుంచి నగదు, మొబైల్ ఫోన్, నిందితులు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు.

ఎన్‌హెచ్ఎంలో ఎంటిఎస్, హెచ్ఆర్ పాలసీ

- సిఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎన్‌హెచ్ఎం జెఎసి వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నేషనల్ హెల్త్ మిషన్లోని అన్ని కేడర్ల ఉద్యోగులకు ఎంటిఎస్, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ.. సిఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీకి మంగళవారం విజ్ఞప్తి చేసింది. దీనిపై జెఎసి గౌరవ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, ఛైర్మన్ డి దయామణి, కన్వీనర్ సిహెచ్ ప్రభాకరరెడ్డి, కోశాధికారి జె సింహాచలం మాట్లాడారు. వైద్యారోగ్యశాఖలోని నేషనల్ హెల్త్ మిషన్లో దాదాపు 22 వేల మంది 186 కేడర్లలో పనిచేస్తున్నారని తెలిపారు. కోవిడ్ కాలంలోనూ విస్తృత సేవలు చేశారని, వైద్యారోగ్యశాఖలో ఇతర కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో సమానంగా వేలాది మంది సీనియర్లుగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అయినా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులపై ప్రభుత్వం సవతి తల్లిప్రేమ చూపుతోందని పేర్కొన్నారు. 10వ పిఆర్‌సి వరకు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు కూడా వైద్యారోగ్యశాఖలోని కాంట్రక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో సమానంగా అందరికీ మినిమం టైమ్‌స్కేల్ అమలైందని తెలిపారు. అయినా పిఆర్‌సి కాలంలో గత ప్రభుత్వం వివక్ష చూపి ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయలేదని పేర్కొన్నారు. కనీసం చర్చల్లో అంగీకరించిన విధంగానైనా అధికారులు వేతనాలు పెంచలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, దాదాపు రెండు దశాబ్దాలు గడుస్తున్నా మన రాష్ట్ర:లో హెచ్ఆర్ పాలసీ అమలు కావడం లేదని పేర్కొన్నారు. అలాగే మ్యూచ్‌వల్ ఐచ్ఛిక బదిలీలకు అవకాశం కల్పించాలని, క్లియర్ వేకెన్సీలు ఉన్నచోట బదిలీలకు అవకాశం ఇవ్వాలని కోరారు.

చాలీచాలని వేతనాలు

- సిఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీకి 104 ఎంఎంయు ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని, వెంటనే న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ 104 ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్రను కోరారు. ఈ మేరకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సంఘం గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్షులు విఆర్ ఫణి కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంబాబు మాట్లాడారు. 104 సేవల నిర్వహణను గతంలో మాదిరి నిర్వహిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని, 104 సేవలను ప్రభుత్వమే పిహెచ్‌సిల ద్వారా నిర్వహించాలని కోరారు. సిబ్బంది బకాయిలన్నిటినీ అరబిందో యాజమాన్యం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ చర్చల్లో అంగీకరించిన విధంగా అరబిందో యాజమాన్యం 2024 ఏప్రిల్ నుండి అమలు చేస్తామని అంగీకరించిన విధంగా నియమితులై 16 ఏళ్లుగా పనిచేస్తున్న డ్రైవర్లకు స్లాబ్ ప్రకారం వేతనాలు చెల్లించాని విజ్ఞప్తి చేశారు. 2020 నుండి పనిచేస్తున్న డిఇఒ, డ్రైవర్లు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ నియామకాల్లో వారికి వెయిటేజ్ ఇవ్వాలన్నారు. వేతనాలను నెలనెలా సమకాలంలో చెల్లించాలని, చట్ట ప్రకారం కట్టాల్సిన పిఎఫ్ వాటాను కట్టాలని కోరారు. ఇతర కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల మాదిరి రిటైర్మెంట్ వయసు 60 ఏళ్లకు పెంచాలని, వాహనాల రిపేర్లు, మెయింటెనెన్స్ చేయాలని అన్నారు. వాహనాలకు ఫిట్‌నెస్ ఇన్సూరెన్స్ వెంటనే చేయించాలని విజ్ఞప్తి చేశారు.

చర్చి ఎదుట మద్యం షాపు వద్దని రాస్తారోకో

ప్రజాశక్తి-మద్దిపాడు (ప్రకాశం జిల్లా)

చర్చి ఎదుట మద్యం షాపు వద్దంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం తిమ్మనపాలెం గ్రామానికి చెందిన ఎస్‌సి కాలనీవాసులు మంగళవారం రాస్తారోకో చేశారు. చర్చి ఎదుట రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తమ చర్చికి 30 అడుగుల దూరంలోనే నూతనంగా మద్యం షాపు ఏర్పాటు చేస్తున్నారని, చర్చికి వచ్చే మహిళలు, చిన్నపిల్లలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. మద్యం షాపు ఏర్పాటు చేయొద్దంటూ నిర్వాహకులతో మాట్లాడినా వారు పట్టించుకోవడం లేదన్నారు. మద్యం షాపు ఇక్కడ పెట్టనివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పాస్టర్ తాటిపర్తి యాకోబు, చర్చి పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న కాలనీవాసులు

ఎంపి మిథున్‌రెడ్డి పిటిషన్‌పై తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

పుంగనూరు టౌన్ పోలీసులు పెట్టిన కేసుల్లో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఇతరులు వేసిన పిటిషన్లపై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. తీర్పును ఈ నెల 29న వెలువరిస్తామని ప్రకటించింది. ఆ కేసులో మిథున్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోరాదన్న గత ఉత్తర్వులను పొడిగించింది. ఈ మేరకు జస్టిస్ విఆర్ కృపాసాగర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. టిడిపి దాడిలో గాయపడిన వైసిపి కార్యకర్త రెడ్డప్పను పరామర్శించేందుకు వెళితే దాడి జరిగిందంటూ పోలీసులు మిథున్‌రెడ్డితోపాటు మరో 70 మందిపై హత్నాయత్నం కేసులు నమోదు చేశారు.

స్టీల్‌ప్లాంట్ ఇడి వర్క్స్ భవనం వద్ద భారీ ధర్నాకు దిగిన ఉక్కు కాంట్రాక్టు కార్మికులు

జీతాలు చెల్లించాలని 'ఉక్కు' కాంట్రాక్టు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

కాంట్రాక్టు కార్మికులకు వైద్య పరీక్షలు నిలిపివేయాలని, జీతాలు చెల్లించాలని, టెండర్లు సకాలంలో పూర్తి చేయాలని, నిలిచిన టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని, కార్మికులను ఎవ్వరినీ తొలగించొద్దని డిమాండ్ చేస్తూ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు స్టీల్‌ప్లాంట్ ఇడి వర్క్స్ భవనం వద్ద మంగళవారం ధర్నా చేశారు. వారినుద్దేశించి స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను వైద్య పరీక్షల పేరుతో తొలగించాలని చూస్తే రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల ఉపాధి జోలికొస్తే ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదన్నారు. మూడు నెలల నుంచి జీతాలు లేక కాంట్రాక్టు కార్మికులంతా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కార్మికుల కష్టాలు ఉక్కు యాజమాన్యానికి పట్టవా? అని ప్రశ్నించారు. జీతాల చెల్లింపుతోపాటు ఇతర సమస్యల పరిష్కారంపై తక్షణమే యాజమాన్యం దృష్టి సారించాలని కోరారు. అనంతరం స్టీల్ డిజిఎం హెచ్ఆర్ ఎస్‌కె.కర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు. ఒవి.రావు, సోమరాజు, వంశీకృష్ణ, ఉరుకూటి అప్పారావు, రామిరెడ్డి, వెంకటరమణ, గురునాథ్, ఉమ్మడి అప్పారావు, చట్టి నర్సింగరావు, వరహాలు, శశిభూషణ్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విధానాలతోనే వ్యవసాయాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

సదస్సులో ఎంబి రాజేష్‌తో వడ్డే శోభనాద్రీశ్వరరావు, కేశవరావు

చెప్పారు. వీటిలో రెండు వేల గ్రూపులు కూరగాయల ఉత్పత్తిలో భాగస్వామ్యమయ్యాయన్నారు. దీంతో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రాజకీయ రంగాల్లో మార్పులొచ్చాయని వివరించారు. తమ రాష్ట్రంలో భూమి ప్రాతిపదికగా రైతుకు హెక్టారుకు ప్రభుత్వం నుంచి రూ.5,500లు, స్థానిక ప్రభుత్వం నుంచి రూ.18 వేలు సహాయం చేస్తున్నామని, ఒక్కోసారి ఈ సహాయం రూ.23 వేల వరకు ఉంటుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 16 రకాల కూరగాయలకు మద్దతు ధరలు ప్రకటించి ఇస్తున్నా మని తెలిపారు. సాగుదారుకు ధర దక్కకపోతే ప్రభుత్వమే వాటిని మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. కొబ్బరి రైతులకు అండగా 272 గ్రామాల్లో 1.44లక్షల ఎకరాల కొబ్బరి తోటలకు నగదుసబ్సిడీఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం నుండి రావల్సిన డివిజబుల్ పూల్‌లో కేరళ వాటాను ఏడాదికేడాది తగ్గిస్తున్నారని, జిఎస్‌టి కాంపెన్సేషన్ రెండేళ్లుగా నిలిపివేశారని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో మూడు శాతం అప్పు తెచ్చుకునేందుకు అవకాశం ఉన్నప్ప టికీ, కేంద్ర ప్రభుత్వం అప్పు తెచ్చుకోనీయడం లేదన్నారు. ఇలాంటి అననుకూల పరిస్థితుల్లోనూ విద్య, ఆరోగ్యం, సుస్థిరాభివృద్ధిలో కేరళ మొదటి స్థానంలో ఉందని కేంద్రమే ప్రకటించిందని అన్నారు. మాజీ వ్యవసాయశాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ ఖర్చులు పెరిగిపోతున్నా యని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఉండటం లేదన్నారు. ఏ రైతు తన కుమారుడిని వ్యవసాయ దారు డిగా చూడాలని కోరుకోవడం లేదని చెప్పారు. వ్యవసాయ నికరాదాయం ఎకరాలకు రూ.460 ఉందని, ఐదు ఎకరాలకు 4,500 రూపాయలు మించి లేదని తెలిపారు. కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కేరళను అప్పు కూడా తెచ్చుకోనీయకుండా అడ్డుపడుతోందన్నారు. స్వామినాథన్ సిఫార్సులు మేరకు కేంద్ర ప్రభుత్వం సి2 ప్లస్ 50 మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు రంగ నిపుణులు కె అశోక్‌రావు మాట్లాడుతూ దేశంలో 58శాతం మంది ప్రజలు ప్రధాన మంత్రి గరీబ్ యోజన ద్వారా బతుకుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆరు మార్గాల ద్వారా వ్యవసాయ రంగాన్ని నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ల విషయానికి వస్తే సమయాన్ని బట్టి (ఉదయం, సాయంత్రం కరెంట్ వాడుకునే డిమాండ్)ను బట్టి విద్యుత్తు రేట్లు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ మీటర్లు కూడా ఏడేళ్లకు మించి పనిచేయవని, అప్పుడు రీప్లేస్ వినియోగదారుడే భరించాల్సి వస్తుందని తెలిపారు.అఖిలభారత కిసాన్ సభ నాయకులు పి.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రైతు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కనీస మద్దతు ధర అని, ఇందుకోసం నవంబరు 26న దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఎపిరైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ, ఎపి కౌలు రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు, వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, ఎపి రైతు కూలి సంఘం నాయకులు ఎస్ ఝాన్సీ, రైతు నాయకులు అక్కినేని భవానీ ప్రసాద్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రజానాట్యమండలి కళాకారులు రైతు గేయాలను ఆలపించారు.

తప్పించుకునేందుకు తప్పదోవ!

(మొదటి పేజీ తరువాయి)

నాగళ్లవలసలో ప్రస్తుతం డయేరియా బాధితులు ఉన్నారు. మూడో రూటులోని గరివిడి మండలం పెనుబర్తి సహా ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాంతులు, విరేచనాలతో కొద్దిరోజుల క్రితం చీపురుపల్లి సిహెచ్‌సిలో చేరారు. దీన్నిబట్టి కలుషిత నీరు పైపులైన్ల ద్వారానే వెళ్లినట్టుగా స్పష్టమవుతోంది. నదిలో నీరు కలుషితమై ఉంటుందని అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. దీంతో, పాటు నీళ్ల ట్యాంకుల క్లీనింగ్, నీరు టెస్టుంగులు క్రమం తప్పకుండా జరిగాయా? లేదా? వాటిపై జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉందా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

గుర్లలోనే ఎందుకన్ని మరణాలు?

విశ్వసనీయవర్గ సమాచారం ప్రకారం... గుర్ల పైపులైన్ మోటార్ సుమారు నెలన్నర క్రితం మరమ్మతులకు గురైంది. దీంతో, కెల్ల జంక్షన్‌లోని గుర్ల పంచాయతీ సొంత మోటార్ ద్వారా గ్రామానికి నీరు సరఫరా చేశారు. గ్రామంలో నీటి ఎద్దడి ఉత్పన్నం కావడంతో అదే ఊరికి చెందిన ఓ వ్యక్తి... కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దసరాకు రెండు రోజులు ముందు మోటారును బాగు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ పైపులైను తుప్పుపట్టడం లేదా లీకుల కారణంగా మరిన్ని వ్యర్థాలు చేరడం వంటివి ఉండవచ్చనే అనుమానాలూ ఉన్నాయి. దీనికితోడు పాత పైపులైన్‌కు అనుకుని, జలజీవన్ మిషన్ పైపులైన్లు వేశారు. దీని ద్వారా ఈ నెల 3, 4 తేదీల్లో నీటిని ట్రైల్ రన్ చేశారు. అప్పట్లో బురద నీరు వచ్చింది. ఈ రెండు రోజులూ జెజెఎం పైపులైన్లు పూర్తిగా ఓపెన్ చేసి ట్రైల్ రన్ నిర్వహించినప్పటికీ పాత, కొత్త రెండు పైపులైన్లు అత్యంత చేరువగా ఉండడం వల్ల జెజెఎం పైపులైనులోని బురద నీరు ఎక్కడైనా కలిసిపోయిందా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం?

గుర్లలో వరుస మరణాలు సంభవించినప్పటికీ వైద్యారోగ్య శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. జిల్లా కలెక్టర్, మంత్రి గ్రామాన్ని సందర్శించినప్పటికీ డయేరియా వ్యాప్తిని కట్టడి చేయడానికిగానీ, మెరుగైన వైద్యసేవలు అందించడానికి వ్యూహం రూపొందించలేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో, గుర్ల గ్రామాన్ని డయేరియా అల్లేసింది. వైద్య సేవలందించడంలో ఎలాంటి ఆలస్యమూ జరగలేదంటూనే ఎంతమంది వైద్యులను రప్పించారనేదానికి సమాధానం చెప్పడం లేదు. ఎనిమిది మరణాల్లో డయేరియాతో చనిపోయింది ఒక్కరే అంటున్న కలెక్టర్, జిల్లాకు చెందిన మంత్రి... మిగిలిన ఏడు మరణాల మెడికల్ రిపోర్టులను బయటపెట్టడం లేదు.

ఐదుకు చేరిన మృతుల సంఖ్య

ప్రజాశక్తి- కలకడ

అన్నమయ్య జిల్లా కలకడ మండలం ఇందిరమ్మ కాలనీ సమీపంలో చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఈ దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతూ దిల్షాద్ (24) మంగళవారం మృతి చెందారు. ఘటన వద్దే నలుగురు దుర్మరణం చెందారు. ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. కలికిరి మండలం దూదేకులవారిపల్లె నుండి కొంతమంది సోమల మండలం నెల్లిమంద నుండి కొంతమంది సంబేపల్లి మండలం రౌతుకుంట సమీపంలోని వంగిమల్లవారిపల్లెలో బంధువుల వ్యక్తి మృతి చెందడంతో అంత్యక్రియలకు వెళ్లారు. కార్యక్రమం ముగించుకొని తిరిగి వస్తుండగా ఇందిరమ్మ కాలనీ వద్ద వీరు ప్రయాణిస్తున్న ఆటోను ప్రయివేటు బస్సు వేగంగా ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురులో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దిల్షాద్ మృతి చెందినట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి సొమ్ము

- మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి - ఏలూరు

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏలూరు కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం ర్యాండమైజేషన్ పేరుతో ధాన్యం కొనుగోలులో రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందన్నారు. నాటి సమస్యలు పునరావృతం కాకుండా రైతులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా ధాన్యం సేకరిస్తున్నామని తెలిపారు. రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లులకు తమ ధాన్యాన్ని పంపవచ్చని, ధాన్యం రైస్ మిల్లుకు చేరిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 300 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అవసరమైతే ఏప్రిల్ మొదటి వారం వరకు ధాన్యం సేకరణ చేస్తామన్నారు. రాష్ట్రంలో 52,700 మెట్రిక్ టన్నుల పిడిఎస్ ధాన్యం అక్రమ రవాణాపై కేసులు నమోదు చేశామని, కాకినాడ పోర్టులో 27 వేల మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేశామని తెలిపారు.

శంకరన్ జీవితం స్ఫూర్తిదాయకం

- జయంతి సభలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ : బడుగుల సంక్షేమానికి నిర్విరామంగా కషి చేసిన ఆదర్శ ఐఎఎస్ అధికారి ఎస్ఆర్.శంకరన్ జీవితం స్ఫూర్తిదాయకమని పలువురు అధికారులు, నేతలు కొనియాడారు. ఎస్ఆర్ శంకరన్ శంకరన్ మెమోరియల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గవర్నర్‌పేటలోని డా.బీఆర్ అంబేద్కర్, బాబూజగ్గజ్జీవన్‌రామ్ ఐక్యతాభవన్‌లో మంగళవారం శంకరన్ 90వ జయంతి ఘనంగా జరిగింది. శంకరన్ మెమోరియల్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన ఐఎఎస్ అధికారులు చట్టాలను ఎలా అమలు చేయాలనే దానికి శంకరన్ అనుసరించిన విధానం భవిష్యత్ అధికారులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. శంకరన్ పరిపాలనా దక్షత కలిగిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. జూనియర్ ఐఎఎస్‌లకు రోల్ మోడల్‌గా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర చేనేత, జౌళిశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి కాకి సునీత మాట్లాడుతూ పేదల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలను వారికి ఏవిధంగా చేరువ చేయొచ్చో నిరూపించారని కొనియాడారు. చాలా నిరాడంబరంగా ఉన్నత విలువతో జీవితాన్ని గడిపారని చెప్పారు. శంకరన్ జయంతిని పురస్కరించుకుని పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన అట్టడుగు వర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థులు సువర్చిత, డోలికలకు రూ.10వేల నగదు బహుమతి ఇచ్చి ప్రోత్సహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నిజాయితీకి మారు పేరు శంకరన్ అన్నారు. పేదల గుండెచప్పుడైన శంకరన్ లాంటి అధికారులు దేశానికి అవసరమన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ పనిచేసినా అట్టడుగు వర్గాలకు మేలు కలిగించే చట్టాలను ఎలా తీసుకురావాలి, వాటిని ఎలా అమలు చేయాలనే శంకరన్ ఆలోచించారని చెప్పారు.

నేటి అధికారులకు ఆయన జీవితం మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాసు మాట్లాడుతూ దళిత, గిరిజనుల చిన్నచిన్న సమస్యలను కూడా శంకరన్ పరిశీలించే వారని చెప్పారు. దళిత,గిరిజనలకు ప్రభుత్వం ఇచ్చే భూములను పెత్తదారులు లాక్కోకూండా ఉండేందుకు కాపాడేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాలాంధ్ర న్యూస్ ఎడిటర్ ఎం.మురళీకష్ణ మాట్లాడుతూ శంకరన్ జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తే జీవిత విలువలు నేటి తరానికి అర్థం అవుతాయన్నారు. మెమోరియల్ కమిటీ కో.కన్వీనర్, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుట్టి రాయప్ప స్వాగతం పలికిన ఈ సబలో డా.ఎన్టీఆర్ వైద్య, ఆరోగ్య విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ జయకర్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి మేళం భాగ్యారావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు బాలు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోటా కళ్యాణ్, కేవీపీసీఎస్ నాయకులు పరిశపోగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎస్ఆర్ శంకరన్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

శంకరన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, జల్సి విల్సన్, తులసీదాస్ తదితరులు

మెట్రో ప్రాజెక్టులకు సత్వర సాయం

- కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రిని కోరిన నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టు విషయంలో త్వరగా నిర్ణయం తీసుకుని, అవసరమైన ఆర్థిక సాయం చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా రెండోరోజు కేంద్ర మంత్రితో ఆయన భేటీ అయ్యారు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వ హయాంలో విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైల్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేశారని తెలిపారు.

2015లో డిపిఆర్‌లు కూడా సిద్ధం అయ్యాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వం మెట్రో రైల్ ప్రాజెక్టును పట్టించుకోలేదని, తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టులపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన తయారు చేసిన నివేదికలను నారాయణ కేంద్రమంత్రికి అందించారు. విజయవాడ మెట్రో రైలును రాజధానికి అనుసంధానించే ప్రతిపాదనలు కూడా ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఖట్టర్‌కు తెలిపారు. అమృత్ పథకం కింద రాష్ట్రంలో పలు మున్సిపాలిటీల్లో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా కూడా ఇవ్వకపోవడంతో ప్రాజెక్టు మొత్తం నిలిచిపోయిందని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అమృత్ పథకం అమలుకు నోచలేదని, ఆ పథకాన్ని ఇప్పుడు కొనసాగించాలని మంత్రి నారాయణ కోరగా ఖట్టర్ సానుకూలంగా స్పందించారు.

కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తో సమావేశమైన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఆ శాఖ సిఎస్ అనిల్ కుమార్ సింఘ్లా

ఫైబర్ నెట్ ద్వారా 500 ఛానెళ్లు

- బిఎస్ఎన్ఎల్ సరికొత్త సేవలు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెల్కో భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) మంగళవారం నుంచి ఏడు సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. నూతన లోగో ఆవిష్కరణ సందర్భంగా కేంద్రం టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ సేవలకు పచ్చజెండా ఊపారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా స్పామ్ మెసేజ్‌లతో పాటు స్కామ్ కాల్స్‌ను ఆటోమేటిక్‌గా గుర్తించేందుకు బిఎస్ఎన్ఎల్ ఏర్పాట్లు చేస్తోంది. తన ఫైబర్ ఇంటర్నెట్ వినియోగదారుల కోసం నేషనల్ వైఫై రోమింగ్ సేవలను ప్రారంభించింది. దీంతో అదనపు ఛార్జీలు లేకుండా బిఎస్ఎన్ఎల్ హాట్‌స్పాట్స్‌లలో హైస్పీడ్ సేవలను పొందేందుకు అవకాశం కల్పించింది. ఫైబర్ ఇంటర్నెట్ కలిగిన వినియోగదారులు ఏకంగా 500లకు పైగా లైవ్ ఛానల్స్, పే టివి ఆప్షన్లతో కూడిన సేవలు పొందవచ్చు. టివి స్ట్రీమింగ్ కోసం వినియోగించే డేటా నెలవారీ ఇంటర్నెట్ డేటా పరిగణలోకి రాదని బిఎస్ఎన్ఎల్ స్పష్టం చేసింది. ఆటోమెటెడ్ కియోస్కుల ద్వారా సిమ్ కార్డ్‌లను సులభంగా కొనుగోలు చేయడానికి, అప్‌గ్రేడ్ చేసుకోవడానికి వీలు కల్పిస్తోంది. ప్రయివేటు టెల్కోలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌లకు ధీటుగా ఇప్పటికే తక్కువ టారీఫ్‌ల్లో సేవలందిస్తున్న బిఎస్ఎన్ఎల్ సమీప రోజుల్లోనూ ఎలాంటి రీచార్జ్ ధరలను పెంచే యోచన లేదని స్పష్టం చేయడం విశేషం.

స్త్రీలకు, శిశువులకు రక్షణ కరువు

- పదేళ్ల గణాంకాలు సిద్ధం చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో మహిళలు, శిశువులకు రక్షణ లేని పరిస్థితి నెలకొంటోంది. ప్రతి ఏటా వీరిపై జరుగుతున్న నేరాల సంఖ్య పెరుగుతోంది. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో చోటుచేసుకున్న ఈ తరహా నేరాలపై ప్రభుత్వం ఒక నివేదికను రూపొందించింది. దీని ప్రకారం గత దశాబ్ద కాలంలో రాష్ట్రంల 1.83 లక్షల మంది మహిళలపై వివిధ రకాల నేరాలు జరిగాయి. 2014 నుంచి 2018 వరకు 83 వేల వరకు నేరాలు జరగ్గా, 2019 నుంచి 2023 వరకు లక్షకుపైనా నేరాలు జరిగినట్లు ఈ గణాంకాల్లో పేర్కొన్నారు. ఈ పదేళ్ల కాలంలో 1400 వరకట్న మరణాలు, 39 ఏసిడ్ దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆరువేలకు పైగా కిడ్నాప్‌లు, 12 వేలకు పైగా అత్యాచారాలు చోటుచేసుకున్నాయి, ఇక దౌర్జన్య ఘటనలు 50 వేల వరకు ,ఇతర కేసులు మరో లక్షా పది వేలకుపైగా ఉన్నట్లు తేల్చారు.

పిల్లలపైనా ఎక్కువగానే

ఇక పిల్లలపై జరిగే నేరాలు గణనీయంగానే నమోదయ్యాయి. ఈ పదేళ్ల కాలంలో ఏకంగా పాతిక వేల వరకుఈ తరహా కేసులు నమోదైనట్లు తేలింది. ఇందులో ఎక్కువగా కిడ్నాప్ ఘటనల ఉన్నాయి. పొస్కో చట్టం కింద నమోదైన లైంగిక వేధింపుల కేసులు కూడా దాదాపు 14 వేలవరకు ఉన్నట్లు తేల్చారు. ఇక గాయపరచడం, ఇతర కేసులు కూడా 5 వేలకు పైగా ఉన్నాయి.

ఆచూకీలేని 6,277 మంది

రాష్ట్రంలో మిస్సింగ్ కేసులు భారీగా నమోదవుతున్నాయి. లక్ష మందికిపైగా జనం ఈ పదేళ్లలో కనపడకుండా పోయినట్లు తేలింది. ఇందులో మహిళలు, ఆడపిల్లల కేసులే అధికంగా ఉన్నాయి. వీరిలో 6,277 మంది ఆచూకీ ఇంకా లభించలేదు. వీరిలో 5,386 మంది బాలికలు, మహిళలు ఉన్నారు.

డిస్టిలరీల్లో సిఐడి తనిఖీలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

రాష్ట్రంలో పలుచోట్ల డిస్టిలరీల్లో సిఐడి అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి సమీపంలో ఉన్న ఎస్‌విఆర్ డిస్టిలరీస్‌పై దాడులు నిర్వహించారు. కుప్పం పట్టణం డీకే పల్లి పరిధిలోని మద్యం పరిశ్రమలో సిఐడి అధికారులు అడిషనల్ ఎస్‌పి వెంకటాద్రి నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలోని విశాఖ, జిఎస్‌పి డిస్టిలరీలో తనిఖీలు చేపట్టారు. ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ పరిధిలోని పెరల్ డిస్టిలరీని అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి సెంటనీ బయోటెక్ కర్మాగారంలో మద్యం బాటిళ్ల యూనిట్లో సోదాలు చేశారు. మరోవైపు నంద్యాలలో ఎస్‌పివై అగ్రో ఇండస్ట్రీస్‌ను సిఐడి అధికారులు పరిశీలించారు. సంస్థపై పలు ఆరోపణలు రావడంతో సిఐడి అదనపు ఎస్‌పి హుస్సేన్ పీర ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సుమారు 30 మంది అధికారులు పాల్గొన్నారు. కడప శివారులోని ఈగల్ డిస్టిలరీ కేంద్రంలో సోదాలు కొనసాగుతున్నాయి. తిరుపతి నుంచి వచ్చిన సిఐడి అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఏడాది నుంచి ఈ కేంద్రంలో ఎంత మొత్తంలో మద్యం తయారు చేశారనే దానిపై రికార్డులు పరిశీలిస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలోని డిస్టిలరీ పరిశ్రమలోనూ సిఐడి సోదాలు కొనసాగుతున్నాయి.

డయేరియా వ్యాప్తిపై సమగ్ర విచారణ

- వైద్య, నీటి సరఫరా, పంచాయతీరాజ్ అధికారుల నుంచి వివరాల సేకరణ
- క్షేత్రస్థాయి పరిస్థితులపై విజయానంద్ అధ్యయనం

ప్రజాశక్తి-గుర్ల, విజయనగరం ప్రతినిధి

డయేరియా ప్రబలి పలువురి మృతికి దారితీసిన ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సీనియర్ ఐఎఎస్ అధికారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం విజయనగరం జిల్లా గుర్లలో పర్యటించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, ఇతర జిల్లా అధికారులతో సమీక్షించారు. తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలు, ఆ గ్రామంలో పారిశుధ్య పరిస్థితులు, డయేరియా బాధితులకు అందించిన వైద్య సహాయం తదితర అంశాలపై సమాచారం సేకరించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఘటన జరిగిన వెంటనే చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. గుర్లలో మొదట కేసు ఎప్పుడు బయటపడిందీ, ఎంత వ్యవధిలో వైద్య సహాయం అందించారు తదితర వివరాలను తెలుసుకున్నారు.

తాగునీటి పరీక్షల అనంతరం వచ్చిన ల్యాబ్ రిపోర్టుల ఫలితాలపై ఆరా తీశారు. ఓవర్ హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. ఎస్.ఎస్.ఆర్.పేట తాగునీటి పథకం నుంచి సరఫరా అయిన నీరు ఏమైనా కలుషితమయ్యే అవకాశం ఉండా అనే అంశంపై గ్రామీణ నీటిసరఫరా ఎస్ఇ ఉమాశంకర్‌ను ఆరా తీశారు. తాగునీటి పైపులైన్ల లీకేజీ వల్ల కూడా నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, డ్రెయిన్లలో ఉన్న పైపులైన్లను వెంటనే తొలగించాలని తెలిపారు. ఓవర్‌హెడ్ ట్యాంకులను ఎన్ని రోజులకోసారి శు భ్రపరుస్తున్నారని ప్రశ్నించారు. డిఎంహెచ్ఒ బదులిస్తూ తాగునీటి నాణ్యతపై జరిపిన ల్యాబ్ పరీక్షల్లో డయేరియా వ్యాప్తికి కారణమైన బ్యాక్టీరియా ఉన్నట్టు తేలిందని తెలిపారు. వ్యక్తిలో ఉన్న రోగనిరోధక శక్తిని బట్టి 5 రోజులలోపు వ్యాధి లక్షణాలు బయట పడతాయన్నారు. అంతకు ముందు నెల్లిమర్ల మండలం ఎస్ఎస్ఆర్ పేట తాగునీటి పథకాన్ని ఆయన సందర్శించారు. ఊట బావులు, నీటి సరఫరా, క్లోరినేషన్ ప్రక్రియలను, చంపావతి నదీ జలాలను పరిశీలించారు. గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డయేరియాకు చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్యంపై ఆరా తీశారు. పర్యటనలో ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృద్వితేజ, జాయింట్ కలెక్టర్ ఎస్. సేతు మాధవన్, ఆర్‌డిఒ బి.సత్యవాణి, తహశీల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుర్ల గ్రామంలో మురుగునీటి కాలువలను పరిశీలిస్తున్న విజయానంద్

రూ.9 లక్షల కోట్లు ఆవిరి

- సెన్సెక్స్ 930 పాయింట్ల పతనం
- అన్ని రంగాల నేల చూపులు

ముంబయి : అమ్మకాల వెల్లువతో దలాల్ స్ట్రీట్ మరోమారు కుప్పకూలింది. మంగళవారం బిఎస్ఇ సెన్సెక్స్, ఎన్ఎస్ఇ నిఫ్టీలు ఒక్క శాతం పైగా విలువ కోల్పోయాయి. ఉదయం లాభాల్లోనే ప్రారంభమైన సూచీలు.. కాసేపట్లోనే నష్టాల్లోకి జారుకున్నాయి. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు. ఒక్క పూటలోనే ఇన్వెస్టర్ల సంపద రూ.9 లక్షల కోట్లు పైనా ఆవిరయ్యింది. ఇంట్రాడేలో 1000 పాయింట్లు పతనమై సెన్సెక్స్ తుదకు 931 పాయింట్లు క్షీణించి 80,221కి పరిమితమయ్యింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 309 పాయింట్ల నష్టంతో 24,472 వద్ద ముగిసింది. నిఫ్టీ-50లో 47 స్టాక్స్ కూడా పతనాన్ని చవి చూడగా.. అన్ని రంగాలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.

బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.9.34 లక్షల కోట్లు ఆవిరై రూ.444.31 లక్షల కోట్లుగా నమోదయ్యింది. సెన్సెక్స్-30లో మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఇండస్ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, లార్సెన్ అండ్ టర్బో, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. బిఎస్ఇలో 3428 స్టాక్స్ నష్టాలను చవి చూడగా.. కేవలం 559 స్టాక్స్ మాత్రమే రాణించాయి. మరో 71 షేర్లు యధాతథంగా ముగిశాయి. స్మాల్ క్యాప్ 3.81 శాతం, మిడ్ క్యాప్ 2.52 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీలో పిఎస్‌యు, రియాల్టీ రంగాలు 4.2 శాతం, 3.3 శాతం చొప్పున క్షీణించాయి. ఆటో రంగాలు, మీడియా, కన్స్యూమర్ డ్యూరేబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు 2 శాతం పైగా నష్టపోయాయి.

తొలి రోజే హ్యుందాయ్ షేర్లు ధమాల్

దేశంలోనే రెండో అతిపెద్ద కార్ల కంపెనీ హ్యుందాయ్ మోటార్ ఇండియా (హెచ్ఎంఐఎల్) స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ తొలిరోజే ఇన్వెస్టర్లను నిరాశకు గురి చేసింది. ఇష్యూ ధరతో పోల్చితే 7 శాతం పతనమయ్యింది. రూ.27,870 కోట్ల నిధుల సమీకరణతో దేశంలోనే అతిపెద్ద ఐపిఒగా నిలిచిన ఈ కంపెనీ షేర్లు మంగళవారం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. రూ.1,960 వద్ద లిస్టింగ్ అయినా హెచ్ఎంఐఎల్ షేర్ ఒక్క పూటలోనే రూ.140 లేదా 7.1 శాతం నష్టంతో రూ.1,820కు పడిపోయింది. ఇంట్రాడేలో రూ.1,807-1,970 మధ్య కదలాడింది. రూ.5వేల కోట్ల పైబడిన ఐపిఒల్లో హెచ్ఎంఐఎల్ ఐదో అత్యంత పేలవమైన లిస్టింగ్‌గా నమోదయ్యింది.

సెబీ చీఫ్ మాధబికి కేంద్రం క్లీన్‌చీట్

న్యూఢిల్లీ : పలు కార్పొరేట్ సంస్థలతో అంటకాగుతూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి పురీ బుచ్‌కు కేంద్రం క్లీన్‌చీట్ ఇచ్చిందని సమాచారం. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ ఆమె కొనసాగుతారని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నట్లు జాతీయ మీడియాల్లో రిపోర్టులు వస్తోన్నాయి. అదానీ గ్రూప్ అనుబంధ విదేశీ సంస్థల్లో మాధబి పెట్టుబడులు పెట్టారని హిండెన్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే. మరోవైపు ఆమె భర్త ధావల్ బుచ్‌కు చెందిన సొంత కన్సల్టెన్సీ సంస్థ అగోరా అడ్వైజరీ ప్రయివేటు లిమిటెడ్ సంస్థతో ఆమెకు సంబంధాలు ఉన్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఆ సంబంధాల ద్వారా అగోరా సంస్థకు పలు కార్పొరేట్ కంపెనీల నుంచి కోట్లలో ఆదాయం సమకూరిందని వెల్లడించింది. మరోవైపు మాధబి ఇప్పటికీ ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి ఆదాయం పొందుతున్నారని ఆరోపించింది. ఆమెపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతోన్న క్రమంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ పెద్దగా విచారణ ఏమీ జరపకుండానే మాధబికి క్లీన్‌చీట్ ఇవ్వడం గమనార్హం.

ఓరియంట్ సిమెంట్‌లో అదానీ వాటాల కొనుగోలు..!

న్యూఢిల్లీ : సిమెంట్ పరిశ్రమ రంగంలో గౌతం అదానీ ఏకచత్రాధిపత్యానికి మార్గం సుగమం చేసుకుంటున్నారు. క్రమంగా ఒక్కో కంపెనీని కొనుగోలు చేస్తూ పోతున్నారు. తాజాగా ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్‌లో 46.8 శాతం వాటాలను స్వాధీనం చేసుకోనున్నట్లు అదానీ గ్రూపు వెల్లడించింది. అదానీ గ్రూపులోని అంబూజా సిమెంట్స్ ద్వారా ఓరియంట్ సిమెంట్‌లో 46.8 శాతానికి సమానమయ్యే వాటాను రూ.8,100 కోట్లకు కొనుగోలు చేయనున్నారు. ప్రమోటర్ల నుంచి 37.9 శాతం, పబ్లిక్ నుంచి అదనంగా 8.9శాతం కొనుగోలు చేయనున్నట్లు అదానీ గ్రూప్ వెల్లడించింది. మరో 26శాతం వాటా కోసం ఆఫర్ ఫర్ సేల్‌కు వెళ్లాలని యోచిస్తోంది. దీంతో ఆ సంస్థలో మెజారిటీ వాటాను సాధించుకోనుంది. ఈ కొనుగోలుతో 2025 నాటికి ఏటా ఉత్పత్తి 100 మిలియన్ టన్నులకు చేరనుందని అంబుజా సిమెంట్ డైరెక్టర్ కరణ్ అదానీ పేర్కొన్నారు. అంబుజా, ఎసిసి సిమెంట్స్‌లో వాటాల కొనుగోలు ద్వారా సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించిన అదానీ గ్రూప్ భారీ విస్తరణపై దృష్టి పెట్టింది. 2028 ఆర్థిక సంవత్సరానికి దేశీయ సిమెంట్ మార్కెట్‌లో తన వాటాను 20శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా చేసుకుంది. 2028 నాటికి ఏటా ఉత్పత్తిని 140 మిలియన్ టన్నులకు చేర్చాలని యోచిస్తోంది. అదానీ గ్రూప్ ప్రవేశంతో సిమెంట్ వ్యాపారంలో అనేక కంపెనీలు గట్టి పోటీని ఎదుర్కొంటున్నాయి.

జొమాటో లాభాలు నాలుగు రెట్లు

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 389 శాతం వృద్ధితో రూ.176 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.36 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.2,848 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో 68.50 శాతం పెరిగి రూ.4,799 కోట్లకు చేరింది.



వెలువడినది
జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై నివేదిక
(2024 సెప్టెంబర్ 29,30 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించినది)
వెల : 15/-
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 0866-2577202, 9490099057



వెలువడినది
వ్యవసాయ కార్మిక రంగంలో కృషి - సమీక్ష
(2024 జనవరి 28- 30 తేదీల్లో తిరువనంతపురం, కేరళలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించినది)
వెల : 20/-
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099018, 9490099057

జీతాల నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయడం దారుణం

- మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

మున్సిపల్ కార్మికుల జీతాల నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ పేరుతో డబ్బులు కట్ చేయడం దారుణమని, తక్షణం ఆ సొమ్మును వారి ఖాతాల్లో జమ చేయాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన మున్సిపల్ వర్కర్లు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. జీతాల్లో కట్ చేసిన సొమ్మును ఎస్ఎల్ఎఫ్‌లో పెట్టుకోవడం అన్యాయమన్నారు. కట్ చేసిన సొమ్ము సుమారు రూ.3 కోట్లను కార్మికుల ఖాతాల్లో జమ చేయని పక్షంలో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో జగన్ ప్రభుత్వానికి పట్టినగతే పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నూకరాజు, ఉరుకూటి రాజు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులతో ఆయన చర్చలు జరిపారు. కట్ చేసిన డబ్బులను కార్మికుల ఖాతాల్లో త్వరలోనే జమ చేస్తామని హామీ ఇచ్చారు.

మున్సిపల్ కార్మికుల ధర్నాలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

'అనంత'లో నాగార్జున సందడి

- కల్యాణ్ జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలో ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున సందడి చేశారు. నగరంలోని 80 ఫీట్ రోడ్డులో నూతనంగా నిర్మించిన కల్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్‌ను మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. నాగార్జున వస్తున్న విషయం తెలియగానే పెద్ద అభిమానులు అక్కడికి చేరుకున్నారు. షోరూమ్ ప్రారంభోత్సవం అనంతరం ఆయన అభిమానులకు అభివాదం చేశారు. అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. తనకు కల్యాణ్ జ్యువెలర్స్ సంస్థతో అత్యంత సాన్నిహిత్యం ఉందని తెలిపారు. నాణ్యమైన నమ్మకమైన సేవలకు కల్యాణ్ జ్యువెలర్స్ వేదికగా ఉందన్నారు. లక్షలాది బంగారు ఆభరణాల మోడల్స్ కల్యాణ్ జ్యువెలర్స్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్ జ్యువెలర్స్ సంస్థ ప్రతినిధి కార్తీక్ అరోరా, సిబ్బంది పాల్గొన్నారు.

సంపాదకీయం

ప్రాణాలతో 'జల'గాటం!

ప్రాణాధారమైన నీరు కలుషితమై జనం ఉసురుతీస్తోంది. నయా ఉదారవాద ఆర్థిక విధానాలను పోటీ పడి అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాగునీటిని అమ్మకపు సరుకుగా మార్చేశాయి. పైపులైన్ల ద్వారా అందిస్తున్న నీటిని వినియోగిస్తున్న సామాన్యులకు సర్కారు సవాలక్ష నిర్లక్ష్యాలు ఉరితాళ్లుగా మారిపోతున్నాయి. విజయనగరం జిల్లా గుర్ల మండల కేంద్రం సహా పలు ప్రాంతాల్లో విజృంభిస్తున్న డయేరియాకు ఇప్పటికే పదిమందికిపైగా బలయ్యారు. పదుల సంఖ్యలో ప్రజలు నేటికీ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. షరామామూలుగానే అధికారులు హడావిడి చేయడం... ఒకరే అతిసారతో చనిపోయారని... మిగిలిన వారంతా వేర్వేరు వ్యాధుల వల్ల చనిపోయారని ప్రకటించేశారు. తీరిగ్గా... పది రోజులకు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ గ్రామాన్ని సందర్శించి, సమీక్ష చేసి మమ అనిపించారు. తమ ప్రభుత్వ బాధ్యత గురించి మాట్లాడకుండా గత ప్రభుత్వ తప్పిదాల వల్లనే ఈ దుస్థితి అని దాటవేయడం దారుణం.

రాష్ట్రంలో ఎప్పుడు ఇటువంటి ఘటనలు జరిగినా... తక్కువ చేసి చూపడం అనేది అధికార యంత్రాంగానికి ఓ అలవాటుగా మారిపోయింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో గుంటూరు జిల్లా కేంద్రంలో డయేరియా విజృంభించినప్పుడూ ఇదే తంతు కొనసాగింది. ఒకరు మినహా మిగిలిన వారంతా డయేరియా వల్ల చనిపోలేదని ప్రకటించారు. ఆ తరువాత కూడా రాష్ట్రంలో ఎక్కడో ఓ చోట డయేరియాతో మరణిస్తున్న, ఆసుపత్రి పాలవుతున్న ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. విజయనగరం జిల్లాలో కూడా పత్రికల్లో వార్తలు వచ్చే వరకూ ప్రభుత్వంలో కదలిక లేదు. వచ్చిన తరువాత సమస్యను పరిష్కరించే బదులు కప్పిపుచ్చేందుకు చేసే ప్రయత్నమే ప్రజలకు ప్రాణాంతకంగా మారింది. మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసినా అరకొరగానే వైద్యసేవలందాయి. బెంచీలపైనే పడుకోబెట్టి సెలైన్ బాటిల్స్ ఎక్కించి ఇళ్లకు పంపేశారు. అలా వైద్యం చేయించుకున్న మరో మహిళ చనిపోవడంతో ఆ గ్రామంలో, చుట్టుపక్కల గ్రామాల్లో ప్రారంభమైన భయం నేటికీ కొనసాగుతూనే ఉంది. ఆ తరువాత గరివిడి, చీపురుపల్లి మండలాలకూ ఈ వ్యాధి విస్తరించింది. చంపావతి నది నుంచి సరఫరా చేస్తున్న నీరు కలుషితం కావడమే ప్రధాన కారణం కాగా, బహిరంగ మలవిసర్జన వైపు మళ్లించడం ఉప ముఖ్యమంత్రి రాజకీయమా? అదే నిజమైతే చంపావతి నది నుంచి వెళ్లే పైపులైన్ నీటిని వినియోగించే 27 గ్రామాలకు దాదాపు 15 గ్రామాల్లో డయేరియా కేసులు ఎందుకు నమోదయ్యాయి? ఆ పైపులైన్‌కు సమీపంలో ఉన్న గుర్లలో అత్యధికంగా 200 మంది, ఇతర ప్రాంతాల్లో మరో 70 మంది వరకూ డయేరియా బారినపడ్డారు. డయేరియా వ్యాప్తికి కారణమైన బ్యాక్టీరియా తాగునీటిలో ఉందని ల్యాబ్ పరీక్షల్లోనూ వెల్లడైంది. డ్రెయిన్లలో ఉన్న పైపులైన్ల వల్ల తాగునీరు కలుషితమయ్యే అవకాశముందని అధికారులే అంగీకరిస్తున్నారు. అటువంటి పైపులైన్లను, లీకేజి అయిన పైపులను మార్పుచేయడం తక్షణావసరం. తాగునీటి పథకాల్లో ఫిల్టర్ బెడ్లు ఎప్పటికప్పుడు మార్పు చేయడం, నీటి నమూనాలను ప్రతిరోజూ సేకరించి క్లోరినేషన్, పిహెచ్ తదితర అంశాలపై పరీక్షించడం... వంటి నిబంధనలను తూ.చా. తప్పక అమలు చేయాల్సి ఉంది. ఇటువంటి అంశాలపై గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కాని దృష్టి పెట్టిందేమీ లేదు. డిప్యూటీ సిఎం, సీనియర్ ఐఎఎస్ అధికారి విజయానంద్ పర్యటించి, విచారించడం మంచిదే. సమస్య మూలాలను గుర్తించి, రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి దుస్థితి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. మరణించిన వారి కుటుంబాలకు, ఆసుపత్రుల పాలైన వారికి ప్రభుత్వం తగిన నష్టపరిహారాన్ని అందించాలి. నీటిని అమ్మకం సరుకుగా చూసే ప్రపంచబ్యాంకు కళ్లజోళ్లను తీసేసి.. సురక్షితమైన తాగునీటిని అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వాలు గుర్తెరగాలి. అప్పుడే ఇటువంటి ఘటనలు పునరావృతం కావు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో అందుకు చర్యలు తీసుకోవాలి. అంతేతప్ప గత ప్రభుత్వాన్ని విమర్శించడం, వారు ప్రస్తుత ప్రభుత్వంపై ప్రతి విమర్శలు గుప్పించడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనమూ వుండదు.

మహనీయుల మాట



మన లక్ష్యం కేవలం ప్రైవేట్ ఆస్తిలో
మార్పులు తీసుకురావడం కాదు.
దానిని రద్దు చేయడం.
వర్గ వైరుధ్యాలను కప్పిపుచ్చడం కాదు.
వర్గాలను రద్దు చేయడం.
ప్రస్తుత సమాజానికి
మెరుగులు దిద్దడం కాదు.
కొత్త సమాజాన్ని నిర్మించడం.
- కారల్ మార్క్స్,
ఫ్రెడరిక్ ఏంగెల్స్

శామ్‌సంగ్ కార్మికుల చారిత్రాత్మక విజయం

విశ్లేషణ

జి.బాలసుబ్రమణ్యం

తమిళనాడు లోని కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూర్ లోని బహుళజాతి సంస్థ శామ్‌సంగ్ కంపెనీలో 37 రోజుల పాటు జరిగిన చారిత్రాత్మక సమ్మెలో కార్మికులు అద్భుత విజయం సాధించారు. వేతనాలు పెంచాలని, యూనియన్‌ను గుర్తించాలని సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన ప్రారంభమైన ఈ సమ్మెకు సిఐటియు నాయకత్వం వహించింది.

సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి, పోరాడుతున్న కార్మికులను లోబరుచుకోవటానికి, బెదిరించటానికి యాజమాన్యం విశ్వప్రయత్నాలు చేసింది. ప్రభుత్వం, పోలీసులు ప్రత్యక్షంగా యాజమాన్యానికి మద్దతు ప్రకటించారు. సమ్మెలో ఉన్న కార్మికులు చెక్కు చెదరని విశ్వాసంతో, సడలని పట్టుదలతో పోరాటాన్ని కొనసాగించటంతో 'శామ్‌సంగ్ యాజమాన్యం, తమిళనాడు ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చాయి. కార్మికులతో చర్చలు జరిపి...అన్ని డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామని, సమ్మెలో ఉన్న ఏ ఒక్క కార్మికుణ్ణి తొలగించబోమని, కక్ష సాధింపులకు పూనుకోబోమని రాతపూర్వక సమాధానం అందించాయి. దీంతో కార్మికులు సమ్మెను విరమించి అక్టోబర్ 17వ తేదీ నుంచి విధులకు హాజరయ్యారు.

దక్షిణ కొరియాకు చెందిన శామ్‌సంగ్ కంపెనీకి భారతదేశంలో ఉన్న రెండు ప్లాంట్లలో ఒకటి తమిళనాడు కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూరు సమీపంలోని శృంగేరి చత్రంలో వుండగా, రెండవది ఢిల్లీ సమీపంలోని నోయిడాలో వున్నది. శామ్‌సంగ్ ఆదాయం రూ.5 లక్షల కోట్లు. ప్రపంచమంతటా ఏడాదికి రూ.4 లక్షల కోట్ల ఆదాయం వస్తే భారతదేశం నుండి రూ.లక్ష కోట్లు వస్తుంది. 30 శాతం వస్తువులు భారతదేశంలోనే ఉత్పత్తి అవుతాయి. ఇక్కడి నుంచి 15 దేశాలకు ఎగుమతులు జరుగుతున్నాయి. ఇక్కడ అత్యంత అధునాతన ఏసీలు, ఫ్రిడ్జ్‌లు, టీవీలు ఉత్పత్తి అవుతాయి. 1700 మంది పర్మినెంట్, 3 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఇందులో పని చేస్తారు. మొత్తం 4700 మంది 17 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. అయితే ఇక్కడ ఏ ట్రేడ్ యూనియన్ లేదు.

అధిక పని గంటలు, పని భారం, జీతాల కోత, తక్కువ జీతం, కక్ష సాధింపులను కార్మికులు ఆత్మగౌరవం చంపుకుని ఇప్పటిదాకా భరించారు. తక్కువ జీతం అది కూడా అసమానతలతో కూడిన వేతనాలు ఇస్తున్నారు. ఒకే సర్వీసు ఉన్నప్పటికీ యాజమాన్యం ఇష్టం వచ్చిన రీతిన జీతాలు చెల్లిస్తున్నది. విశ్రాంతి గదులు లేవు. బాత్‌రూమ్‌లు, టాయిలెట్లు లేవు.

ప్రపంచంలో వారానికి 35 పని గంటల పని విధానం ఉండగా భారతదేశంలో 48 గంటలు, దక్షిణ కొరియాలో 42 గంటలుగా ఉంది. కానీ ఈ కంపెనీలో 66 గంటలుగా ఉంది.

యూనియన్‌లో ఫ్యాక్టరీ కార్మికులే ఉండాలి, బయటి వారు ఉండకూడదన్నారు. బయటి వ్యక్తులకు గాని, నాయకులకు గాని, సంఘాలకు గాని అనుమతి లేదని ఆక్షేపించారు. భారత కార్మిక చట్టాలు-1926, సెక్షన్ 22 ప్రకారం 1/3 వంతు మంది (ఐదుగురు) బయటి వారు ఉండవచ్చు. 1929లో ఏర్పడిన ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐ.ఎల్.ఓ) ప్రకారం కూడా ఉండవచ్చు. అయితే శామ్‌సంగ్ యాజమాన్యం భారత కార్మిక చట్టాలను, అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించింది. దీన్ని ప్రశ్నించాల్సిన లేబర్ అధికారులు కంపెనీకి ఊడిగం చేస్తూ 45 రోజులు దాటినా కాలయాపన చేశారు. కాంచీపురం జిల్లా కలెక్టర్ అతి నిరంకుశంగా వ్యవహరించారు. సంబంధం లేని పోలీసులు శామ్‌సంగ్‌కు దాసోహమై కార్మికుల పట్ల అమానుషంగా వ్యవహరించారు. రిజిస్ట్రేషన్ చేయాలని సంఘం కోర్టును ఆశ్రయించింది. కోర్టు కూడా రెండు వారాలు శామ్‌సంగ్ యాజమాన్యానికి వ్యవధి ఇచ్చింది. ప్రభుత్వంపై కార్మిక సంఘం కేసు వేస్తే ప్రభుత్వ న్యాయవాది శామ్‌సంగ్ యాజమాన్యాన్ని థర్డ్ పార్టీగా అడ్డుకోమని కోరడం హాస్యాస్పదం.

వారాంతపు సెలవులు లేవు. పండుగలు, జాతీయ సెలవులు లేవు. ఇక్కడ రెండు షిఫ్టులు వుంటాయి. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు, రాత్రి 8 నుండి ఉదయం 8 గంటల వరకు 12 గంటలుగా ఉంటుంది. హఠాత్తుగా డబుల్ డ్యూటీ వేస్తారు. ఏకబిగిన 24 గంటల పని చేయమంటారు. ఇది చాలా కష్టంగా ఉంటుందని కార్మికులు చెబుతున్నారు.

శ్రీపెరంబదూర్ చుట్టుపక్కల గ్రామాల నుండి కార్మికులు పనికి వస్తుంటారు. ఉదయం 8 గంటల షిఫ్టుకు రావాలంటే 5 గంటలకే నిద్ర లేవాలి. రాత్రి 8 గంటలకు దిగి తమ గ్రామాలు చేరాలంటే రాత్రి 10 దాటుతుంది. పడుకునేటప్పటికి 11 గంటలు దాటుతుంది. కేవలం 5 గంటలు మాత్రమే నిద్రపోవడానికి ఉంటుంది. ఈ కారణంగా కార్మికులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు.

ఒక వస్తువును బిగించడానికి 'రోబో'కి 9.3 నిమిషాలు కేటాయిస్తారు. అదే కార్మికుడికి అయితే 9 నిమిషాలు మాత్రమే. రెప్పపాటున ఏ మాత్రం ఏమారినా మిషన్ ముందుకు వెళ్లిపోతుంది. అలా వెళ్లిపోయిందంటే నెగిటివ్ మార్కులు వేసి జీతాలలో కోత విధిస్తారు. కనురెప్ప వేయకుండా 12 గంటలు పని చేయాలి. సిబ్బంది కొరత ఉంటుంది. సహాయకులు ఉండరు. కాలకృత్యాలు కూడా బిగపట్టాల్సిందే. రోబో కంటే స్పీడుగా కార్మికులతో పని చేయించుకుంటున్నారు.

దక్షిణ కొరియాలో శిక్షణ పూర్తి చేసుకుని 16 సంవత్సరాల సర్వీసు ఉన్న స్కిల్డ్ కార్మికుడి జీతం రూ. 26 వేలు. కాగా దక్షిణ కొరియా సియోల్‌లో పని చేస్తున్న పని చేస్తున్న శామ్‌సంగ్ ఉద్యోగి రూ. జీతం 3 లక్షలా 50 వేలు. యాజమాన్యం ఇష్టానుసారంగా జీతాలు నిర్ణయిస్తుంది. జర్మనీలో ఒక ఉద్యోగికి ఇచ్చే సంవత్సర జీతంతో ఇద్దరు అమెరికన్లకు, నలుగురు యూరోపియన్లకు... అదే ఇండియన్లు అయితే 118 మందికి చెల్లిస్తారు. భారతీయ కార్మిక శక్తి అంత చౌక. అందుకే దోపిడీ చేయడానికి ఈ కార్పొరేట్ సంస్థ ఇక్కడకు వచ్చింది.

గత పదిహేడు సంవత్సరాలుగా ఈ కష్టాలు భరించలేని శామ్‌సంగ్ కార్మికులు తమ బతుకు భద్రత కోసం సిఐటియు నాయకత్వాన 'శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్'ను ఏర్పాటు చేసుకున్నారు. అయితే కార్మిక సంఘం పెట్టుకోవడానికి యాజమాన్యం ఒప్పుకోలేదు. పైగా సిఐటియు అసలు అవసరం లేదని కార్మికులను గదులలో నిర్బంధించి బెదిరించింది. యూనియన్ రిజిస్టర్ కాకుండా అనేక ఆటంకాలు కల్పించింది.

పేరులో శామ్‌సంగ్ ఉన్నందున యూనియన్ ఏర్పాటు చెల్లదన్నారు. తమకు పేటెంట్ హక్కు ఉందని, కార్మిక చట్టాలు వర్తించవని అభ్యంతరం చెప్పారు. వస్తువులపై పేటెంట్ గానీ చట్టాలపై వర్తించదని సిఐటియు వాదించింది. సంఘానికి సిఐటియు కార్యాలయ చిరునామా ఉందని, అది రాజకీయ కార్యాలయంగా ఉందని, తమ సంస్థలో రాజకీయ పార్టీలకు ప్రవేశం లేదని చెప్పారు.

యూనియన్‌లో ఫ్యాక్టరీ కార్మికులే ఉండాలి, బయటి వారు ఉండకూడదన్నారు. బయటి వ్యక్తులకు గాని, నాయకులకు గాని, సంఘాలకు గాని అనుమతి లేదని ఆక్షేపించారు. భారత కార్మిక చట్టాలు-1926, సెక్షన్ 22 ప్రకారం 1/3 వంతు మంది (ఐదుగురు) బయటి వారు ఉండవచ్చు. 1929లో ఏర్పడిన ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐ.ఎల్.ఓ) ప్రకారం కూడా ఉండవచ్చు. అయితే శామ్‌సంగ్ యాజమాన్యం భారత కార్మిక చట్టాలను, అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించింది. దీన్ని ప్రశ్నించాల్సిన లేబర్ అధికారులు కంపెనీకి ఊడిగం చేస్తూ 45 రోజులు దాటినా కాలయాపన చేశారు. కాంచీపురం జిల్లా కలెక్టర్ అతి నిరంకుశంగా వ్యవహరించారు. సంబంధం లేని పోలీసులు శామ్‌సంగ్‌కు దాసోహమై కార్మికుల పట్ల అమానుషంగా వ్యవహరించారు. రిజిస్ట్రేషన్ చేయాలని సంఘం కోర్టును ఆశ్రయించింది. కోర్టు కూడా రెండు వారాలు శామ్‌సంగ్ యాజమాన్యానికి వ్యవధి ఇచ్చింది. ప్రభుత్వంపై కార్మిక సంఘం కేసు వేస్తే ప్రభుత్వ న్యాయవాది శామ్‌సంగ్ యాజమాన్యాన్ని థర్డ్ పార్టీగా అడ్డుకోమని కోరడం హాస్యాస్పదం.

గత్యంతరం లేని పరిస్థితులలో గత నెల తొమ్మిదవ తేదీ నుండి కార్మికులు సమ్మెకు పూనుకున్నారు. 1700 మంది కార్మికులలో 1550 మంది సమ్మెలో ఉన్నారు. యాజమాన్యం యూనియన్‌లో చీలికలు తెచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేసింది. ఫలించలేదు. తమకు తొత్తులుగా ఉండే ఒక గ్రూపుతో యూనియన్ పెట్టించింది. ప్లాంట్‌కు సమీపంలో శిబిరం వేసుకుని శాంతియుతంగా సిఐటియు పోరాడుతుంటే, తొత్తు యూనియన్ సమ్మె విచ్ఛిన్నానికి డ్యూటీలు చేసింది.

ఈ న్యాయమైన పోరాటానికి డి.ఎం.కె మినహా కూటమిలోని అన్ని పక్షాలూ బలపరిచాయి. అన్ని కార్మిక సంఘాలూ మద్దతు తెలిపాయి. రాష్ట్రంతో పాటు దేశం అంతటా నిరసన కార్యక్రమాలు జరిగాయి.

జిల్లా కలెక్టర్, ప్రభుత్వం, కార్మిక శాఖ సమస్య పరిష్కారానికి పూనుకోకుండా శామ్‌సంగ్ యాజమాన్యం మెప్పు కోసం సమ్మెలో ఉన్న 640 మంది కార్మికులను అరెస్టు చేశాయి. తమిళనాడు సిఐటియు అధ్యక్షులు ఎ.సౌందర్య రాజన్, శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇ.ముత్తు కుమార్‌లను అరెస్టు చేసి నిర్బంధంలోకి తీసుకున్నారు. అర్ధరాత్రి నాయకుల ఇళ్ల దగ్గరకు వెళ్లి వారి కుటుంబాలను, స్త్రీలను, పిల్లలను, వృద్ధులనూ కూడా భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యంగా నాయకులను పోలీసులు తీసుకెళ్లారు. సమ్మె చేస్తున్న కార్మికుల పోరాట శిబిరాన్ని కూల్చివేశారు. అది ప్రభుత్వ భూమి...అందుకే ధ్వంసం చేశామన్నారు. వాస్తవానికి ఆ స్థలం ఒక ప్రైవేటు యజమానిది. తను ఇష్టపూర్వకంగా ఇచ్చానని, నా స్థలంలో ఉన్న శిబిరాన్ని కూల్చడం చట్ట విరుద్ధమని, రౌడీల కంటే ఘోరంగా పోలీసులు చేయడం దుర్మార్గమని చివాట్లు పెట్టారు. సోదర సంఘాలు నిధి సహాయం చేశాయి. కోర్టు కూడా శాంతియుతంగా కార్మికులు పోరాటం చేయవచ్చన్నది. దాంతో ప్రభుత్వం కొత్త అవతారం ఎత్తింది. ముగ్గురు మంత్రులతో కమిటీ వేసింది. వీరు సమ్మె చేస్తున్న కార్మికులతో కానీ, వారి నాయకులైన సిఐటియు వారితో కానీ మాట్లాడలేదు. మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేసుకున్న తొత్తు యూనియన్ నేతలతో మంతనాలు జరిపారు. అంతటితో ఆగకుండా -అగ్రిమెంట్ (18/1) చేసుకున్నారు. మంచి ఒప్పందం జరిగిందని, సిఐటియు యూనియన్ రిజిస్ట్రేషన్ కోర్టులో ఉందని, డిమాండ్లన్నిటినీ యాజమాన్యం ఉదారంగా ఒప్పేసుకున్నదని- ప్రకటించారు. ఇది బ్రహ్మాండమైన విజయమని కార్మికులు సంతోషంగా ఉరుకులు వేసుకుంటూ పనిలో చేరిపోయారని అబద్ధపు పత్రికా ప్రకటన చేశారు.

నిజానికి ఏ ఒక్క కార్మికుడూ సమ్మె విరమించలేదు. పోరాట శిబిరాన్ని వీడలేదు. తామే కాకుండా పిల్లలతో సహా తమ కుటుంబ సభ్యులను పోరాటంలోకి దింపారు. వీరికి మద్దతుగా ఇరుగు పొరుగు వారు, స్నేహితులు, వారి కుటుంబాలు పాల్గొన్నాయి. కార్మికుల కుటుంబ సభ్యులు కాంచీపురం బజారులో నిరసన తెలపడానికి పూనుకున్నారు. అక్కడ పోలీసులు అనుమతి లేదన్నారు. అడ్డగించారు. అందరూ ప్లాంట్ సమీపంలోని పోరాట శిబిరం వద్ద పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని, సార్వభౌమాధికారాన్ని కాపాడతామని ప్రమాణం చేసిన మంత్రులు...ముద్దాయి శామ్‌సంగ్ పక్షాన నిలవడం ద్రోహం చేయటమే. ప్రభుత్వ పెద్దలు, బిజెపి, శామ్‌సంగ్ యాజమాన్యం అదే పనిగా దాడి చేస్తున్నా కార్మికులు ఏ మాత్రం సంకోచించకుండా, వీరోచితంగా పోరాడారు. శామ్‌సంగ్ కార్మికుల పోరాటానికి తమిళనాడు రాష్ట్ర ప్రజల నుంచేగాక, దేశ వ్యాప్తంగా మద్దతు లభించింది. దాంతో శామ్‌సంగ్ కంపెనీ ఎట్టకేలకు దిగివచ్చి కార్మికులు సంఘం పెట్టుకోవడానికి అంగీకరించి, వారి డిమాండ్లపై చర్చించేందుకు సిద్ధమైంది. విజయం సాధించిన కార్మిక వర్గానికి జేజేలు.

/ వ్యాసకర్త సిఐటియు అధ్యక్షులు, తిరుపతి జిల్లా కమిటి, తిరుపతి,
సెల్ : 9490300758 /

గాజాపై ఇజ్రాయిల్ అమానుషత్వం-భారత్ మౌనం!

అంతర్జాతీయం

జోయా హసన్

గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడి ప్రారంభించి అక్టోబర్ 7, 2024 నాటికి సంవత్సరం అయింది. గాజా స్ట్రిప్‌పై దాడుల్లో సుమారు 42 వేల మంది ప్రజలు చనిపోయారు. ఈ హృదయం లేని యుద్ధంలో, గాజా పౌరులు, మహిళలు, పిల్లలు బలిపశువులు అయ్యారు. వెస్ట్ బ్యాంక్‌లో, దాడుల వల్ల లెబనాన్‌కు సంబంధించిన 16,705 మంది పిల్లలు మృతిచెందారు. ఇది ఏడాది కాలంలో జరిగిన ఘర్షణల్లో అతి పెద్దది. ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా అమెరికా, ఐరోపాలతో పాటు, వాటి వెలుపల ఉన్న నగరాలలో కూడా మిలియన్ల కొద్దీ ప్రజలు, సామూహికంగా భారీ ప్రదర్శనలు నిర్వహించారు. దీనివలన ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా, ఒక తరం ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించింది. ఇది మన కాలంలోనే గొప్ప సమస్యగా ముందుకొచ్చింది.

ఈ అమానుష చర్యలపై, భారతదేశంలో ఆశించిన ప్రతిస్పందన కొరవడింది. ఈ యుద్ధం ఇజ్రాయిల్‌పై హమాస్ చేసిన భయంకరమైన దాడి. ఆ దాడి వల్ల 1200 మంది ఇజ్రాయిల్ పౌరులు చనిపోవడం, 200 మందికి పైగా పౌరులను, హమాస్ బందీలుగా చేసినందుకు ప్రతీకారంగా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడిగా పరిగణిస్తున్నారు. దానికి ప్రతీకారంగా, ఇజ్రాయిల్ చేపట్టిన క్రూరమైన దాడి, అనేకసార్లు తమ స్థావరాల నుండి, ఆవాసాల నుండి, పాలస్తీనీయులను తరిమివేయడమనేది ఆందోళన కలిగించే అంశం. ఇది ఏమాత్రం అంగీకారయోగ్యం కాదు. ముఖ్యంగా ప్రపంచంలోనే, వలసవాద వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించిన అతి పెద్ద దేశంగా, అనేక దేశాలు తమ తమ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాల్లో , భుజం భుజం కలిపి నిలబడిన దేశం మనది. ఒకప్పుడు భారతదేశం పాలస్తీనాకు, నిజమైన స్నేహితునిగా ఉంది. పాలస్తీనా, పీపుల్స్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (పి.ఎల్.ఓ)ను గుర్తించిన మొట్టమొదటి అరబ్ యేతర దేశంగా ఉన్న భారత్ నేడు ఇజ్రాయిల్‌కు, దాని శ్రేయోభిలాషి అమెరికాకు, సన్నిహితంగా వ్యవహరిస్తున్నది. పాలస్తీనాలో జరుగుతున్న సంఘటనలు, పరిణామాల పట్ల భారత్‌లో నిరంతర నిరసనలు గాని, వారి బాధల పట్ల బహిరంగ విచారంగానీ, ఆందోళనలుగానీ లేవు. ఇతర దేశాలలో ప్రదర్శించబడిన కనీస స్థాయి నిరసనలు, ఆగ్రహం మన దేశ ప్రజలు వెలిబుచ్చలేదు. కేరళలోని మల్లపురం, కోజికోడ్‌లలో రెండు పెద్ద ఊరేగింపులు నిర్వహించారు. ఇవి కాకుండా కోల్‌కొతా, చెన్నయ్‌లలో కొద్దిపాటి నిరసనలు జరిగాయి. ఇతర రాష్ట్రాల్లో అవి కూడా లేవు. పాలస్తీనా పట్ల ఇజ్రాయిల్ తీరుపై ఇండియా ఎలాంటి ఆగ్రహాన్ని గాని, నిరసనలు గాని తెలియజేయడానికి సిద్ధంగా లేదని దీని వల్ల అర్థమవుతుంది.



భారత ప్రభుత్వం నిరసనలను అరికట్టడమే గాక, అనేక సందర్భాలలో వాటిని నిషేధించింది. గాజాలో జరుగుతున్న పరిణామాలపై, ప్రజల నిరసనలను అడ్డుకునేందుకు చాలా చురుకుగా వ్యవహరిస్తున్నది. గాజాలో జరుగుతున్న మారణహోమానికి వ్యతిరేకంగా, మద్దతునిస్తూ, నిరసనలు తెలిపే వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పాలస్తీనీయుల జెండాలను ప్రదర్శించడంపై, సామాజిక మాధ్యమాలలో పాలస్తీనా అనుకూల అంశాలను ఉంచడంపై నిషేధం విధించింది. కానీ కీలకమైన అంశాలపై, వీధులలో వెల్లువెత్తుతున్న ఇదేవిధమైన నిరసనలను అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదు. పాలస్తీనా సమస్య పట్ల మితవాద హిందూత్వకు ఉన్న విధానపరమైన చిన్న చూపే, ఇజ్రాయిల్ జియోనిస్టులకు మద్దతు పలికే అనుకూల విధానాలకు, ఈ సమస్య పట్ల వారికి ఎలాంటి స్పందన లేకపోవడానికి కారణం.

భారత ప్రభుత్వం నిరసనలను అరికట్టడమే గాక, అనేక సందర్భాలలో వాటిని నిషేధించింది. గాజాలో జరుగుతున్న పరిణామాలపై, ప్రజల నిరసనలను అడ్డుకునేందుకు చాలా చురుకుగా వ్యవహరిస్తున్నది. గాజాలో జరుగుతున్న మారణహోమానికి వ్యతిరేకంగా, మద్దతునిస్తూ, నిరసనలు తెలిపే వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పాలస్తీనీయుల జెండాలను ప్రదర్శించడంపై సామాజిక మాధ్యమాలలో పాలస్తీనా అనుకూల అంశాలను ఉంచడంపై, నిషేధం విధించింది. కానీ కీలకమైన అంశాలపై, వీధులలో వెల్లువెత్తుతున్న ఇదేవిధమైన నిరసనలను అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదు. పాలస్తీనా సమస్య పట్ల మితవాద హిందూత్వకు ఉన్న విధానపరమైన చిన్న చూపే, ఇజ్రాయిల్ జియోనిస్టులకు మద్దతు పలికే అనుకూల విధానాలకు, ఈ సమస్య పట్ల వారికి ఎలాంటి స్పందన లేకపోవడానికి కారణం. పాలస్తీనీయులకు మద్దతునిచ్చే స్థాయి నుంచి భారత్ ఇజ్రాయిల్‌కు దాదాపు షరతులు లేని మద్దతునిచ్చే స్థాయికి చేరుకుంది. ఈ మద్దతు గాజా సంక్షోభాన్ని అత్యధిక భారతీయులు చూసే విధానంలో త్వరితగతిన మార్పు వచ్చింది. భారత్‌లో సమూలంగా మారిన రాజకీయ వాతావరణంలో పాలస్తీనీయులపై హింసాకాండ పట్ల, గతంలో మాదిరిగా ఉద్వేగపూరితమైన స్పందన లేదు.

అయితే అంత మాత్రం చేత, సానుభూతి అసలే లేదని కాదు. కానీ, గాజాలో సంక్షోభం దాని పట్ల భారతదేశపు స్పందన ఈ ముఖ్యమైన వాస్తవాన్ని సూచిస్తుంది. హిందూ జాతీయవాదం ఉద్దేశపూర్వకంగా పాలస్తీనా సమస్యను ముస్లిం సమస్యగా చూస్తున్నది. దీనర్థం, ఈ సమస్యకు ఎలాంటి మద్దతైనా, ఒక కమ్యూనిటీని బుజ్జగించినట్లుగా నింద మోపబడవచ్చుననే అభిప్రాయంతో భారత ప్రభుత్వం ఉంది. ప్రతిపక్ష నాయకులు, వ్యక్తిగతంగా పాలస్తీనాకు మద్దతుగా మాట్లాడినప్పటికీ, ఏ ప్రతిపక్ష పార్టీ కూడా, ఈ సమస్య విషయంలో స్పష్టమైన వైఖరి తీసుకోలేదు. కేవలం వామపక్ష పార్టీలు మాత్రమే ఇజ్రాయిల్‌ను స్పష్టంగా ఖండించాయి. కొన్ని చోట్ల నిరసన ప్రదర్శనలు కూడా చేశాయి. నిరసనలతో పాటు బహిష్కరణ, పెట్టుబడుల ఉపసంహరణ, ఆంక్షలు విధించే ప్రచారాలకు కూడా మద్దతు ప్రకటించాయి. భారతదేశంలో కేవలం పార్టీలే కాక, పౌరసమాజం కూడా ఈ దారుణాల పట్ల మౌనం వహించింది. ఈ స్పందన లేకపోవటానికి, దేశంలో సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రభావం క్షీణించటం, అభివృద్ధి చెందుతున్న ప్రపంచంతో పాటు ఇతరులలో కూడా ప్రాపంచిక విషయాల పట్ల ఆసక్తి తగ్గడానికి కారణమని చెప్పవచ్చు. అమెరికా పట్ల రాజకీయ ఆసక్తి పెంపొందడం, అమెరికాతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకునేందుకు భారత ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేయడంతో, రాజకీయ ఆసక్తి అమెరికాపై కేంద్రీకృతమైంది. చైనాకు శక్తివంతమైన ప్రత్యామ్నాయ శక్తిగా భారత్‌ను చూడటం, తదితర అంశాలు తోడ్పడుతున్నాయి. భారత్‌ను ప్రపంచ ప్రత్యామ్నాయ శక్తిగా ప్రచారం చేయడంపై అమెరికా ఆసక్తి చూపుతున్నది.

ప్రపంచ దేశాలలో భారత్ స్థానం గురించి, లోతుగా శ్రద్ధ వహించే ఉన్నత, మధ్యతరగతి వర్గాలకు ఇది చాలా ముఖ్యమైనది. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, గత సంవత్సర కాలంగా సహజంగానే, మీడియాలో వార్తలను కుదించడంతో పాటు, దేశంలోని టెలివిజన్ ఛానళ్లు అన్నీ కూడా, ఇజ్రాయిల్, గాజా సంఘటనలపై పూర్తి సమాచారాన్ని ఇస్తున్నప్పటికీ, ఎక్కువ శాతం ఇజ్రాయిల్‌కు అనుకూలమైన దృక్పథంతోనే ఇస్తున్నాయి. తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామనే పేరుతో ప్రధాన రాజకీయ సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతున్నది. మారుతున్న వైఖరికి మద్దతునిస్తున్న ఉన్నత వర్గాలకు, ఇది అనుకూలమైనది. పాలస్తీనాపైనే కాక, ఈ వైఖరి సంఘర్షణలకు దారితీసే వలసవాదం, వలస పాలన అనే రెండు సమస్యలను విస్మరిస్తుంది. దీని స్థానంలో, కేంద్ర సమస్యగా, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడే అధికారిక వర్గపు, మార్గానికి ఎక్కువ మద్దతు లభిస్తున్నది. దీని ఫలితంగా సరిహద్దుల నుండి ఉగ్రవాద దాడులకు మనం బాధితులం అయినందున భారత దేశం దీనికి మద్దతునివ్వాలి. కానీ పాలస్తీనా సమస్య, అక్టోబర్ 7న ప్రారంభం కాలేదు. దానికి విస్తృతమైన చారిత్రక నేపథ్యం ఉంది. కానీ పాశ్చాత్య దేశాలేకాక, అదేవిధంగా భారతీయులైన ఉదారవాద, మితవాద సమర్థకులు పైవిషయాన్ని అంగీకరించరు. స్థిర నివాసుల వలసవాదం వల్ల, ఆక్రమణల కారణంగా ఈ సమస్య ఏర్పడిందనే వాస్తవం విస్మరించబడింది. 1948లో పాలస్తీనీయులను, వారి మాతృభూమి నుండి హింసాత్మకంగా గెంటివేయడం, జాతి నిర్మూలనా పద్ధతులు, దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ హింసాత్మక సంఘటనలకు కారణమని అంగీకరించడానికి వారు ఇష్టపడకపోవడాన్ని సూచిస్తుంది. హమాస్ దాడి సాకుతో, అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ పశ్చిమాసియాను, నియంత్రించడానికి ఉపయోగపడింది. ముస్లిం ప్రపంచంలో వారి తిరుగులేని ఆధిపత్యానికి అవసరమైన అవకాశం దొరికింది.

అయితే ఇటీవల కాలంలో భారతదేశం ఇజ్రాయిల్‌కు మద్దతు ప్రకటించినా, పాలస్తీనీయుల దుస్థితి పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. ఇంతకంటే ఏమీ లేదు. ఈ మార్పు ఇజ్రాయిల్‌తో భారతదేశానికి పెరుగుతున్న సాంకేతిక, రక్షణ, వాణిజ్య సంబంధాలలో సహకారాన్ని సూచిస్తుంది. 1999లో పాకిస్తాన్‌పై భారత్ చేసిన కార్గిల్ యుద్ధ సమయంలో, ఇజ్రాయిల్ ఇండియాకు సైనిక సహాయం అందించినప్పటి నుండి రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడ్డాయి. వాటి రక్షణ, గూఢచారి వ్యవస్థలను భారతదేశంలో ఉన్న వ్యవస్థలతో, అమెరికా అనుసంధానం చేయడం వల్ల భారతదేశంతో రాజకీయ అనుబంధాన్ని మరింత పెంచడానికి ఒక ముఖ్యమైన సాధనంగా పనిచేసింది. అనతి కాలంలోనే, ఒక వ్యూహాత్మక సంబంధంగా మారింది. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేసిన భారీ హింసాకాండ దిగ్భ్రాంతికరం. ఇజ్రాయిల్ అమానుషత్వం పట్ల, చట్ట విరుద్ధమైన ఆక్రమణలు, జాతి ప్రక్షాళన గురించి మనం మౌనంగా వుంటే...టీవీల్లో, సామాజిక మాధ్యమాల్లో, ప్రత్యక్షంగా చూసిన దాని ఆధారంగా మనకి కూడా ఆ పాపంలో భాగముందనుకునే అవకాశం ఉంది. దాన్ని ఉదారవాద నిర్మాణానికి సంబంధించిన నైతిక నిర్మాణం అని భావించినట్లయితే మానవ హక్కుల మనుగడే ప్రమాదంలో పడుతుంది.

(వ్యాసకర్త సెంటర్ ఫర్ పొలిటికల్ స్టడీస్, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ-ఢిల్లీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు)

మదరసాలపై సుప్రీం తీర్పు రిజర్వు

న్యూఢిల్లీ : మదరసాలపై అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారించిన సుప్రీం కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. మదరసాల్లో 2004లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం లౌకికవాద సూత్రాలను ఉల్లంఘిస్తున్నందున రాజ్యాంగ విరుద్ధమైనదని పేర్కొంటూ అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాలు చేస్తూ పలువురు పిటిషన్లు దాఖలయ్యాయి. వారి తరపు న్యాయవాదులు, యుపి ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం.నటరాజ్ వాదనలను విన్న తర్వాత ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ తీర్పును రిజర్వ్ చేసుకుంది.

'ప్రయివేటీకరణ'తో మహిళలకు ముప్పు

- అభ్యుదయ భావాల దిశగా మహిళలను నడపాలి
- ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాలతో మహిళలకు ముప్పు పొంచి ఉందని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే హెచ్చరించారు. దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక భారాలు ఎందుకు పెరుగుతున్నాయో ఆలోచించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం ప్రారంభమైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు హాజరైన ధావలే ప్రసంగించారు. ప్రభుత్వాలు ఏ రకమైన విధానాలు తీసుకుంటున్నాయి? నిరుద్యోగులు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు ఏంటి? ప్రభుత్వాలు ప్రజలపై ఎలాంటి భారాలు మోపుతున్నాయి? ప్రజా భూముల్లో ఉన్న సంపదంగా మహిళల ముందున్న సవాళ్లు ఏంటి? పరిశీలించాలని సూచించారు. దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమానత్వానికి విఘాతం, ధరల పెరుగుదల, నిత్య సమస్యలన్నింటికీ మూల కారణాలు ఏంటో తెలుసుకోవాలన్నారు. సింగరేణి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ పనిచేస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాలతో మహిళలకు ముప్పు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాజ్యాంగం స్త్రీ, పురుష సమానత్వాన్ని సూచిస్తుంది.. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మనువాద్యం దీనికి భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాంకు ఉద్యోగాల నియామక సమయంలో గర్భిణీ మహిళలను పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వ రంగ బ్యాంకులు జారీ చేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా ఐద్వా పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఫలితంగా ఆ ఉత్తర్వులు రద్దయ్యాయన్నారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రసూతి సెలవులు ఇస్తామనడాన్ని సైతం ఐద్వా వ్యతిరేకించింది.. సత్ఫలితాలను సాధించిందని తెలిపారు. తెలంగాణలో కులదురహంకార హత్యలు పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల్లో మూఢనమ్మకాలు పెరుగుతున్నాయని, మోడీ ప్రధాని అయ్యాక స్త్రీలు తిరోగమన దిశలో పయనిస్తున్నారని చెప్పారు. దళిత, గిరిజన మహిళలపై దాడులు పెరిగాయని అన్నారు. మహిళల ముందు అనేక సవాళ్లు ఉన్నాయని అన్నారు. పితృస్వామిక విధానాలకు వ్యతిరేకంగా మహిళలను అభ్యుదయం వైపు మళ్లించాలని సూచించారు. అభ్యుదయ భావాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు చేరువయ్యేలా ఐద్వా విధానాలు ఉండాలని సూచించారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు సన్నద్ధం

- ఇకపై రీఛార్జ్ చేస్తేనే కరెంట్ సరఫరా
- సిబ్బంది నియామకానికి ప్రయివేటు ఏజెన్సీ ఇంటర్వ్యూలు

ఇంటర్వ్యూలకు హాజరైన నిరుద్యోగులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలకు నడుం బిగించింది. తూర్పు విద్యుత్ సంస్థకు ఇప్పటికే అదానీ స్మార్ట్ మీటర్లు పెద్ద ఎత్తున చేరిన విషయం విధితమే. గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు దిశగా అడుగులు వేసినపుడు ప్రతిపక్ష నేతగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం గత సర్కారు తీసుకున్న విధానాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఓ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా మంగళవారం నగరంలోని గేదెల నూకరాజు కళ్యాణ మండమంలో ఇంటర్వ్యూల ప్రక్రియ కొనసాగింది. తూర్పు విద్యుత్ సంస్థ పరిధిలోని నాలుగు జిల్లాల నుంచి వేలాది మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అర్హత ప్రాతిపదిక మినహా పోస్టుల సంఖ్య ఏజెన్సీ వివరాలను సైతం కనీసం వెలుగులోకి రానీయకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకున్నారు. డిసెంబరు నుంచే స్మార్ట్ మీటర్ల బిగింపునకు రంగం సిద్ధమవుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 18 లక్షలకు పైగా విద్యుత్ సర్వీసులున్నాయి. రోజువారీ విద్యుత్ వినియోగం 18 మిలియన్ యూనిట్ల నుంచి 20 మిలియన్ల యూనిట్ల వరకూ ఉంటుంది. ఈ సంఖ్యలో అత్యధిక మంది గృహ వినియోగదారుల కనెక్షన్లే ఉన్నాయి. తాజా నిర్ణయం నేపథ్యంలో ప్రతి ఇంటికీ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ ప్రతి నెలా విద్యుత్ వినియోగించిన అనంతరం మీటరు రీడింగ్ ఆధారంగా వినియోగదారులు బిల్లులు చెల్లించడం పరిపాటి. ఇకపై విద్యుత్ కావాలంటే ముందుగానే రీఛార్జ్ చేయించుకోవాల్సి ఉంటుంది. రీచార్జ్‌లో బ్యాలన్స్ లేనిపక్షంలో సరఫరా నిలిచిపోయే ప్రమాదమూ లేకపోలేదు. ఇప్పటికే జిల్లాలో విద్యుత్ ఛార్జీలు చెల్లించలేక ఆక్వా, పౌల్ట్రీ పరిశ్రమలు చతికల పడ్డాయి. ఓ వైపు విద్యుత్ కోతలు, మరోవైపు సర్‌ఛార్జీల బాదుడుతో సతమతమవుతున్న వినియోగదారులపై 'స్మార్ట్'గా మరో భారం మోపేందుకు కూటమి సర్కారు సమాయత్తమవుతోంది. ప్రయివేటు ఏజెన్సీల ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు వారి స్థాయి ఆధారంగా పోస్టులను బట్టి రూ.25 వేల నుంచి రూ.45 వేల వరకూ నెలవారీ వేతనం చెల్లించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరంతా విద్యుత్ సంస్థలో పర్మినెంట్ ఉద్యోగుల పర్యవేక్షణలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే వీరి విధి విధానాలను ఇంకా ప్రకటించలేదు.

ధనరాజకీయాలతో విలువలు పతనం

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ధన రాజకీయాలతో విలువలు పతనం అవుతున్నాయని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. గుంటూరులోని మాజీ ఎంపి డాక్టర్ యలమంచిలి శివాజీ నివాసంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. శివాజీని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అవకాశవాద, కుల, ధన రాజకీయాల ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. రాజకీయల నుంచి మంచి పేరుతో బయటకు రావడం చాలా అరుదుగా ఉంటోందని తెలిపారు. గతంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేతలకు ప్రజలు ఆర్థికంగా కొంత తోడ్పాటునందించే వారని, అప్పట్లో డబ్బు పంపిణీ లేదన్నారు. ఇప్పుడు ప్రజలకు డబ్బులు ఇచ్చి ఓట్లు వేయించుకోవడం వల్ల విలువలు పతనం అవుతున్నాయని పేర్కొన్నారు. సిద్ధాంత పరంగా రాజకీయాలు చేయడంలో ప్రస్తుత రాజకీయ నేతలు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. నాడు గ్రామ సమస్యలకు ప్రాధాన్యత ఇస్తే ఇప్పుడు సొంత వ్యాపారాల కోసం రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. రాజకీయలో పెనుమార్పులు రావాలని కోరుకొంటున్నానని పేర్కొన్నారు. ప్రచార సాధనాలు కూడా చైతన్యాన్ని ప్రదర్శించడం లేదని అభిప్రాయపడ్డారు. నిష్పక్షపాత రాజకీయాలు ఉండాలంటే నిష్పక్షపాత ప్రచార సాధనాలు ఉండాలని, అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

బెంగళూరులో కూలిన భవనం

- ఒకరి మృతి, 14 మందికి తీవ్రగాయాలు
- శిథిలాల్లో ఇద్దరు చిత్తూరు వాసులు?

బెంగళూరు : బెంగళూరు హెన్నూరు సమీపం లోని బాబు సాపల్యలో నిర్మాణంలో ఉన్న ఆరంతస్తుల భవనం కుప్పకూలింది. దీంతో, ఒక కార్మికుడు మరణించాడు. శిథిలాల కింద చిక్కుకున్న 14 మందిని సహాయక బృందాలు రక్షించాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరుసహా శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. అంజనాద్రి లే అవుట్‌లోని ఈ భవనం భారీ వర్షాల వల్ల మంగళవారం కూలిపోయింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, అత్యవసర సేవల బృందం అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, బాధితులను రక్షించారు. వివిధ ఆసుపత్రులకు తరలించారు. సంఘటనా సమయంలో భవనంలో 20 మందికిపైగా కార్మికులున్నారని, మిగిలిన వారి ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. భారీ వర్షాలు, నిర్మాణంలో నాణ్యత లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది. మృతుడిని బీహార్‌కు చెందిన అర్మాన్ (26)గా గుర్తించారు. చిత్తూరు జిల్లాకు చెందిన తులసిరెడ్డి, గజేంద్ర, బీహార్‌కు చెందిన మొహమ్మద్, అర్షాద్, తిరుపాలి, సోలో పాశ్వాన్, తమిళనాడుకు చెందిన ఎలుమైల్ భవనం శిథిలాల్లో చిక్కుకున్నారని భావిస్తున్నారు.

అన్నప్రసాద కేంద్రంలో అదనపు ఈవో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో టిటిడి అదనపు ఇఒ సి.హెచ్.వెంకయ్య చౌదరి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోజనం రుచి, నాణ్యత గురించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం భక్తులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ రాజేంద్ర, స్పెషల్ క్యాటరింగ్ అధికారి శాస్త్రి పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలించిన జెఇఒ

తిరుపతిలోని అలిపిరి బైపాస్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను టిటిడి జెఇఒ గౌతమి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. టిటిడి ప్రతిష్టాత్మకంగా శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆరు అంతస్తులతో 50 వేల ఎస్‌ఎఫ్‌టి విస్తీర్ణంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. 2025 మార్చి నాటికి పనులు పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జెఇఒ వెంట స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, సిఇ సత్యనారాయణ, పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, ఇఇలు కష్ణారెడ్డి, మల్లికార్జున ప్రసాద్ ఉన్నారు.

అంబర్‌పేట పరిసరాల్లో చిరుత!

ఏలూరు జిల్లా మండవల్లి పరిసర ప్రాంతాల్లో సంచలనం రేకెత్తిస్తున్న చిరుత పులి సంచారం పరిధి మంగళవారం మరింత పెరిగినట్లుగా అటవీ శాఖాధికారులు గుర్తించారు.

ఇ - వేలం నోటీసు

(వరద నీటితో పాడైన పేపర్ మరియు ఫ్యాక్స్) [illegible] 23.10.2024 నుండి 26.10.2024 [illegible] 9999057386 [illegible]

సాల్వర్ సెటిలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వేలం నిర్వహణ సేవలు)
[illegible] వెబ్‌సైట్: www.salvorsettlers.com నుండి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ఇ-వేలం ఫారంలు సమర్పించుటకు చివరి తేది : 28.10.2024, మ.12.30 గం. కు ముందు

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality

మంగళగిరి బ్రాంచ్, డి.నెం.ఎఫ్-427 & 428, 1వ అంతస్తు, అంకమాస్ ప్లాజా, తెనాలి రోడ్డు, మంగళగిరి-522503
CIN : L85110KA1987PLC008699.
ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com
ఫోన్: 7625079244, ల్యాండ్‌లైన్ నెం: 08645-234589

స్వాధీనత ప్రకటన
(రూల్ 8(1)) స్థిరాస్తి కొరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.43,64,716/- (అక్షరాల నలభై మూడు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీమతి గల్లవల్లి రాజ్యలక్ష్మీ, భర్త. లేటు శ్రీ గల్లవల్లి రామకృష్ణ** గార్లను కోరుతూ **తేది.02.08.2024 న డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.17.10.2024** న దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.43,64,716/- (అక్షరాల నలభై మూడు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ **కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు - ఎ : విజయవాడ రూరల్, గొల్లపూడి, ఆర్ఎస్ నెం.561లో, ప్లాటు నెం.28 భాగం మరియు ప్లాటు నెం.29లో ఉన్న విస్తీర్ణం 300 చ॥గ॥లలో 27 చ॥గ॥లు అవిభాజ్యమైన వాటా కలిగిన యావత్తు ఆస్తి నకు **హద్దులు : తూర్పు** : 33 అ॥ల వెడల్పు గల రోడ్, **పడమర** : ప్లాటు నెం.20, 21 భాగము, **ఉత్తరం** : ప్లాటు నెం.30, **దక్షిణం** : ప్లాటు నెం.28.
షెడ్యూలు -బి : షెడ్యూలు ఎ నందు చూపబడిన స్థలం లో ఉన్న "వై.ఎస్.ఆర్.హోమ్స్" నందు ప్లింత్ ఏరియా, కామన్ బాల్కని ఏరియా 1250 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు కలిగి, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.103 యావుత్తు ఆస్తినకు **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ప్లాటు నెం.102, **దక్షిణం** : ఓపెన్ టు స్కై.

తేది : 17.10.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మంగళగిరి కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

రాజమండ్రి మెయిన్ బ్రాంచ్ (0642) ఇన్నీస్‌పేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా-533101. ☎ 9440905136

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) M/s ఉజ్వల హార్వెస్టర్స్ కార్పొరేషన్, 4/343/6, గాదిరెడ్డి నగర్, లాలాచెరువు, రాజమండ్రి-533106. 2) **శ్రీ సూరపనేని సురేంద్ర బాబు (మేనేజింగ్ పార్టనర్/హామీదారు), తండ్రి: శ్రీ రాంబాబు,** 1-41, పెదపారుపూడి, కృష్ణా-521263. 3) **శ్రీమతి సూరపనేని వెంకట లక్ష్మి తార (పార్టనర్/హామీదారు), భర్త: సురేంద్ర బాబు,** డి.నెం.1-41, పెదపారుపూడి, కృష్ణా-521263. 4) **శ్రీమతి. సూరపునేని రాజ్య లక్ష్మి (పార్టనర్/హామీదారు),** 1-74/7/19, ఫేజ్-2, కావూరి హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 5) **శ్రీ సూరపనేని వెంకట రమణ బాబు (హామీదారు),** డి.నెం.1-74/7/19, వసంత ఎమరాల్డ్ గార్డెన్, మాదాపూర్, శేర్లింగంపల్లి, రంగారెడ్డి-500032.

డియర్ సర్/మేడమ్,

విషయం: SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కును ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ ప్రకటన

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్ధేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ **1) M/s ఉజ్వల హార్వెస్టర్స్ కార్పొరేషన్,** 4/343/6, గాదిరెడ్డి నగర్, లాలాచెరువు, రాజమండ్రి-533106. **2) శ్రీ సూరపనేని సురేంద్ర బాబు (మేనేజింగ్ పార్టనర్/హామీదారు), తండ్రి: శ్రీ రాంబాబు,** 1-41, పెదపారుపూడి, కృష్ణా-521263. **3) శ్రీమతి సూరపనేని వెంకట లక్ష్మి తార (పార్టనర్/హామీదారు), భర్త: సురేంద్ర బాబు,** డి.నెం.1-41, పెదపారుపూడి, కృష్ణా-521263. **4) శ్రీమతి. సూరపునేని రాజ్య లక్ష్మి (పార్టనర్/హామీదారు),** 1-74/7/19, ఫేజ్-2, కావూరి హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. **5) శ్రీ సూరపనేని వెంకట రమణ బాబు (హామీదారు),** డి.నెం.1-74/7/19, వసంత ఎమరాల్డ్ గార్డెన్, మాదాపూర్, శేర్లింగంపల్లి, రంగారెడ్డి-500032 వారిని బకాయి **రూ. 1,80,11,191.18/- (అక్షరాల ఒక కోటి ఎనభై లక్షల పదకొండు వేల నూట తొంభై ఒక్క రూపాయలు మరియు పద్దెనిమిది పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్, రాజమండ్రి మెయిన్ బ్రాంచ్** అధీకృత అధికారి **04-04-2024వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 04-07-2024** న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ఈనాడు** (తెలుగు) & **ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.09-07-2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **04-04-2024** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి **రూ. 1,80,11,191.18/- (అక్షరాల ఒక కోటి ఎనభై లక్షల పదకొండు వేల నూట తొంభై ఒక్క రూపాయలు మరియు పద్దెనిమిది పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 14-10-2024, ప్రదేశం: రాజమండ్రి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. శ్రీ దేసు గౌరి శంకరరావు,** తండ్రి : డి. సుబ్బారావు, డి.నెం.9-82-3/5, నాగోతివారి వీధి, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001. **శ్రీ దేసు గౌరి శంకరరావు,** తండ్రి : డి. సుబ్బారావు, డి.నెం.9-42-365, శ్రీనివాస మహల్ దగ్గర, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001, **ఆఫీస్ చిరునామా : శ్రీ దేసు గౌరి శంకరరావు,** తండ్రి : డి. సుబ్బారావు, O/o. ఆదినారాయణ కేటరింగ్, డి.నెం.6-18-24, బంకా కామరాజు వీధి, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001. **2. శ్రీమతి దేసు లక్ష్మి,** భర్త : డి. గౌరి శంకరరావు, డి.నెం.9-82-3/5, నాగోతివారి వీధి, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001. **శ్రీమతి దేసు లక్ష్మి,** భర్త: డి. గౌరి శంకరరావు, డి.నెం.9-42-365, శ్రీనివాస మహల్ దగ్గర, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001, **ఆఫీస్ చిరునామా : శ్రీమతి దేసు లక్ష్మి,** భర్త : డి. గౌరి శంకరరావు, O/o. ఆదినారాయణ కేటరింగ్, డి.నెం.6-18-24, బంకా కామరాజు వీధి, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001. **(అకౌంట్ నెం.019500NC00008501, 019500NC00008635, 019500990000409)** వారు **తేది.30-06-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,20,25,207.72 పై** (అక్షరాల ఒక కోటి ఇరవై లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల ఏడు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) + **తేది.01.07.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.02-07-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.17-10-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది. 30-06-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,20,25,207.72 పై** (అక్షరాల ఒక కోటి ఇరవై లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల ఏడు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) + **తేది.01.07.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీసు: స్టేషన్ రోడ్డు, గుంటూరు (019500)** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

సెక్యూరిటీల వివరములు

(సేల్ డీడ్ నెం.8472/2016, తేది.08.09.2016 మరియు ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.4130/2019, తేది.03.04.2019 ప్రకారం శ్రీ దేసు గౌరి శంకరరావు, తండ్రి : డి. సుబ్బారావు గారి పేరున గల ఆస్తి): విజయవాడ ఎస్ఆర్ఓ, విజయవాడ, కొత్తపేట, బ్లాక్ నెం.7, రెవెన్యూవార్డు నెం.1, మున్సిపల్ వార్డు నెం.9, శ్రీనివాస మహల్ దగ్గర, డోర్ నెం.9-42-36 వద్ద ప్రస్తుత అసెస్మెంట్ నెం.25335, పాత అసెస్మెంట్ నెం.2451, కొత్త టి.ఎస్.నెం.401, పాత టి.ఎస్.నెం.138 లోని 108 చ॥గ॥లు లేదా 90.30 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఏరియా అందు క్రింది, మొదటి మరియు రెండవఅంతస్తులతో కూడిన ఆర్‌సిసి నివాస భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** కెటి రోడ్డు పేరున గల మున్సిపల్ రోడ్డు - 31.0 అ॥లు, **పడమర:** కనమర్లపూడి సూర్య ప్రకాశరావు గారి ఆస్తి - 31.3 అ॥లు, **దక్షిణం** : 2.0 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి - 33.0 అ॥లు, **ఉత్తరం** : 3.4 అ॥ల వెడల్పు దారి - 29.6 అ॥లు.,

తేది : 17-10-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ పంజాబ్ నేషనల్ బ్యాంక్

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

OMKARA ASSETS RECONSTRUCTION PVT LTD.
సిఐఎన్ : యు67100టిజడ్2014పిటిసి020363
కార్పొరేట్ ఆఫీసు : కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కెల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరి చౌక్, దాదర్ (డబ్ల్యు), ముంబయి-400 028.
Email: karthi.govindasamy@omkaraarc.com | Tel.: 044-24323033
Authorised Officer M no.: +91 9344684194 / +91 9884062068

(అనుబంధం-4-ఎ)
(9(1)రూల్ 8(6)కు నియమాలను చూడండి)
(స్థిరాస్తి అమ్మకం కొరకు ఇవేలం కొరకు బహిరంగ ప్రకటన)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులు & తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, ఏదైతే, దానిని **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్)** యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినది. ఓంకార పిఎస్-33/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (అసైనర్ కంపెనీ) నుండి తేది : 30.03.2021 నాటి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ఆధారంగా, అసైనర్ కంపెనీ నుండి దిగువ సెక్యూరిటీస్‌తోపాటు, సెక్యూరిటీ స్వాధీనంతో బకాయిల రికవరీకు అసైనర్ లేదా కంపెనీ ఓఎఆర్‌పిఎల్ ప్రవేశించింది, **ఓఎఆర్‌పిఎల్** యొక్క అధీకృత అధికారిచే సెక్యూర్డ్ అసెట్స్‌ను భౌతికంగా స్వాధీనం చేసుకోబడనది మరియు సదరు రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు నుండి పూర్తి బకాయి మొత్తాలును రియలైజ్‌చేయుటకు పేర్కొన్న తేదీన సదరు అసెట్స్‌ను సెక్యూర్డ్ క్రెడిటర్‌గా **ఓఎఆర్‌పిఎల్** సదరు కాలంలో దిగువ చూపిన మొత్తాల రివకరీ కొరకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రుణగ్రహీతలు / హామీదారులు / తాకట్టుదారులు, సెక్యూరిటీస్, ఓనర్, బకాయి మొత్తాలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు తేది, స్వాధీనతా తేది, రిజర్వు ధర, ధరావత్తు (ఇఎండి), పరిశీలించు తేది & సమయం మరియు ఇతర వివరాలు దిగువ పేర్కొనుట జరిగింది.

రుణగ్రహీతలు / హామీదారులు / తాకట్టుదారుల పేరు : శ్రీ పఠాన్ అహ్మద్ ఖాన్ & పఠాన్ సుల్తానా

సెక్యూర్డ్ అసెట్ వివరాలు : శ్రీ పఠాన్ అహ్మద్ ఖాన్ తండ్రి శ్రీ పఠాన్ గఫ్ఫార్ ఖాన్‌కు చెందిన ఆస్తి, సేల్ డీడ్ పత్రం నం.611/2014 తేది: 27.01.2014 ఎస్ఆర్ఓ గుంటూరు ఆధారంగా : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, చిన్న బజార్, సయ్యద్ ఖాన్ స్ట్రీట్, పాత మున్సిపల్ వార్డు నం.8 మరియు కొత్త వార్డు నం.9, బ్లాక్ నం.3, టి.ఎస్.నం.338, విస్తీర్ణం 863చ.అ.లుతో మున్సిపల్ ఆస్తి డోర్ నం.18-4-2, 18-3-23/1, 18-2-23 ప్రస్తుత కొత్త డోర్ నం.లు 18-3-22/2, 18-3-22/ఎ, అసెస్మెంట్ నం.23626/1, 23626/ఎ మరియు ప్రస్తుత అసెస్మెంట్ నం.81320, 81323. ఆస్తికి **సరిహద్దులు: తూర్పు:** రహీం ఖాన్ & ఇతరులకు చెందిన ఆస్తి సరిహద్దులు 25.1అ.లు; **దక్షిణం:** మహ్మద్ పచ్చ సాహిబ్‌కు చెందిన ఆస్తి సరిహద్దు 4.11అ.లు; **పడమర:** మహ్మద్ ఇబ్రహీం సాహిబ్ & ఇతరులకు చెందిన ఆస్తి సరిహద్దు 4.6అ.లు; తిరిగి **దక్షిణం:** మహ్మద్ ఇబ్రహీం సాహిబ్ & ఇతరులకు చెందిన ఆస్తి సరిహద్దు 31.0 అ.లు; తిరిగి **పడమర:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ సరిహద్దు 19.6అ.లు; తికిగి **ఉత్తరం:** రహీం బేగ్ & ఇతరుల ఆస్తి సరిహద్దు 32.6అ.లు,; తిరిగి **పడమర:** రహీంబేగ్ & ఇతరుల సరిహద్దు 2.0అ.లు మరియు **ఉత్తరం:** అబ్దుల్ ఖాదర్ ఖాన్ సాహిబ్ & ఇతరుల సరిహద్దు 4.11అ.లు. ఈ సరిహద్దుల మధ్య అసోసియేటెడ్ టింబర్, రూఫింగ్, డోర్స్, డోర్ ఫ్రేములు, విండోస్, వాల్ క్యాబినెట్స్ & ఇతర గోడలు ఎలక్ట్రిసిటీ కంజ్యూమర్ కనెక్షన్ ఎస్‌సి నం.4004 డిపాజిట్ & మున్సిపల్ వాటర్ ట్యాప్ కనెక్షన్‌తోపాటు పై అంతస్తుల భవనము మరియు ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటితోసహా 82.2/9 చ.గ.లు లేదా 68.72చ.మీ.ల విస్తీర్ణపు ల్యాండ్.

ఆస్తి యజమాని	శ్రీ పఠాన్ అహ్మద్ ఖాన్
డిమాండ్ నోటీసు తేది	23 మార్చి 2018
భౌతిక స్వాధీనతా తేది	7 మే 2019
రిజర్వు ధర	రూ. 34,70,000/- (రూపాయలు ముప్పై-నాలుగు లక్షల డెబ్బై వేలు మాత్రమే)
ధరావత్తు	రూ. 3,47,000/- (రూపాయలు మూడు లక్షల నలభై ఏడు వేలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తాలు	రూ. 25,000/- (రూపాయలు ఇరువై ఐదు వేలు మాత్రమే)
ఆస్తి పరిశీలన తేది & సమయం	అధీకృత అధికారి, మొబైల్ నం.9344684194పై ముందస్తు అనుమతితో
21.10.2024 నాటికి బకాయి మొత్తాలు	రూ. 1,30,78,780/- (రూపాయలు ఒక కోటి ముప్పై లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల ఎనభై మాత్రమే)
ఖాతా వివరాలు	ఖాతా నం.: 344905001015, లబ్ధిదారు పేరు : ఓంకార పిఎస్33/2020-21 ట్రస్ట్, బ్యాంకు పేరు : ఐసిఐసిఐ బ్యాంక్, బ్రాంచి : బంద్ర (ఈస్ట్), ముంబయి, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : ఐసిఐసి0003449.
ఇ-వేలం తేది & సమమం	27 నవంబర్ 2024 బుధవారం మ॥ 1.00 గం.ల నుండి మ॥ 2.00గం.లు
బిడ్‌లో పాల్గొను లేఖ / కెవైసి పత్రం / ధరావత్తు రుజువు దాఖలుచేయుట కొరకు చివరి తేది & సమయం	25 నవంబర్ 2024 సోమవారం సా॥ 4:00 గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు & షరతుల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ (ఓఎఆర్‌పిఎల్) వెబ్‌సైట్ http://omkaraarc.com లో లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అనగా., https://www.bankeauctions.com లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) క్రింద అమ్మకం కొరకు చట్టబద్ధ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 8(6)మరియు 9(1) క్రింద పై రుణ ఖాతా యొక్క రుణగ్రహీత(లు)కు/తాకట్టుదారులకు 30 రోజుల ఈ నోటీసును తప్పనిసరి నోటీసుగా భావించగలరు మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాలు, తదుపరి వడ్డీ తో ఏ సమయమునైన అన్ని ఖర్చులు చార్జీలు మరియు వ్యయాలుతోపాటు ఇందు పై పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లించుట ద్వారా వారిచే అవసరమనుకొంటే అసెట్స్‌ను విడిపించుకోవలసిందిగా సలహా ఇస్తూ, తెలియజేయబడుచున్నది. చెల్లించుటలో డిఫాల్టి విషయంలో, ఆస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 8(5) క్రింద సిఫారసుచేసిన విధానంలో ఏదేని ద్వారా అధీకృతి అధికారి / సెక్యూర్డ్ క్రెడిటర్ అభిప్రాయం మేరకు విక్రయించబడుతుంది.

తేది : 23.10.2024
ప్రదేశం : చెన్నై
కార్తి గోవిందసామి, అధీకృత అధికారి, మొబైల్ నం. 9344684194,
ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(ఓంకార పిఎస్ 33/2020-21 ట్రస్ట్) యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తు)

AXIS BANK LIMITED

రీటైల్ లెండింగ్ మరియు చెల్లింపు గ్రూపు (లోకల్ ఆఫీస్/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (3)తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే, మీ అభ్యర్థన పై దిగువ పేర్కొన్న వ్యక్తి(లు) బ్యాంకు పేరున ఇంటరెస్ట్ చూపి దాని ద్వారా వివిధ ఆస్తుల పై ఆర్థిక సహాయం రూపేన సమయానుసారం వివిధ రుణ సదుపాయాలు మంజూరు పొందినారు. బ్యాంకు పేరునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ చూపి టైటిల్ డీడ్స్ డిపాజిట్ రూపంలో తాకట్టు పెట్టిన ఆస్తు(లు) వివరాలు క్రింద వివరించబడినవి. బ్యాంకు వారికి బాకీ మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సంబందిత ఖాతాలలో పేర్కొనబడిన డిమాండ్ నోటీసుల తేదీల ప్రకారం బ్యాంకుకు బాకీపడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపబడిన కాని తపాలా శాఖ చేత వెనుకకు పంపించబడినది, కావున ఈ నోటీసు జారీచేయబడుతుంది.

క్ర. సం.	దరఖాస్తుదారులు/సహ దరఖాస్తుదారులు/ హామీదారులు పేర్లు/ అకౌంట్ నం..	బకాయి మొత్తం రూ.లో	సమానంగా తనఖాని అందించే ఆస్తులు
2.	1. మెసెర్స్. శ్రీ సాయి శ్రీ కాటన్ ట్రేడర్స్, దీని ప్రొప్రైటర్. కల్లి రామచంద్రారెడ్డి ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.4/5/29/38/4/ఎ/1, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్డు, విద్యా నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. 2. శ్రీ కల్లి రామచంద్రారెడ్డి, తండ్రి. అంజి రెడ్డి, డో.నం.65-05-192, ఎమ్ఐజి-1/192, గుల్లలపాలెం, శ్రీహరిపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530011. 3. శ్రీమతి. కల్లి ఇందిరాదేవి, భర్త. కల్లి రామచంద్రారెడ్డి, డో.నం.11-945/23, మేరీస్ హాస్టల్ ఎదురు, 1వ లైన్ ఎక్స్‌టెన్షన్, విద్యా నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034. రుణ ఖాతా సంఖ్య: 915030026921826 & 920060048298646 డిమాండ్ నోటీసు తేదీ: 02-09-2024 ఎన్‌పిఎ తేదీ: 29-11-2020	31-07-2024 నాటికి రూ. 1,71,80,405.11/- (ఒక కోటీ డెబ్బై ఒక్క లక్షా ఎనభై వేల నాలుగు వందల ఐదు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) ఒప్పందం ముగిసిన తర్వాత చెల్లించాల్సిన మొత్తం (ఈ మొత్తంలో 01-08-2024 నుండి తదుపరి వడ్డీతో 31-07-2024 వరకు ఉన్న వడ్డీ ఛార్జీలు.	ఆస్తి-1 :గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, టౌన్ సర్వే నిర్వహించబడని (విద్యా నగర్, 1వ లైన్, ఎక్స్‌టెన్షన్ లొకాలిటీ) కొరిటెపాడు గ్రామం, డో.నం.54/బి2 కవర్ చేయబడిన పరిధి ఎ.లు. 1.97 సెంట్లు. మరియు అదే ఇంటి ప్లాట్లుగా విభజించబడిన అందులో ఒక ప్లాట్ ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తు రెసిడెన్షియల్ భవనం కవర్‌చేయబడిన పరిధి 253.7/9 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : చంటి పకీరా రెడ్డి ఆస్తి 67 అ.లు., దక్షిణం : ప్రసాద్ మరియు ఇతరుల ఆస్తి 34 అ.లు., పడమర : మదల సుబ్బారావు ఆస్తి 67 అ.లు., ఉత్తరం : మున్సిపల్ రోడ్డు 34 అ.లు. ఈ సరిహద్దుల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తు రెసిడెన్షియల్ భవనం కవర్ చేయబడిన పరిధి 253.7/9 చ.గ.లు. లేదా 212.11 చ.మీ.లు. తో దానిపై ఇప్పటికే ఉన్న నిర్మాణాలు. ఆస్తి-2 : గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు శివారు, రెడ్డిపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, గుంటూరు గ్రామం, డో.నం.261/బి, కవర్ చేయబడిన పరిధి ఎ.లు. 4.49 సెంట్లు. మరియు సైట్ బయట పరిధి ఎ.లు. 2.10 సెంట్లు. మరియు ఇంటి ప్లాట్లుగా విభజించబడినవి మరియు ఆ ప్లాట్ బేరింగ్ నం.3 ఖాళీ సైట్ కవర్ చేయబడిన పరిధి 235 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : 40 అ.లు. వెడల్పు రోడ్డు 33 అ.లు., దక్షిణం : ప్లాట్ బేరింగ్ నం.2- 64 అ.లు., పడమర : తియ్యగుర అంజిరెడ్డికి చెందిన స్థలం 67 అ.లు., ఉత్తరం : ఈడ రాజేశ్వరికి చెందిన ప్లాట్ బేరింగ్ నం.4- 64 అ.లు. ఈ సరిహద్దుల ఖాళీ సైట్ కవర్‌చేయబడిన పరిధి 235 చ.గ.లు. లేదా 196.46 చ.మీ.లు. మాత్రమే. ఆస్తి-3 : గుంటూరు జిల్లా, పెద్దకాకాని ఉపజిల్లా, అగర్తవరప్పాడు గ్రామ పంచాయతి ఏరియా, అగర్తవరప్పాడు గ్రామం, డో.నం.108/ఎ కవర్‌చేయబడిన పరిధి ఎ.లు. 3.04 సెంట్లు. మరియు బయట పరిధి ఎ.లు. 1.00 సెంట్లు. వి.జి.టి. ఉడా లే అవుట్ ప్రకారం బేరింగ్ ఎల్.పి.నం.5/2004 మరియు దీని బయట పరిధి 219 చ.గ.లు., బేరింగ్ ప్లాట్ నం.23 ఖాళీ సైట్. ఉన్న హద్దులు : తూర్పు : 40 అ.లు. వెడల్పు రోడ్డు- 67 అ.లు., దక్షిణం : విక్రేత ద్వారా షేక్ ముజీఫర్ కు అమ్మబడిన ప్లాట్ బేరింగ్ నం.22 -34 అ.లు., పడమర : ప్లాట్ బేరింగ్ నం.లు. 29 మరియు 30 -33 అ.లు., ఉత్తరం : ప్లాట్ బేరింగ్ నం.24- 59 అ.లు. ఈ సరిహద్దుల ఖాళీ సైట్ కవర్‌చేయబడిన పరిధి 219 చ.గ.లు. లేదా 183.11 చ.మీ.లు. మాత్రమే.
3.	1.మెసెర్స్. శ్రీ వెంకట సాయి కాటన్ ట్రేడర్స్, దీని ప్రొప్రైటర్. శ్రీ మదదుగు నరసింహారావు ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.25-18-79/1, సంపత్ నగర్, శివాలయం వీధి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. 2. శ్రీ మదదుగు నరసింహారావు, తండ్రి. మదదుగు సుబ్బారావు, డో.నం.25-18/79/1, సంపత్ నగర్, శివాలయం వీధి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. 3. శ్రీ మదదుగు వెంకట రత్తయ్య, తండ్రి. మదదుగు సుబ్బారావు, డో.నం.4-67, పాములపాడు, తాడికొండ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-530011. 4. శ్రీ మదదుగు బుచ్చిబాబు, తండ్రి. మదదుగు సుబ్బారావు, డో.నం.16-4-72/1ఎఫ్, 16-1-127 నుండి 16-3-53/1, పట గుంటూరు పార్ట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034. [illegible] లోన్ అకౌంట్ నం.: 914030008597330 & 920060046418765 డిమాండ్ నోటీసు తేది: 02.09.2024 ఎన్‌పిఎ తేది: 29-11-2020	31.07.2024 నాటికి రూ.3,86,90,315.02/- (మూడు కోట్ల ఎనభై ఆరు లక్షల తొంభై వేల మూడు వందల పదిహేను రూపాయల రెండు పైసలు మాత్రమే) ఒప్పందం ముగిసిన తర్వాత చెల్లించాల్సిన మొత్తం (ఈ మొత్తంలో 01-08-2024 నుండి తదుపరి వడ్డీతో 31-07-2024 వరకు ఉన్న వడ్డీ ఛార్జీలు.	ఆస్తి-1 : గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, సంపత్ నగర్, శివాలయం గుడి, వెనుక వైపు, మున్సిపల్ పాత వార్డు నం.16, కొత్త వార్డు నం.21, బ్లాక్ నం.11, టి.ఎస్.నం.668 సైట్ కవర్ చేయబడిన పరిధి ఎ.లు. 2.11326 చ.అ.లు. మరియు దీని బయట పరిధి 190 చ.గ.లు. తో ఆర్.సి.సి. రూఫ్ రెసిడెన్షియల్ భవనం. ఉన్న హద్దులు : తూర్పు : సాగి సాంబ మూర్తి మరియు పోలిశెట్టి హరిబాబు ఆస్తి-60 అ.లు., దక్షిణం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు -28.6 అ.లు., పడమర : చెన్నంశెట్టి సాంబయ్య మరియు ఇతరుల ఆస్తి- 60 అ.లు., ఉత్తరం : చెన్నంశెట్టి వెంకటేశ్వర్లు సైట్ -28.6 అ.లు. ఈ సరిహద్దుల పరిధి 190 చ.గ.లు. లేదా 158.85 చ.మీ.లు. ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనంతో ఇప్పటికే ఉన్న అన్నీ నిర్మాణాలు. ఆస్తి-2 : గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ పరిధి, టౌన్ సర్వే నిర్వహించబడని గుంటూరు గ్రామం, పాత డో.నం.1137, అరున్ సలం ప్రకారం సీలింగ్ సబ్ డివిజన్ డో.నం.1137/5, ఖాళీ సైట్ కవర్‌చేయబడిన [illegible]
5.	1. శ్రీమతి. శంకర్రావుల పద్మ ప్రియ [illegible] లోన్ అకౌంట్ నం.: PHR006900712404 డిమాండ్ నోటీసు తేది : 20.08.2024 ఎన్‌పిఎ తేది: 10.03.2016	13.08.2024 నాటికి రూ.56,46,941/- [illegible]	[illegible]
7.	1. శ్రీ దాసరి శ్రీరామ్, చంద్రరావు (రుణగ్రహీత/ మరణించారు) [illegible] లోన్ అకౌంట్ నం.: PPR006903258145 డిమాండ్ నోటీసు తేది: 29-08-2024 ఎన్‌పిఎ తేది: 10-09-2021	13-08-2024 నాటికి రూ.20,87,818/- [illegible]	[illegible]

పైన పేర్కొన్న వ్యక్తులు పైన పేర్కొన్న మొత్తాన్ని [illegible] SARFAESI [illegible]

తేది : 23.10.2024, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

పాలస్తీనాకు సంఘీభావంగా

బ్రస్సెల్స్‌లో భారీ ప్రదర్శన

- **గాజా, లెబనాన్‌ల్లో ఊచకోతలను ఆపాలని డిమాండ్**



బ్రస్సెల్స్ : గతేడాది కాలంగా బెల్జియంలో పాలస్తీనా సంఘీభావ ఉద్యమం గణనీయమైన రీతిలో ఊపందుకుంది. తక్షణమే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేలా చూడాలని, ఇజ్రాయిల్‌పై ఆర్థిక ఆంక్షలు విధించాలని దేశవ్యాప్తంగా కార్యకర్తలు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ఏడాదిగా సాగుతున్న ఈ ఉద్యమాలకు క్లైమాక్స్‌గా ఆదివారం దేశ రాజధాని బ్రస్సెల్స్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. దాదాపు 70వేల మంది బ్రస్సెల్స్ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. గాజాలో ఇజ్రాయిల్ నరమేధాన్ని ఆపేందుకు తక్షణమే కార్యాచరణకు దిగాలని వారు డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్‌తో బెల్జియం సంబంధాలు తెగదెంపులు చేసుకోవాలని కోరారు. "నిరాశా నిస్పృహలకు తావు లేదు, దృఢ నిశ్చయంతో ఈ పోరాటం కొనసాగుతుంది" అని గ్లోబలైజ్ సాలిడారిటీ సంస్థకు చెందిన జాస్పర్ తేజ్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు జరిగిన నిరసనల్లో ఈ ర్యాలీనే అతిపెద్దదని అంతర్జాతీయ ఆరోగ్య సంఘీభావ సంస్థ అయిన వివా సాలూడ్‌కి చెందిన మాటిల్డ్ డే కూమన్ వ్యాఖ్యానించారు. గాజాలో ఏం జరుగుతోందో, లెబనాన్‌లో ఎలా వుందో ప్రజలు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకునేంతవరకు తమ పోరాటాన్ని విరమించేది లేదని వారు స్పష్టం చేశారు.

ఏడాది తర్వాత కూడా ఇంత పెద్ద ఎత్తున ప్రజా సమీకరణ చోటు చేసుకోవడంపై స్పందిస్తూ, గాజాలోని ఊచకోత పట్ల ప్రజలు ఎంతలా ఆందోళన చెందుతున్నారో తెలుస్తోందని పలువురు ప్రదర్శకులు పేర్కొన్నారు. గత అక్టోబరు నాటి సంఘటనలతో నిమిత్తం లేకుండా కార్యకర్తలు పాలస్తీనా ఉద్యమానికి బలమైన సంఘీభావం నిర్మించుకుంటూ వస్తున్నారు. అదే క్రమంగా బలమైన ప్రజా సమీకరణ శక్తిగా మారింది. బ్రస్సెల్స్‌లో ఇప్పటికే ఆరు సార్లు జాతీయ స్థాయిలో ప్రదర్శనలు జరిగాయి. బెల్జియం వర్కర్స్ పార్టీ (పిటిబి)తో సహా విస్తృత వర్గాల నుండి ప్రజలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాలస్తీనా ఆరోగ్య వ్యవస్థను విధ్వంసం చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా కోరుతున్నారు.

69ఏళ్లు వెనక్కి!

- పాలస్తీనాలో రెట్టింపైన దారిద్ర్యం
- 2.5 లక్షల ఆహార ట్రక్కులు నిలిపివేత
- గాజాలో 45మంది మృతి
- హిజ్బుల్లా ఆర్థిక మూలాలే లక్ష్యంగా దాడులు

సిరియాలోని డమాస్కస్‌లో ఇజ్రాయిల్ బాంబుదాడిలో ధ్వంసమైన వాహనాలను పరిశీలిస్తున్న సిరియా సైనికులు

గాజా/ బీరుట్ : పాలస్తీనా భూభాగంలో ఈ ఏడాది దారిద్ర్యం రేటు రెట్టింపై 74.3 శాతానికి చేరిందని ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) పేర్కొంది. మానవ వికాసానికి సంబంధించిన కీలక అంశాలను సమీక్షించే మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)ని విడుదల చేశారు. దీని ప్రకారం 69 ఏళ్లలో సాధించిన ప్రగతి అంతా ఒక్కసారిగా తుడిచిపెట్టుకుపోయిందని, 1955నాటి పరిస్థితికి పడిపోయిందని యుఎన్‌డిపి అంచనా వేసింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో పరిస్థితి 16ఏళ్లకు పూర్వం ఎలా వుండేదో అలానే వుందని పేర్కొంది. గాజాలోకి మానవతా సాయం రాకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటోందని అక్కడి ప్రభుత్వ మీడియా కార్యాలయం పేర్కొంది. ఏడాది క్రితం దాడులు ఆరంభమైన తర్వాత ఇప్పటివరకు దాదాపు రెండున్నర లక్షల సహాయ ట్రక్కులను నిలిపివేసిందని పేర్కొంది. ఆకలితో అలమటించి చనిపోవాలన్నదే ఇజ్రాయిల్ వ్యూహంగా వుందని, అందుకే ఆహారం, పాలు, ఇతర పోషక పదార్థాలను లోపలకు రాకుండా అడ్డుకుంటోందని విమర్శించింది. దాడులు ప్రారంభం కాకముందు గాజాలోకి ప్రతి రోజూ దాదాపు 500 ట్రక్కుల సహాయం వచ్చేది. తక్షణమే గాజాలోకి మానవతా సాయం అందేలా చూడాలని యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ చీఫ్ ఫిలిప్ లాజారిన్ కోరారు. మంగళవారం ఉదయం నుండి జరిగిన దాడుల్లో 45మంది మరణించారని, వీరిలో 37మంది ఉత్తర గాజాలో మరణించారని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. దీంతో గత 48గంటల్లో గాజాలో మరణించిన వారి సంఖ్య 115కి చేరగా, 487మంది గాయపడ్డారని పేర్కొన్నాయి. మరోవైపు బీరుట్‌లోని రఫిక్ హరిరి యూనివర్శిటీ ఆస్పత్రికి సమీపంలో ఇజ్రాయిల్ జరిపిన దాడిలో 13మంది మరణించారు. మరో 57మంది గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. బీరుట్‌లో అల్ సహెల్ ఆస్పత్రి కింద నిర్మించిన రహస్య బంకర్‌లో హిజ్బుల్లా లక్షలాది డాలర్ల నగదు, పెద్ద మొత్తంలో బంగారం నిల్వ చేసిందని ఇజ్రాయిల్ మిలటరీ వెల్లడించింది. తక్షణమే ఆ బంకర్‌పై దాడి చేసే ఆలోచన లేదని పేర్కొంది.

హిజ్బుల్లా ఆర్థిక మూలాలపై దాడులు

హిజ్బుల్లా ఆర్థిక వనరులే లక్ష్యంగా దాడులను ఉధృతం చేస్తున్నట్లు ఆర్మీ ప్రకటించింది. హిజ్బుల్లా ఆర్థిక విభాగమైన అల్ ఖర్ద్ అల్ హసన్‌కి చెందిన 30 స్థావరాలపై ఆదివారం రాత్రి, సోమవారం దాడులు జరిపినట్లు ఇజ్రాయిల్ చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ హెర్జి హలెవి తెలిపారు. ఇంకా ఈ దాడులు కొనసాగుతాయని చెప్పారు.

హిజ్బుల్లా ఆర్థిక విభాగ చీఫ్‌ను చంపేశాం

హిజ్బుల్లా గ్రూపు ఆర్థిక వ్యవహారాల కమాండర్‌ను సిరియాలో మట్టుబెట్టినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ ప్రకటించింది. కమాండర్ పేరును వెల్లడించలేదు. హిజ్బుల్లా యూనిట్ 4400 కొత్త కమాండర్ అయిన ఆ వ్యక్తి ఇరాన్ చమురు అమ్మకాల ద్వారా వచ్చిన నిధులను హిజ్బుల్లాకు బదిలీ చేసే వ్యవహారాలు చూస్తారని ఆర్మీ ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి ఒక ప్రకటనలో తెలిపారు.

పట్టాలు తప్పిన శాలిమార్ ఎక్స్‌ప్రెస్.. నాగ్‌పూర్ సమీపంలో ఘటన..

నాగ్‌పూర్ : : శాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు (18029) తృటిలో పెనుప్రమాదం తప్పింది. రైలులోని రెండు బోగీలు పట్టాలు తప్పాయి. లోకో పైలట్ అప్రమత్తమై రైలును వెంటనే నిలిపేయడంతో పెనుముప్పు తప్పినట్లయ్యింది. మంగళవారం జరిగిన ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ గాయాలు కాలేదు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగర సమీపంలోగల కాలమ్నా రైల్వేస్టేషన్‌కు కొద్ది దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు పట్టాలు తప్పడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించాల్సిన కొన్ని రైళ్లను నిలిపేశారు. మరికొన్ని రైళ్లను దారి మళ్లించారు. ప్రస్తుతం పట్టాలు తప్పిన బోగీలను సరిచేసి మళ్లీ ట్రాక్ ఎక్కించే పనులు కొనసాగుతున్నాయి.

సమాచారం ఇవ్వకుండానే అరెస్టు

- **విద్యాసాగర్ వాదన**

ప్రజాశక్తి-అమరావతి

సినీనటి కాదంబరి జత్వానీ ఫిర్యాదు ఆధారంగా వ్యాపారవేత్త కె విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు పోలీసులు చెప్పలేదని సీనియర్ అడ్వకేట్ ఎస్ నిరంజన్‌రెడ్డి వాదించారు. ఎందుకు అరెస్టు చేసిందీ కూడా చెప్పలేదన్నారు. కనుక విద్యాసాగర్ అరెస్ట్, రిమాండ్ చట్ట వ్యతిరేకమని వాదించారు. ఈ వాదనలను పోలీసుల తరపున ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్ వ్యతిరేకించారు. డెహ్రాడూన్ నుంచి విజయవాడకు తీసుకొచ్చాక కోర్టులో ట్రాన్సిట్ ఉత్తర్వులపై విద్యాసాగర్ సంతకం చేశారన్నారు. కింది కోర్టు తనను రిమాండ్‌కు తరలించాలన్న ఉత్తర్వులను విద్యాసాగర్ సవాల్ చేసిన పిటిషన్‌పై విచారణను బుధవారం కొనసాగిస్తామని జస్టిస్ బివిఎల్‌ఎన్ చక్రవర్తి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అలాగే తన ఫిర్యాదు మేరకు జత్వానీపై పోలీసులు కేసు నమోదు తర్వాత ఆమె నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను, వాటిలోని డేటాను భద్రపరచాలంటూ విద్యాసాగర్ వేసిన కేసులో హైకోర్టు గత ఉత్తర్వులను మంగళవారం మరోసారి పొడిగించింది. తదుపరి విచారణ నవంబరు 4న జరుగుతుందని, అప్పటి వరకు ఆ ఉత్తర్వులను పొడిగించాలని జస్టిస్ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

పేకాడేందుకు అనుమతినివ్వాలా?

- **పిటిషనర్ క్లబ్‌లపై హైకోర్టు ఆగ్రహం**

ప్రజాశక్తి-అమరావతి

క్లబ్‌లో 13 ముక్కల పేకాట ఆడుకునేందుకు అనుమతి కోరిన ఒక క్లబ్ యాజమాన్యంపై హైకోర్టు ఆగ్రహించింది. తమ క్లబ్బుల్లో 13 కార్డుల రమ్మీ ఆడుతుంటే పోలీసులు జోక్యం చేసుకోకుండా ఉత్తర్వులు కోరడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు వారాలపాటు పేకాట ఆడుకుంటే వచ్చే నష్టమేమీ లేదని చెప్పడంపై అసహనాన్ని వ్యక్తం చేసింది. పేకాట ఆడకపోతే మిన్ను విరిగి మీద పడదని వ్యాఖ్యానించింది. కనీసం రెండు వారాలపాటు పేకాట ఆగినా పలు కుటుంబాలు సంతోషంగా ఉంటాయంది. పిటిషనర్ క్లబ్ కోరినట్లుగా అనుమతిస్తే పేకాటను కోర్టులే ప్రోత్సహిస్తున్నాయనే అభిప్రాయానికి ప్రజలు వస్తారని వ్యాఖ్యానించింది. పిటిషనర్ క్లబ్‌లో పేకాట వివరాలు అందజేయాలని పోలీసులను ఆదేశించిన హైకోర్టు విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి మంగళవారం ఆదేశాలిచ్చారు. తమ క్లబ్‌లో రమ్మీ ఆడుతుంటే పోలీసులు అడ్డుకుంటున్నారంటూ గుంటూరులోని ఎల్‌విఆర్ క్లబ్, ఏలూరులోని కాస్మోపాలిటన్ క్లబ్ వేసిన పిటిషన్ల విచారణ సందర్భంగా హైకోర్టు పైవిధంగా పిటిషనర్లను నిలదీసింది. వాస్తవాలు తెలుసుకోకుండా ఏవిధమైన మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వబోమని తేల్చి చెప్పింది.

ఆస్ట్రేలియా పర్యటనకు ఇండియా-ఎ జట్టు

ముంబయి: ఈనెలాఖరున ఇండియా-ఎ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరి వెళ్లనుంది. ఈ పర్యటనలో భాగంగా రెండు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లను ఆస్ట్రేలియాతో ఆడనుంది. ఈ రెండు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు మకాయ్, మెల్‌బోర్న్ వేదికలుగా జరగనున్నాయి. అలాగే పెర్త్ వేదికగా ఇంట్రా స్క్వాడ్-ఇండియా సీనియర్ జట్ల మధ్య మరో మ్యాచ్ జరగనుంది. ఈ పర్యటన షెడ్యూల్‌ను ఇరుదేశాల క్రికెట్‌బోర్డులు మంగళవారం అధికారికంగా ధృవీకరించాయి. ఇక 15మంది ఆటగాళ్లతో కూడిన జట్టును బిసిసిఐ ప్రకటించింది. ఆ బృందానికి రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. వైస్ కెప్టెన్‌గా అభిమన్యు ఈశ్వరన్, వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు.

జట్టు: గైక్వాడ్(కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్(వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, నితీశ్ కుమార్, పడిక్కల్, రికీ బుయ్, బాబా ఇంద్రజిత్, ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), అభిషేక్ పోరెల్, ముఖేశ్ కుమార్, ఖలీల్ అహ్మద్, యశ్ దయాల్, నవదీప్ సైనీ, మానవ్ సుతార్, తనుష్ కోటియన్.

షెడ్యూల్...
అక్టోబర్ 31-నవంబర్ 3 : తొలి ఫస్ట్‌క్లాస్ మ్యాచ్ (మకాయ్)
నవంబర్ 7 - 10 : రెండో ఫస్ట్‌క్లాస్ మ్యాచ్ (మెల్‌బోర్న్)
నవంబర్ 15 - 17 : ఇంట్రా స్క్వాడ్ - ఇండియా(సీనియర్) పెర్త్.

HDFC BANK We understand your world
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిక్కిల్ రోడ్, విజయవాడ-520010.

భౌతిక స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువబడే అనుబంధం-4 ప్రకారం)
ఏదైతే, క్రింది సంతకందారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా మొత్తాలను చెల్లించవలసిందిగా దిగువ పేర్కొన్న కస్టమర్లను కోరబడినది.
వివరాలు దిగువ ఇవ్వబడినవి:

కస్టర్ పేరు	13(2) నోటీసు తేది	నోటీసు మొత్తాలు
విక్రం ట్రేడర్స్ ఎస్. & ఇతరులు	24/07/19	Rs.1,77,83,548.78/-
రాజేంద్ర స్పైస్ ప్రొడక్ట్స్ & ఇతరులు	24/07/19	Rs.1,33,33,235.17/-

స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, అంకిరెడ్డి పాలెం (గ్రా), లాల్‌పురం పంచాయతి (1799.7/9 చ.గ.ల విస్తీర్ణంలో డీడ్ నం.7760/2010కు షెడ్యూలులో మరింత వివరంగా వివరించబడినది. సరిహద్దులు: (ఆస్తి యజమాని-శ్రీ మహావీర్ కుమార్), సరిహద్దులు: తూర్పు: 89.9అ.ల వెడల్పు 30అ.ల రోడ్డు, , పడమర: 89.9అ.ల వెడల్పు శ్రీమతి ఉకిదేవి సైటు, ఉత్తరం: 181.6అ.ల వెడల్పు 30అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: తియ్యగుర రామి రెడ్డి & ఇతరుల సైటు వెడల్పు 181.6అ.లు. ఈ సరిహద్దులన్నింటిలో అన్ని ఇతర వసతులతో 1799.7/9చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి రూఫ్ సింగిల్ స్టోర్డ్ గోడౌన్.

రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని 17 అక్టోబర్ 2024న భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.
సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

తేది: 17.10.202,
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి,
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండరు నోటీసు
నెం.8(3)/టి.ఓ/2024-25, తేది : 19.10.2024
2024-25 సం॥నకు రహదారుల అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం 3 పనులకు అంచనా విలువ: రూ.75.00 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు తేది:25.10.2024, సా.3గం. నుండి. ఇతర వివరాలను www.eprocurement.gov.in లో పొందవచ్చును. ఫోన్.08672-252500.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
(ర.భ) శాఖ, మచిలీపట్నం
DIPRNo.14323/CL/ADVT/1/1/2021-22

వార్తాపత్రికలలో ప్రచురణ కోసం ప్రకటన
భారత ప్రభుత్వం
మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ
నోటీసు
న్యూఢిల్లీలోని నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (NCPCR)లో చైర్‌పర్సన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
2. అర్హత ప్రమాణాలు, వయస్సు, జీతం మరియు అలవెన్సులు మొదలైన ఇతర వివరాలను మహిళలు & శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ https://wcd.gov.in లో చూడవచ్చు. చైర్‌పర్సన్ పదవికి దరఖాస్తు చేసుకోవడానికి మరియు ఆ పదవికి నియామకం కోసం అర్హత ప్రమాణాలను పూర్తి చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తులు, వార్తాపత్రికలలో ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 28 రోజులలోపు ncpcrvacancies.wcd. gov.in వద్ద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
3. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పనిచేసే ఏదైనా ఇతర సంస్థ కింద పనిచేస్తున్న వ్యక్తులు తమ దరఖాస్తులను సరైన మార్గంలో పంపాలి.
(టి. సాంగ్జాలియన్)
భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ
CBC-46101/11/0005/2425

వార్తాపత్రికలలో ప్రచురణ కోసం ప్రకటన
భారత ప్రభుత్వం మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ
నోటీసు
నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (NCPCR), న్యూఢిల్లీలో ప్రస్తుతం ఉన్న నాలుగు ఖాళీల్లో సభ్యులను క్రింది రంగాలలోని భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి:
i. పిల్లల విద్య
ii. బాల్య న్యాయం/విస్మరించబడిన లేదా అట్టడుగున ఉన్న పిల్లలు/వైకల్యాలున్న పిల్లల సంరక్షణ
iii. బాల కార్మికులు లేదా బాధలో ఉన్న పిల్లల నిర్మూలన
iv. పిల్లల మనస్తత్వశాస్త్రం లేదా సామాజిక శాస్త్రం
2. అర్హత ప్రమాణాలు, వయస్సు, జీతం మరియు ఇతర అలవెన్సులు మొదలైనవి మరియు ఇతర వివరాలను మహిళలు & శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ https://wcd.gov.inలో చూడవచ్చు. సభ్యులు, పోస్ట్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి ఆసక్తి ఉన్న వ్యక్తులు మరియు పోస్ట్‌కు నియామకం కోసం అర్హత ప్రమాణాలను పూర్తి చేయడానికి, వార్తాపత్రికలలో ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 28 రోజులలోపు ncpcrvacancies.wcd.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
3. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చే ఏదైనా ఇతర సంస్థ కింద పనిచేస్తున్న వ్యక్తులు తమ దరఖాస్తులను సరైన మార్గంలో పంపాలి.
టి. సాంగ్జాలియన్
భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ
CBC-46101/11/0007/2425

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ nido HOME FINANCE
(గతంలో ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది)
నమోదిత కార్యాలయం: టవర్ 3, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ మాల్, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400 070.
రీజినల్ కార్యాలయం: 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నం.2, బేగంపేట, హైదరాబాద్-500016.

రూల్ 8(1) స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)
ఏదైతే, నిడో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది) యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని 23.10.2024న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. పిలువబడిన దుపాటి శ్రీకాంత్ (రుణగ్రహీత) మరియు దూపాటి అనూష (సహ రుణగ్రహీత) సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా పేర్కొన్న నోటీసులో చెల్లించడానికి ఉన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారుకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని తేది 20.09.2024న కేస్ నం. సిఆర్ఎల్. ఎం.పి.నం.1141/2024 గౌరవనీయులైన చీఫ్ జ్యుడిషియల్ మాజిస్ట్రేట్, విజయవాడ పాస్ చేయబడి కోర్టు కమీషనర్‌గా నియమించబడిన కె.రవి కుమార్ ద్వారా క్రింద వివరించిన ఆస్తిని 21 అక్టోబరు, 2024న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుటకు నిడో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది) కు రూ.14,95,362.48/- (పద్నాలు లక్షల తొంభై ఐదు వేల మూడు వందల అరవై రెండు రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ చెల్లించి జరుపవలెను.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

ఆస్తి షెడ్యూల్
విజయవాడ-520010, లబ్బీపేట, బ్లాక్ 4, ఎన్‌టిఎస్ నం.80, కొత్త మున్సిపల్ వార్డు నం.27, మూల్యాంకనం నం.216188, బేరింగ్ గ్రౌండ్ ఫ్లోర్ జి 2 మొత్తం ఆ భాగం మరియు పార్సిల్ డో.నం.40-1-145/1 తో విస్తీర్ణం 35 చ.గ.లు. హద్దులు : ఉత్తరం : నందిగాం సమాధానం ఆస్తి, దక్షిణం : దూపాటి అబ్రహాం ఆస్తి, తూర్పు : 6.0 అ.లు. వెడల్పు బజారు, పడమర : నందిగాం విల్లియం ఆస్తి.

ప్రదేశం: విజయవాడ
తేది: 21.10.2024
సం/- అధీకృత అధికారి
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
(గతంలో ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)

మైక్రోసాఫ్ట్‌లోకి త్వరలో ఎఐ వర్కర్లు

వాషింగ్టన్ : గ్లోబల్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ త్వరలో ఎఐ వర్కర్లను నియమించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. మైక్రోసాఫ్ట్ హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చే నెల నుండి ఎఐ ఏజెంట్లు, వర్చువల్ వర్కర్లను నియమించుకోనున్నట్లు మీడియా పేర్కొంది. సంస్థ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడానికి ఎఐ సహాయక వర్చువల్ కార్మికులను తీసుకోనున్నారు. వీరికి మొదటి దశలో కస్టమర్ ప్రశ్నలను పరిష్కరించడం, సేల్స్ లీడ్ ఐడెంటిఫికేషన్, సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్, కస్టమర్ సర్వీస్ వంటి టాస్క్‌లు ఇవ్వనున్నారు. మైక్రోసాఫ్ట్ కొత్తగా ప్రవేశపెట్టిన కో పైలట్ స్టూడియోతో, కంపెనీలు తమ స్వంతఎఐ ఏజెంట్లను నియమించుకోవచ్చు.

భౌతికంగా స్వాధీనతా ప్రకటన
ICICI Bank
బ్రాంచి ఆఫీసు : ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడు, 4/10, మైత్రీ టవరు, బొమ్మనుహల్లి హొసూరు మెయిను రోడ్డు, బెంగళూరు - 560 068.
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండు నోటీసులు జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
ఆ విధంగా రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారు ఇందు దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర సం.	రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నంబరు	ఆస్తి వివరణ / భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది / డిమాండ్ నోటీసులోని మొత్తాలు (రూ.)	బ్రాంచి పేరు
1.	షేక్ వలి మస్తాన్ / షేక్ సత్తార్ బేబి / LBGTR00005132424	(లోన్ డాక్యుమెంట్ / ఆస్తి పత్రం ప్రకారం) తెనాలి మున్సిపాలిటీ, గుంటూరు-522 201 వద్ద వార్డు నం.11, బ్లాక్ నం.7, టి.ఎస్.నం. 658/11, 658/8లో డోర్ నం. 5-20-38తో కవరైన 83.61 చ.మీ.ల విస్తీర్ణంతో ఆస్తి. ఉత్తరం : సూరె జ్ఞాన ప్రకాశ్ ఆస్తి సరిహద్దు 22-0, దక్షిణం : మున్సిపల్ బజార్ సరిహద్దు 22-00, తూర్పు : తంగిరాల దేవయ్య ఆస్తి సరిహద్దు 40-00అ.లు, పడమర : పిడపర్తి ముసలయ్య & పిడపర్తి అన్నమ్మ ఆస్తి సరిహద్దు 41-10-0 / భౌతిక స్వాధీనతా తేది : 17.10.2024.	04/09/2023 Rs. 18,28,763.00/-	గుంటూరు

పై పేర్కొన్న రుణగ్రహీతలు / హామీదారు, ఇందుమూలంగా మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా ఇందుమూలంగా, 30 రోజుల ప్రకటన ఇవ్వబడుచున్నది, లేనిచో తాకట్టుపెట్టిన ఆస్తులను సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 & 9 క్రింది నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 30 రోజులు ముగిసిన తరువాత విక్రయించబడుతుంది.
తేది : అక్టోబర్ 23, 2024, ప్రదేశం : గుంటూరు
విధేయుడు, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

JM FINANCIAL HOME LOANS
జెఎమ్ ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 3వ అంతస్తు, సాషిష్ ఐటి పార్క్, ప్లాట్ నం. 68ఇ, ఆఫ్ దత్తా పడ రోడ్డు, టాటా స్టీల్ ఎదురు, బోరివలి (ఈ), ముంబై-400 066
స్వాధీనత నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (అనుబంధం 4) యొక్క రూల్ 8(1) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద.
ఏదైతే, దిగువసంతకందారుడు జెఎమ్ ఫైనాన్స్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (ఇక మీదట జెఎమ్ఎఫ్‌హెచ్‌ఎల్ఎల్ గా సూచించబడింది) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు ఇక్కడ దిగువ పేర్కొన్న నోటీసు రిసీప్ట్ తేది నుండి 60 రోజులలోపు చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద నా అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ దిగువ వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనదని ప్రత్యేకంగా రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ జెఎమ్ఎఫ్‌హెచ్‌ఎల్ఎల్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును.

క్ర సం.	రుణగ్రహీత/సహ రుణ గ్రహీతలు/హామీదారులు మరియు లోన్ అకౌంట్ నం.	సెక్యూర్డ్ అసెట్స్ (స్థిరాస్తి) వివరణ	1. స్వాధీనత తేది 2. డిమాండ్ నోటీసు తేది 3. నాటికి బకాయి మొత్తం రూ.లో
1.	1. శ్రీమతి ఉప్పుటల నాగలక్ష్మి మరియు 2. శ్రీ ఉప్పుటల నాగేశ్వరరావు ఎల్ఎఎన్ - HVIJ22000022192 మరియు LVIJ23000048488	అంశం నం.1 : ఎన్.టి.ఆర్. జిల్లా (కొత్త), కృష్ణాజిల్లా (పాత), విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, గుణదల సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ ఏరియా, విజయవాడ టౌన్, జాగీరు మాచవరం వద్ద ఉన్న మూల్యాంకనం నం.1073098468, డో.నం.32-26-56, మున్సిపల్ వార్డు నం.23, బ్లాక్ నం.23, రెవెన్యూ వార్డు నం.16, సర్వే బీడు బ్లాక్ నం.14, ఎన్‌టిఎస్ నం.4 లో సైట్ అవిభక్త మరియు పేర్కొనబడని స్థలం ఆస్తి కొలత 36.4 చ.గ.లు. బయట 728.0 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : కె.సాంబశివరావు ఆస్తి, దక్షిణం : సిహెచ్.వెంకటేశ్వరరావు ఆస్తి, పడమర : హుస్సేన్ వీధి అలియాస్ మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : ఏలూరు రోడ్డు. అంశం నం.2 : పై అంశం నం.1 నుండి శ్రీ సాయి బాలాజీ టవర్స్ పేరుతో ఉన్న అపార్టుమెంట్, 2వ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2 ఉన్న ప్లింత్ ఏరియా 500.0 చ.అ.లు., 100.0 చ.అ.లు. కామన్ ఏరియా, 100.0 చ.అ.లు. పార్కింగ్ ఏరియా తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు, ఉన్న హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-3, ఉత్తరం : లిఫ్ట్ మరియు కామన్ కారిడార్.	1. 19-10-2024 2. 08-08-2024 3. 05-08-2024 నాటికి బకాయి రూ. 29,23,362/- (ఇరవై తొమ్మిది లక్షల ఇరవై మూడు వేల మూడు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే)

తేది : 23.10.2024
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
జెఎమ్ ఫైనాన్షియల్ హోమ్ లోన్స్, తరపున

Utkarsh Small Finance Bank
Aapki Ummeed Ka Khaata
(A Scheduled Commercial Bank)
జోనల్ కార్యాలయం : 7-1-24/2/సి, ధన్సి సురభి కాంప్లెక్స్, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట, హైదరాబాద్-500016.
నమోదిత కార్యాలయం : ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఎయిర్‌పోర్టు రోడ్డు), సెహ్మల్‌పూర్, కాజి సరై, హర్హువా, వారణాసి, యూపి-221 105.
బహిరంగ ప్రకటన
క్రింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క ప్రిన్సిపల్ మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ బహిరంగ ప్రకటన ద్వారా రుణగ్రహీతలకు తెలియజేయడమైంది.

క్ర సం	శాఖ పేరు	ఎకౌంట్ పేరు	రుణగ్రహీతలు/హామీదారుల పేరు (ఆస్తి యజమాని)	ఎన్.పి.ఎ.తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం
1	హైదరాబాద్	1542140000 006605	శ్రీమతి. మల్లారపు కృష్ణ ప్రియ, భర్త. మల్లారపు వెంకటపతిరాజు (రుణగ్రహీత మరియు తనఖాదారులు), శ్రీ. మల్లారపు వెంకటపతిరాజు, తండ్రి. ఏడుకొండులు (సహ రుణగ్రహీత)	03/09/2024	₹ 9,54,947.39/-

ఆస్తుల వివరణ : ప్లాట్ నం.48, డో.నం.5-30 వద్ద, సర్వే డో.నం.357/1 విస్తీర్ణం ఎ.లు. 2-26 సెంట్లు. మరియు సర్వే డో.నం.359/5 విస్తీర్ణం ఎ.లు. 6.13 సెంట్లు. మొత్తం విస్తీర్ణం ఎ.లు. 8-49 సెంట్లు. ఈ స్థలం సైట్ విస్తీర్ణం : 2285 చ.గ.లు. కర్లపాలెం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, నరసరావుపేట రిజి.జిల్లా, బాపట్ల ఉపజిల్లా, గుంటూరు జిల్లా, ఆస్తి హద్దులు : తూర్పు : 33 అ.లు. వెడల్పు రోడ్డు సరిహద్దు, పడమర : ఇతరుల సైట్ సరిహద్దు, ఉత్తరం : ప్లాట్ నం.47 సైట్ సరిహద్దు, దక్షిణం : ప్లాట్ నం.49 సైట్ సరిహద్దు.
పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించమని సెక్షన్ 13(2) క్రింద నోటీసును జారీ చేయడమైనది. విఫలమైతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంట్రస్ట్ యాక్ట్-2002 యొక్క నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద జారీ తేది నుండి 60 రోజులలోపు చెల్లించకపోతే నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేది:23.10.2024
ప్రదేశం:హైదరాబాద్
సం/-
(అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

UNITY Small Finance Bank
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సంటక్రుజ్ (ఈ) ముంబయి-400 098.
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడండి.
ఏదైతే, క్రింది సంతకందారు యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తులను క్రింది సంతకందారు స్వాధీనపరుచుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులను మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఇందు దిగువ వివరించిన ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు ఇందు దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలపై రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నంబరు	తాకట్టుపెట్టిన ఆస్తుల/సెక్యూర్డ్ అసెట్స్ వివరణ	డిమాండ్ నోటీసు తేది& బకాయి మొత్తాలు
1. సుబ్బారావు డైరీ ఫారం, 2. ఉసురుపాటి సుబ్బారావు, 3. తాటపుడి ఈస్తర్ రాణి. రుణ ఖాతా నంబరు: USFBVJWLOAN000005007986 స్వాధీనతా తేది: 22.10.2024 లాంఛనప్రాయ స్వాధీనం	గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్-డిస్ట్రిక్ట్, పొన్నూరు మండలం, భ్రమండ్‌కోడూరు గ్రామపంచాయతి, భామనకొండూరు గ్రామంలో ఎక.0.39సెంట్లకుగాను 266.2చ.గ.ల సైటుతో ఆర్‌సిసి బిల్డింగ్ డోర్ నం.3-2తో స్థిరాస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: (తాకట్టు పత్రం ప్రకారం): తూర్పు: ఎగ్జిక్యూటంట్స్ మిగతా సైటు, దక్షిణం: కాట్రగడ్డ వెంకట కృష్ణ ఛౌధరికు చెందిన ఆస్తి, పడమర: ఎగ్జిక్యూటంట్ మిగతా సైటు, ఉత్తరం: వుసిరిపాటి ఇజ్రాయిలుకు చెందిన ఆస్తి. ఈ సరిహద్దుల్లో విస్తీర్ణం 266.2చ.గ.లు లేదా 222.57చ.మీ.ల సైటు, ఆర్‌సిసి భవనముతోసహా ప్లింత్ ఏరియా: 654అ.లు.	డిమాండ్ నోటీసు తేది: 18.07.2024, మొత్తాలు: 16.07.2024 నాటికి రూ.25,15,803.76 పై.లు (రూపాయలు ఇరువై ఐదు లక్షల పదిహేను వేల ఎనిమిది వందల మూడు మరియు డెబ్బై ఆరు పైసలు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ& ఇతర చార్జీలు.
1. శ్రీ శ్రీనివాస ముల్లా హాస్పిటల్, 2. యరగొర్ల రాజేశ్వరి, 3. యరగొర్ల శ్రీదేవి, రుణ ఖాతా నంబర్లు: USFBHYDLOAN000005014114 స్వాధీనతా తేది: 21.10.2024, లాంఛనప్రాయ స్వాధీనం.	కృష్ణా జిల్లా, నందిగామ సబ్-డిస్ట్రిక్ట్, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయతి ఏరియా, నందిగామ గ్రామం వద్ద ఆర్.ఎస్.నం.661/2 మరియు 143 చ.గ.ల విస్తీర్ణపు సైటుతోపాటు ఆర్‌సిసి ఇంటి ప్లాట్ ఏరియా 200చ.అ.లు దానిలో డోర్ నం.11-68/బి & అసెస్మెంట్ నం. 1145005285తో, నేతాజి నగర్, నందిగామ వద్దగల స్థిరాస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: (తాకట్టు పత్రం ప్రకారం) సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నాలగర్ల నాగేశ్వర రావు ఆస్తి, తూర్పు: పాముల నరసింహా రావు ఆస్తి, పడమర: యారగర్ల నరసింహా రావు ఆస్తి. పై పరిహద్దుల్లో 145-2చ.గ.లు లేదా 121.40చ.మీ.ల సైటుతోపాటు ఏసిసి షీట్ ఇల్లు.	డిమాండ్ నోటీసు తేది: 18.07.2024, మొత్తాలు: 16.07.2024 నాటికి రూ.42,52,651.72 పై.లు (రూపాయలు నలభై రెండు లక్షల యాభై రెండు వేల ఆరు వందల యాభై ఒకటి మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ& ఇతర చార్జీలు.
1. కోటేశ్వర రావు డైరీ ఫారం, 2. కోటేశ్వర రావు ఏదుల్లపల్లి, 3. ఎదురుపల్లి కామేశ్వరి, రుణ ఖాతా నంబర్లు: USFBVJWLOAN000005007903 స్వాధీనతా తేది: 22.10.2024, లాంఛనప్రాయ స్వాధీనం	పల్నాడు జిల్లా, నరసారావుపేట రీజియన్, జిల్లా, క్రోసూర్ సబ్-డిస్ట్రిక్ట్, అచ్చంపేట్ మండలం, పెదపాలెం పంచాయతి, పెదపాలెం గ్రామం గ్రామకంఠం, డోర్ నం.102-2, అసెస్మెంట్ నం. 1007, విస్తీర్ణం 96.8చ.గ.లు సైటుతోపాటు డోర్ నం.6-7గల ఆర్‌సిసి భవనముతోసహా. సరిహద్దులు: (తాకట్టుపెట్టిన పత్రం ప్రకారం) తూర్పు: ఎదురుపల్లి సామ్రాజ్యం ఆస్తి; పడమర: పంచాయతి బాజారు, ఉత్తరం: బయ్యారపు శ్రీను ఆస్తి; దక్షిణం: ఎదురుపల్లి పెద్ద వెంకటేశ్వర్లు ఆస్తి; ఈ సరిహద్దుల్లో 96.8చ.గ.లు లేదా 81.31చ.మీ.ల విస్తీర్ణపు సైటుతో 600చ.అ.ల ఆర్‌సిసి భవనము.	డిమాండ్ నోటీసు తేది: 20.06.2024, మొత్తాలు: 10.06.2024 నాటికి రూ.10,46,547/-లు (రూపాయలు పది లక్షల నలభై ఆరు వేల ఐదు వందల నలభై ఏడు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ& ఇతర చార్జీలు.

తేది: 23.10.2024
ప్రదేశం: ఆం. ప్ర.
సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

మహారాష్ట్రలో బిజెపికి షాక్

- పవార్ గూటికి చేరిన నవీ ముంబయి నేత

ముంబయి : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల వేళ బిజెపికి ఎదురు దెబ్బ తగిలింది. బిజెపి నవీ ముంబయి జిల్లా అధ్యక్షుడు సందీప్ నాయక్ మంగళవారం పార్టీకి రాజీనామా చేసి శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిలో చేరారు. బేలాపూర్ శాసనసభ స్థానం నుండి పోటీ చేసేందుకు సందీప్‌కు బిజెపి టిక్కెట్ నిరాకరించింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మందా మాత్రేనే మళ్లీ బరిలో దింపింది. దీంతో ఆగ్రహించిన సందీప్ పార్టీ ఫిరాయించారు. ఆయన బేలాపూర్ స్థానం నుంచే పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. నవీ ముంబయి ప్రాంతంలో సందీప్ కుటుంబానికి మంచి పట్టుంది. సందీప్ తండ్రి గణేష్ నాయక్‌కు నవీ ముంబయిలోని ఐరోలీ స్థానాన్ని బిజెపి కేటాయించింది. సందీప్‌ను బుజ్జగించి పార్టీలో కొనసాగేలా చేసేందుకు బిజెపి నాయకత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

21 మందితో కాంగ్రెస్ తొలి జాబితా

రాంచీ : జార్ఖండ్ శాసనసభకు పోటీ చేసే 21 మంది అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. 18 మంది సిట్టింగ్ శాసనసభ్యులకు మళ్లీ టిక్కెట్లు కేటాయించింది. మండు, హజారీబాగ్, జమ్‌షెడ్‌పూర్ తూర్పు స్థానాలలో మాత్రం అభ్యర్థులను మార్చింది. ఆర్థిక మంత్రి రామేశ్వర్ ఒరాన్ లోహర్‌దగా ఎస్‌టి స్థానం నుండి పోటీ చేస్తారు. ఆయన గతంలో పిసిసి అధ్యక్షుడుగా వ్యవహరించారు. సీనియర్ నేత అజయ్ కుమార్ జమ్‌షెడ్‌పూర్ తూర్పు నుండి బరిలో నిలుస్తారు. గతంలో ఆయన జమ్‌షెడ్‌పూర్ ఎంపీగా పనిచేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పలువురు సీనియర్ నేతలు అభ్యర్థుల జాబితాపై చర్చించారు. జార్ఖండ్‌లో రెండు దశలుగా శాసనసభ ఎన్నికలు జరుగుతాయి. వచ్చే నెల 13, 20 తేదీలలో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు.

సచిన్ వజేకు బెయిల్

ముంబయి : అవినీతి కేసులో డిస్మిస్ అయిన పోలీసు అధికారి సచిన్ వజేకు బాంబే హైకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మహారాష్ట్ర మాజీ హోం మంత్రి అనిల్ దేశ్‌ముఖ్ కూడా ఉన్నారు. జస్టిస్ ఎన్.జె.జమాదార్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ బెయిల్ మంజూరు చేస్తూ, ప్రత్యేక సిబిఐ కోర్టు ఇందుకోసం షరతులను రూపొందించవచ్చని పేర్కొంది. అయితే జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) నమోదు చేసిన ఆంటిలియా బాంబు బెదిరింపు కేసులో వజే జ్యుడీషియల్ కస్టడీలో వుండడంతో బెయిల్ మంజూరైనా ఆయన జైల్లోనే కొనసాగాల్సి వస్తోంది. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారానని, అందువల్ల తనను బెయిల్‌పై విడుదల చేయాలని వజే కోర్టును అభ్యర్థించారు. అప్రూవర్‌గా మారిన తర్వాత కూడా జైల్లో వుంచితే ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లే కాగలదని వజే తరపు న్యాయవాది ఆబద్ పోండా పేర్కొన్నారు. అవినీతి కేసులో ఇప్పటివరకు వజే సాక్ష్యమివ్వలేదంటూ సిబిఐ ఆయన బెయిల్‌ను వ్యతిరేకించింది.

ఉక్రెయిన్‌లో శాంతి నెలకొనాలి

- అవసరమైతే సాయానికి సిద్ధం
- ప్రధాని మోడీ
- కజన్‌లో పుతిన్‌తో భేటీ



కజన్ (రష్యా) : ఉక్రెయిన్‌లో శాంతిని కోరుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. అవసరమైతే రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు అన్ని రకాలుగా అవసరమైన సాయమందించడానికి భారత్ సంసిద్ధంగా వుందని ఆయన తెలిపారు. 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు కజన్‌కు వచ్చిన మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మంగళవారం భేటీ అయ్యారు. తమ మధ్య దృఢమైన స్నేహబంధం వుందని పేర్కొన్నారు. పుతిన్‌తో అర్థవంతమైన, అద్భుతమైన సమావేశాన్ని జరిపినట్లు మోడీ తెలిపారు. భారత్, రష్యా సంబంధాలకు లోతైన మూలాలున్నాయన్నారు. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చలు జరిగినట్లు మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. బ్రిక్స్ సదస్సుకు భారత్ చాలా ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రిక్స్ దేశాల అధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక సమావేశాలు జరిపే అవకాశం వుందని, పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరపడం కోసం ఎదురుచూస్తున్నానని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు రష్యాకు బయలుదేరడానికి ముందుగా మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

పుతిన్, జిన్‌పింగ్ భేటీ

బ్రిక్స్ సదస్సుకు విచ్చేసిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమయ్యారు. గత శతాబ్ద కాలంలో ఎన్నడూ చూడని మార్పులను నేటి ప్రపంచం చూస్తోందని, అంతర్జాతీయంగా పరిస్థితులు కల్లోలంగా వున్నాయని, ఒకదానికొకటి ముడిపడి వున్నాయని జిన్‌పింగ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య బలమైన సంబంధాలున్నాయని ప్రశంసించారు. ఇరు దేశాలు సమగ్ర వ్యూహాత్మక సమన్వయాన్ని, భద్రతాత్మక సహకారాన్ని విస్తరించుకుంటున్నాయన్నారు. జిన్‌పింగ్‌ను తన ప్రియమిత్రుడుగా పుతిన్ అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న సహకారం ప్రపంచ స్థిరీకరణకు దోహదపడుతోందన్నారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా కూడా పుతిన్‌తో భేటీ అయ్యారు. రష్యాను విలువైన మిత్రపక్షంగా భావిస్తున్నామని చెప్పారు. వర్ణవివక్షతపై పోరాట కాలం నుండి నేటి వరకు ఇరు దేశాల మధ్య స్నేహ బంధం అలాగే కొనసాగుతోందన్నారు.

బ్రిక్స్ దేశాలతో సన్నిహిత సహకారం
పిఎంఒ ప్రకటన

ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. బ్రిక్స్ దేశాలతో సన్నిహిత సహకారానికి భారత్ నిబద్ధతతో వుందని పేర్కొంది. వాతావరణ మార్పులు, ఆర్థిక సహకారం, సమర్థవంతమైన రీతిలో సరఫరా గొలుసులను నిర్మించుకోవడం వంటి పలు కీలకమైన అంతర్జాతీయ అంశాలను పరిష్కరించడంలో బ్రిక్స్ పాత్రపై చర్చించనున్నారు. గతేడాది కొత్త సభ్యులను చేర్చుకోవడం వల్ల బ్రిక్స్ సమర్థత మరింత పెరిగిందని పిఎంఒ పేర్కొంది. భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మోడీ ఈ పర్యటన ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. న్యాయమైన అంతర్జాతీయ అభివృద్ధి, భద్రతకు బహుళపక్షవాదాన్ని బలోపేతం చేయడం ఈ ఏడాది సదస్సు ముఖ్య ఉద్దేశ్యంగా వుందని విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది.

జార్ఖండ్ బిజెపికి 'పరివార్' సెగ

- టిక్కెట్ల కేటాయింపుపై అసమ్మతి
- పలువురి రాజీనామా

హేమంత్ సోరెన్ సమక్షంలో జెఎంఎంలో చేరిన బిజెపి నాయకులు

రాంచీ : వారసత్వ రాజకీయాలకు తాను వ్యతిరేకమంటూ గొప్పలు చెప్పుకునే బిజెపికి జార్ఖండ్‌లో 'పరివార్' (బంధుప్రీతి) సెగ తగులుతోంది. పార్టీ టిక్కెట్ల కేటాయింపులో నేతల బంధువులకు పెద్దపీట వేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముగ్గురు మాజీ ముఖ్యమంత్రుల కుటుంబ సభ్యులకు టిక్కెట్లు దక్కడంపై పలువురు నేతలు మండిపడుతున్నారు. ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి, లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వారికి బిజెపి టిక్కెట్లు ఇవ్వడం వారికి రుచించడం లేదు. దీంతో ఇప్పటికే కొందరు నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పేశారు.

ఫిరాయింపుదారులకు పెద్దపీట

జెఎంఎం వ్యవస్థాపకుడు శిబు సోరెన్ కోడలు సీతా సోరెన్ లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు. జంతారా లోక్‌సభ స్థానం నుండి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. మాజీ ముఖ్యమంత్రి మధుకోడా భార్య గీతా కోడా, సమీర్ ఒరాన్ లోక్‌సభ ఎన్నికలలో ఓటమి చవిచూసినా వారికి శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంపయ్ సోరెన్ సన్నిహితుడైన లోబిన్ హేమ్‌బ్రమ్ జెఎంఎంకు రాజీనామా చేసి బిజెపిలో చేరితే ఆయనకు కూడా టిక్కెట్ దక్కింది. ఎన్‌సిపి మాజీ నాయకుడు కమలేష్ సింగ్, కాంగ్రెస్ మాజీ నేతలు మంజు దేవి, సన్నీ టొప్పో కూడా బిజెపి టిక్కెట్లు పొందారు.

రాజీనామాల పర్వం

ఈ పరిణామాలపై బిజెపిలో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం చెలరేగుతున్నాయి. 2014 శాసనసభ ఎన్నికలలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఓడించిన బిజెపి నాయకుడు లోయిస్ మరాండీ పార్టీకి రాజీనామా చేసి జెఎంఎంలో చేరారు. చంపయ్ సోరెన్, ఆయన కుమారుడు... వీరిద్దరికీ ఎందుకు టిక్కెట్లు ఇచ్చారని పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు సందీప్ వర్మ ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆయన సూచన ప్రాయంగా చెప్పారు. బిజెపికే చెందిన లక్ష్మణ్ తుడు, బస్కో బెస్రా, గణేష్ మహాలీ, కునాల్ సారంగి వంటి నాయకులు పార్టీని వీడి జెఎంఎం తీర్థం పుచ్చుకున్నారు.

విశ్వాస పునరుద్ధరణ ముఖ్యం

- భారత్, చైనా సంబంధాలపై ఆర్మీ చీఫ్ ద్వివేది

న్యూఢిల్లీ : విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి, పరస్పరం తిరిగి హామీలివ్వడానికి భారత్, చైనా ప్రయత్నిస్తున్నాయని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఒకసారి ఆ చర్యలు తీసుకున్న తర్వాత ఇక బలగాల ఉపసంహరణ, ఉద్రిక్తతల నివారణ, వాస్తవాధీన రేఖ వద్ద సాధారణ నిర్వహణ చర్యలు వంటి వాటిని కొనసాగించాలని చెప్పారు. తూర్పు లడఖ్‌లో గస్తీ, బలగాల ఉపసంహరణపై భారత్, చైనాలు ఒప్పందానికి వచ్చాయని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించిన ఒక రోజు తర్వాత ఈ ప్రకటన వెలువడింది. "విశ్వాసం జరిగినట్లైతే, విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి మేం ప్రయత్నిస్తున్నాం. పరస్పరం ఒకరినొకరు చూసుకుని, ఒకరిని ఒకరు నమ్మేలా చేయగలిగినప్పుడే విశ్వాసాన్ని పునరుద్ధరించుకోగలుగుతాం. ఇరుపక్షాలు కూడా పరస్పరం హామీలిచ్చుకోవాల్సి వుంటుంది. మనకు సంబంధించినంతవరకు 2020 ఏప్రిల్‌కు ముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని భావిస్తున్నా మన్నారు. ఆ తర్వాత బలగాల ఉపసంహరణ, ఉద్రిక్తతల నివారణ, వాస్తవాధీన రేఖ వద్ద సాధారణ నిర్వహణ చర్యలు కొనసాగుతాయన్నారు. అవన్నీ వరుస దశల్లో చేపడతామన్నారు.

వక్ఫ్ బిల్లుపై జెపిసి సమావేశంలో వాగ్వాదం

- గ్లాస్ పగలగొట్టిన టిఎంసి సభ్యులు కల్యాణ్ బెనర్జీ
- బొటనవేలు, చూపుడు వేలుకు గాయం
- ఒకరోజు సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

టిఎంసి సభ్యులు కల్యాణ్ బెనర్జీ

వక్ఫ్ బిల్లుపై మంగళవారం నాడు జరిగిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) సమావేశంలో వాగ్వాదం చోటుచేసుకుంది. టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ అనుచిత ప్రవర్తనకు పాల్పడటంతో కమిటీ నుంచి ఒకరోజు పాటు ఆయనను సస్పెండ్ చేశారు. వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై బిజెపి నేత జగదాంబిక పాల్ అధ్యక్షతన పార్లమెంట్ అనెక్స్ బిల్డింగ్‌లో మంగళవారం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) సమావేశమైంది. ఒడిశా-కటక్‌కు చెందిన జస్టిస్ ఇన్ రియాలిటీ, పంచశాఖ ప్రచార్ ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సలహాలు స్వీకరించేందుకు కమిటీ ఈ సమావేశం ఏర్పాటు చేసింది. పలువురు రిటైర్డు న్యాయమూర్తులు, న్యాయవాదులు తమ అభిప్రాయాలు చెబుతుండగా, బిల్లుకు సంబంధించి మీరు ఏం చెప్పదలచుకున్నారని టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు నిలదీశారు. అయితే, కల్యాణ్ బెనర్జీ అభ్యర్థనను జెపిసి ఛైర్‌పర్సన్, బిజెపి లోక్‌సభ ఎంపి జగదాంబిక పాల్ తిరస్కరించారు. ఆయన మాత్రం తనను మాట్లాడేందుకు అనుమతించాలని పట్టుబట్టారు. దీనిపై బిజెపి నేత అభిజిత్ గంగోపాధ్యాయ అభ్యంతరం వ్యక్తం చేశారు. బెనర్జీ పదే పదే మాట్లాడాలని డిమాండ్ చేయడంపై బిజెపికి చెందిన అభిజిత్ గంగోపాధ్యాయ ప్రశ్నించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. గంగోపాధ్యాయ, బెనర్జీ ఇద్దరూ ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకున్నారు. దీంతో బెనర్జీ కోపంతో అక్కడున్న గ్లాస్ వాటర్ బాటిల్‌ను పగులగొట్టి విసిరేశారు. దీంతో ఆయన బొటనవేలు, చూపుడు వేలుకు గాయమైంది. టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీని ప్రథమ చికిత్స కోసం ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసి, ఆప్ నేత సంజయ్ సింగ్‌లను బయటకు తీసుకొచ్చారు. దీంతో సమావేశం కాసేపు వాయిదా పడింది.

కల్యాణ్ బెనర్జీని సస్పెండ్ చేయాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ప్రతిపాదన పెట్టగా, తొమ్మిది మంది సభ్యులు ప్రతిపాదనకు అనుకూలంగా ఓటు వేయగా, ఎనిమిది మంది ప్రతిపాదనను వ్యతిరేకించారు. గంగోపాధ్యాయతో సహా కొంతమంది బిజెపి ఎంపిలు బెనర్జీని జెపిసి నుంచి పూర్తిగా సస్పెండ్ చేయాలని కోరినట్లు తెలిసింది. కానీ ఒక్కరోజే సస్పెండ్ చేశారు. సమావేశంలో పగిలిన అద్దాన్ని విసిరే ప్రయత్నంలో తన చేతిని కోసుకుందని బెనర్జీ పేర్కొనగా, ఛైర్‌పర్సన్ వైపు గాజు గ్లాస్‌ను విసిరినట్లు బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే వక్ఫ్ సవరణ బిల్లును అధికార పార్టీ తీసుకొచ్చినట్లు ఆయన ఆరోపించారు. ముస్లిం వర్గాన్ని ఆ బిల్లుతో టార్గెట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ సమయంలో బిజెపి నేతలు ఆ బిల్లును సమర్థించారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ విషయంలో సంస్కరణలు అవసరం అన్నారు. డిజిటలైజేషన్, ఆడిటింగ్, లీగల్ ఫ్రేమ్‌వర్క్ అవసరం ఉంటుందని బిజెపి సభ్యులు వాదించారు. వక్ఫ్ బిల్లు సవరణపై ఇప్పటి వరకు జెపిసి కేవలం ఢిల్లీలోనే 15 సమావేశాలు నిర్వహించింది. మరో ఐదు సమావేశాలను ఇతర నగరాల్లో ఏర్పాటు చేసింది.

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి ప్రణాళిక లీక్‌పై బైడెన్ ఆందోళన'

వాషింగ్టన్ : ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ రూపొందించిన ప్రణాళిక ముందే బయటకు పొక్కడం పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రహస్య పత్రాలు లీక్ కావడం పై ఆయన ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించారు. వైట్ హౌస్ జాతీయ భద్రతా ప్రతినిధి జాన్ కిర్బీ సోమవారం నాడిక్కడ మాట్లాడుతూ, రహస్య పత్రాలు లీక్ అయ్యాయా లేక హ్యాక్ చేయబడిందా అనేది దర్యాప్తులో తేలుతుందన్నారు. అత్యంత రహస్యంగా పరిగణించే పత్రాలు మొదటిసారి శుక్రవారం ఆన్‌లైన్‌లో టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌లో దర్శనమిచ్చాయి.

HDFC BANK
We understand your world

రిజిష్టర్డ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబాయి-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, # 50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

డిమాండ్ నోటీసు

HDFC/DFSO/13(2)/18-06/1 తేది. 18.06.2024

టు,
1) మెస్సర్స్ శ్రీ వెంకట రమణ మెడికల్ ఏజెన్సీస్ (ఋణగ్రహీత), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ వి. వెంకట సుబ్బారెడ్డి, డి.నెం. 1/24, లేతపల్లి గ్రామం, కమలాపురం, కడప-516289, ఆంధ్రప్రదేశ్.
2) శ్రీమతి వేమిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి (ప్రొప్రయిటర్), డి.నెం. 15/16, లేతపల్లి గ్రామం, కమలాపురం, కడప, ఆం.ప్ర-516289.
3) మెస్సర్స్ ఎక్సెల్ ఇంప్లాంట్స్ (గ్రూప్ ఫర్మ్), డి.నెం. 4-119, 2వ అంతస్తు, హై స్కూల్ రోడ్డు, రామవరప్పాడు, విజయవాడ-521108.
4) శ్రీ వేమిరెడ్డి రాజా రమేష్ రెడ్డి (పార్ట్‌నర్), ఫ్లాట్ నెం. 401, రాజ్ రెసిడెన్సీ, రాజుల బజార్, రామవరప్పాడు, విజయవాడ, ఆం.ప్ర. -521108.
శ్రీ/శ్రీమతి,

విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ - 2002 (సర్ఫేసి యాక్ట్ - 2002) ప్రకారం జారీ చేయబడిన నోటీసు

మీ కోరిక ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్** వారు క్యాష్ క్రెడిట్ ఋణ సౌకర్యం కల్పించినారని మీకు తెలియును. దిగువ తెలిపిన సదరు ఋణం కొరకు వివిధ పత్రములను సెక్యూరిటీ క్రింద బకాయి చెల్లించుట కొరకు మీరు అమలు చేసినారు. నెం.1 గా ఉన్న మీ పేరున బ్యాంకు వారు మంజూరు చేసిన సదరు ఋణ వివరములు దిగువ తెలుపబడినవి.

వ.నెం.	సౌకర్యం యొక్క స్వభావం	పరిధి (లక్షల్లో)	తేది. 31.05.2024 నాటికి బకాయి మొత్తం
1)	Cash Credit (A/c No.50200034311322)	180.00	రూ. 1,86,92,697.95
2)	EEG-WC Term Loan - GECL (A/c No.8178406)	23.06	రూ. 6,70,890.90
	మొత్తం	203.06	రూ. 1,93,63,588.85

ఈ పై ఋణసౌకర్యము పొందుటకు, మీరు అనేక భద్రత పత్రములను, హామీతో కూడిన దస్తావేజులను, ఇతర భద్రతా పత్రములను మరియు నిల్వల తాకట్టు, పుస్తక జమలు మరియు భద్రతా ఆసక్తితో కూడిన ఈ క్రింది షెడ్యూలులో వివరముగా చెప్పిన సమాన నిష్పత్తితో ఆస్తులను తనఖా ఉంచినారు.

మీచే పొందబడిన ఋణసౌకర్యము ఖాతా సక్రమముగా నిర్వహించబడక మీలో నెం.1 వారు ఋణమొత్తము మరియు వడ్డీ సకాలములో చెల్లింపక, విఫలమైనారు. కనుక మీ ఋణఖాతా **తేది. 05.01.2024 న** ఆర్‌బిఐ వారి నిబంధనల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించటమైనది.

కనుక బ్యాంక్ వారు బకాయి మొత్తములను తిరిగి పొందుటకై ఋణగ్రహీతగా మీలో నెం.1 చిరునామాదారుడు, ఇందులో ప్రొప్రయిటర్ 2, గ్రూప్ ఫర్మ్ 3 మరియు హామీదారులు 4, ప్రొప్రయిటర్ మరియు తనఖాదారు 2 అందరూ కలిసిగాని, లేక విడివిడిగా కాని **తేది. 31.05.2024** నాటికి (చెల్లించవలసిన) బకాయి మొత్తములను పూర్తిగా **రూ. 1,93,63,588.85 పై (అక్షరాల ఒక కోటి తొంభై మూడు లక్షల అరవై మూడు వేల ఐదు వందల ఎనభై ఎనిమిది రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీతో కలిపి చెల్లించవలసిందిగా కోరటమైనది.

సర్ఫేసి చట్టం 2002 నందలి నిబంధనల ద్వారా ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్స్ 2002 ద్వారా ఈ దిగువ సంతకందారుడు బ్యాంకు వారిచే అధీకృత అధికారిగా నియమించబడినారు.

సదరు చట్టం సెక్షన్ 13(2) ద్వారా సంక్రమించిన అధికారములతో మీరు అందరు కలిసిగాని లేక విడివిడిగా కాని బ్యాంక్ వారికి చెల్లించవలసిన ఋణ మొత్తములను **తేది. 31.05.2024 నాటికి రూ. 1,93,63,588.85 పై (అక్షరాల ఒక కోటి తొంభై మూడు లక్షల అరవై మూడు వేల ఐదు వందల ఎనభై ఎనిమిది రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)** చెల్లించవలసిన మరియు భవిష్యవడ్డీ, కాస్ట్స్ మరియు అన్ని ఇతర ఖర్చులు, ఈ ప్రకటన అందిన 60 రోజులలోగా చెల్లించవలెను. అట్లు చెల్లించని ఎడల, సదరు చట్టం సెక్షన్ 13(4) ప్రకారం ఈ దిగువ తెల్పిన ఆస్తుల పై తదుపరి చర్యలు తీసికొనగలరు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకం / లీజు లేదా ఇతర విధములుగానూ నోటీసులోని తనఖాలో ఉన్న సెక్యూర్డు ఆస్తులను గాని అందలి భాగములు గాని ఏవిధముగానూ బ్యాంకు వారి వ్రాత పూర్వక అనుమతి లేనిదే బదిలీ చేయరాదు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(6) ప్రకారం బ్యాంకు వారికి సంక్రమించిన అధికారములతో ఈ సెక్యూర్డ్ ఎసెట్స్‌పై పూర్తి హక్కులు, బదిలీ హక్కులతో సహా కలిగి ఉన్నది. బ్యాంకు వారిచే జరుపబడే అన్ని బదిలీలు, చర్యలు ఆస్తి యజమానిచే చేయబడినవిగా భావించవలెను. ఇందుమూలముగా మీరు ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా అన్ని ఋణ మొత్తములను మరియు అట్టి వసూలు కొరకు అగు అన్ని ఖర్చులు, కాస్ట్స్ మరియు ఛార్జీలు పూర్తిగా చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు పై చట్టము ప్రకారము తదుపరి చర్యలు తీసుకొనగలరు. అయిననూ బ్యాంకు వారి పూర్తి బకాయి మొత్తములు వసూలు కాని యెడల చట్ట ప్రకారం మీపై మరియు హామీదారుల పై తగు చర్యలు తీసుకొనగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇతర చట్టబద్ధ / చర్యల ప్రకారం ఇతర చట్ట బద్ధంగా ప్రస్తుతం అమలులో ఉన్న నియమముల ప్రకారంగా అనుకూలమైన చర్యలు బ్యాంకు వారు తీసుకొనుటకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది. సదరు చట్టం ప్రకారం మీరు సదరు ఆదేశములకు విరుద్ధము / ఏదేని నిరోధము విరుద్ధంగా ప్రవర్తించుట నేరముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఆస్తుల వివరములు

షెడ్యూల్-ఎ : కడప-516003, చిన్న చౌక్, పకీర్‌పల్లి, ఫ్లాట్ నెం. 19, 20, 21 మరియు 22, డోర్ నెం. 4/308-1-15, 39/308-1-15, కార్పొరేషన్ వార్డు నెం. 39, వార్డు నెం. 4, సర్వే నెం. 836/4బి నందు "శివ ఎన్‌క్లేవ్" నందు 3వ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్. విస్తీర్ణం సర్వే నెం. 836/4బి నందు 793 చ॥గ॥లులోని 59.1 చ॥గ॥లు, ప్లింత్ ఏరియా 1525 చ॥అ॥లు, కామన్ ఏరియా 100 చ॥అ॥లుతో **శ్రీ వేమిరెడ్డి రాజా రమేష్ రెడ్డి గారి పేరున కలదు. (దస్తావేజు నెం. 7210/2018, తేది. 11.10.2018, ఎస్ఆర్ఓ కడప)** **దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం. 15,16,17,18, **దక్షిణం :** ఫ్లాట్ నెం. 23, 24, **తూర్పు :** ఇతరుల స్థలం, **పడమర :** రోడ్డు. **స్థలం ప్రకారం హద్దులు : ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఫ్లాట్ నెం. 302, **పడమర :** ఓపెన్ టు స్కై.

షెడ్యూల్-బి : ఆం.ప్ర-521108, ఎన్‌టిఆర్ జిల్లా (కృష్ణా జిల్లా), విజయవాడ, రామవరప్పాడు గ్రామం & గ్రామ పంచాయితీ, కరెన్సీ నగర్, ఫ్లాట్ నెం. 34, 35, ఎల్.పి. 337/80, లే-అవుట్ నెం. 10492/1980/డి, డోర్ నెం. 2-132 దగ్గర, ఆర్.ఎస్.నెం. 133/1 లోని "రాజ్ రెసిడెన్సీ" 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 502 నివాసయోగ్యమైన ఫ్లాట్. విస్తీర్ణం షెడ్యూల్ ఎ & బి లోని 1204 చ॥అ॥లు, (ప్లింత్ ఏరియా 963 చ॥అ॥లు + కామన్ ఏరియా 135 చ॥అ॥లు + కార్ పార్కింగ్ 106 చ॥అ॥లు, మొత్తం 1204 చ॥అ॥లు) **శ్రీ వేమిరెడ్డి రాజా రమేష్ రెడ్డి గారి** పేరున కలదు. **(దస్తావేజు నెం. 590/2018, తేది. 02.02.2018, ఎస్ఆర్ఓ గుణదల, విజయవాడ)** **ఎ-షెడ్యూల్ ప్రకారం హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 28, 29 - 106.6 అ॥లు, **దక్షిణం :** సింగరాచార్యులు గారి ఫ్లాట్ నెం. 33 - 75.0 అ॥లు, **పడమర :** 30 అ॥ల వెడల్పు పంచాయితీ రోడ్డు - 106.6 అ॥లు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 36 లోని విజయ సాయి ప్లాజా యొక్క ప్రహారీ గోడ - 75.0 అ॥లు. **బి-షెడ్యూల్ ప్రకారం హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

షెడ్యూల్-సి : ఆం.ప్ర-516002, కడప, హరిజనాడ మరియు చెర్లోపల్లి మెయిన్ రోడ్డు, పుట్లంపల్లి గ్రామం, శిల్పారామం యొక్క వెనుక వైపున, ఆరెంజ్ కంట్రీ టౌన్‌షిప్ దగ్గర, ఫ్లాట్ నెం. 12, కార్పొరేషన్ డోర్ నెం. 85-235, డోర్ నెం. 3-235 దగ్గర, డోర్ నెంలు. 133, 133-3, 133-3ఎ, 133-3బి, కార్పొరేషన్ వార్డు నెం. 85, పాత వార్డు నెం. 3 వద్ద గల నివాసయోగ్యమైన ఆస్తి. విస్తీర్ణం 169.44 చ॥గ॥లు లేదా 3.5 సెంట్లు **శ్రీ వేమిరెడ్డి రాజా రమేష్ రెడ్డి గారి పేరున కలదు. (దస్తావేజు నెం. 9803/2019, తేది. 13.12.2019, ఎస్.ఆర్.ఓ కడప).** **దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం. 11 ఖాళీ స్థలం, **దక్షిణం :** ఫ్లాట్ నెం. 13 ఖాళీ స్థలం, **తూర్పు :** 30' వెడల్పు లే-అవుట్ రోడ్డు, **పడమర :** ఇతరుల ఖాళీ స్థలం.
దస్తావేజు ప్రకారం స్థలంయొక్క విస్తీర్ణం 169.44 చ॥గ॥లు లేదా 3.5 సెంట్లు.

షెడ్యూల్-బి : పుస్తక ఋణములు & రావలసినవి మరియు నిల్వలు.

స్థలం : విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,**

భారత వృద్ధి 7 శాతమే : ఐఎంఎఫ్ అంచనా

వాషింగ్టన్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత వృద్ధి రేటు ఏడు శాతంగా ఉండొచ్చని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనా వేసింది. వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ వార్షిక సమావేశాలకు ముందు వాల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ (డబ్ల్యుఇఒ) రిపోర్ట్‌ను వెల్లడించింది. ఇందులో భారత్ ఈ ఏడాది వృద్ధి 7 శాతంగా.. వచ్చే 2025-26లో 6.5 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది. ప్రపంచ వృద్ధి రేటును 2024, 2025లోనూ 3.2 శాతంగా అంచనా వేసింది. 2023లో భారత్ 8.2 శాతం వృద్ధిని సాధించిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ ఏడాది అమెరికా ఆర్థిక వ్యవస్థ 2.8 శాతం, వచ్చే ఏడాది 2.2 శాతం పెరగొచ్చని పేర్కొంది.

మరో 10 ఇండిగో విమానాలకు బెదిరింపులు

న్యూఢిల్లీ : భారత్‌కు చెందిన విమానాలకు వరుస బాంబు బెదిరింపులు ప్రజల్లో ఆందోళన సృష్టిస్తున్నాయి. విమానయాన సంస్థలు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా... ఇవి ఆగడం లేదు. మంగళవారంతో మరో 10 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లుగా ఇండిగో ఎయిర్‌లైన్స్ అధికారులు వెల్లడించారు. దేశీయ సర్వీసులే కాకుండా జెడ్డా, ఇస్తాంబుల్, రియాద్ వంటి అంతర్జాతీయ సర్వీసులను లక్ష్యంగా చేసుకుని ఇవి వచ్చాయని పేర్కొన్నారు. ఈ వారంలో ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు మొత్తం వందకు పైగా హెచ్చరికలు వచ్చాయని తెలిపారు. 'జెడ్డా, ఇస్తాంబుల్, రియాద్ అంతర్జాతీయ మార్గాల్లో ప్రయాణించే విమానాలకు మంగళవారం బాంబు బెదిరింపులు రావడంతో మా సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. ప్రయాణికులను తరలించి.. తనిఖీలు నిర్వహిస్తున్నాం' అని ఇండిగో ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

డ్రోన్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

15 రోజుల్లో డ్రోన్ పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి వుంలున్‌మంగ్ వుల్నమ్, డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు స్మిత్ షా, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఐ అండ్ ఐ శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, డ్రోన్ కార్పొరేషన్ ఎండి కె.దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన డ్రోన్ షో: ఐదు గిన్నిస్ రికార్డులు

ఈ సదస్సు అనంతరం కృష్ణా నది తీరాన పున్నమి ఘాట్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన డ్రోన్ షో ఆహుతులను అకట్టుకుంది. 5,500 డ్రోన్లతో రంగురంగుల కాంతుల్లో అనేక చిత్రాలను ప్రదర్శించారు. డ్రోన్ షో గురించి విస్తృత ప్రచారం నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో జనం కృష్ణా తీరానికి తరలివచ్చారు. విజయవాడలోని ఐదు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ డిస్‌ప్లేల ముందు కూడా ప్రజలు బారులు తీరి డ్రోన్‌షోను తిలకించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన లేజర్‌షో, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ బుక్ ప్రతినిధులు అమరావతి డ్రోన్‌షో చరిత్ర సృష్టించినట్లు ప్రకటించారు. అమరావతి డ్రోన్‌షోలో ఐదు గిన్నిస్ రికార్డులు నమోదైనట్లు వారు తెలిపారు. లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ సృష్టికి, లార్జెస్ట్ ఫ్లేస్ ఫార్మేషన్ డ్రోన్లతో అతిపెద్ద జెండా ప్రదర్శన, ఏరియల్ లోగోల్లో ఈ రికార్డులకు సంబంధించిన సర్టిఫికేట్లను వారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేశారు. అంతకుముందు డ్రోన్ షోను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర పౌర విమానయాల శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. అమరావతి డ్రోన్ హ్యాక్‌థాన్‌లో విజేతలుగా ఎంపికైన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రైజ్ మనీతోపాటు సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మంత్రులు కె.అచ్చెన్నాయుడు, బిసి జనార్ధనరెడ్డి, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

HDFC BANK
We understand your world

రిజిష్టర్డ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబాయి-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, # 50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

డిమాండ్ నోటీసు

HDFC/DFSO/13(2)/0608/1 తేది. 06.08.2024

టు,
1) మెస్సర్స్ ఎక్సెల్ ఇంప్లాంట్స్ (దరఖాస్తుదారు), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్స్, డి.నెం. 4-119, 2వ అంతస్తు, హై స్కూల్ రోడ్డు, రామవరప్పాడు, విజయవాడ-521108, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2) మెస్సర్స్ శ్రీ వెంకట రమణ మెడికల్ ఏజెన్సీస్ (గ్రూప్ ఫర్మ్), డి.నెం. 1/24, లేతపల్లి గ్రామం, కమలాపురం, కడప-516289, ఆంధ్రప్రదేశ్.
3) శ్రీ వేమిరెడ్డి రాజా రమేష్ రెడ్డి (పార్ట్‌నర్), ఫ్లాట్ నెం. 401, రాజ్ రెసిడెన్సీ, రాజుల బజార్, రామవరప్పాడు, విజయవాడ-521108, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
4) శ్రీమతి వేమిరెడ్డి సంధ్యా రాణి (పార్ట్‌నర్), ఫ్లాట్ నెం. 401, రాజ్ రెసిడెన్సీ, రాజుల బజార్, రామవరప్పాడు, విజయవాడ-521108, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
శ్రీ/శ్రీమతి,

విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ - 2002 (సర్ఫేసి యాక్ట్ - 2002) ప్రకారం జారీ చేయబడిన నోటీసు

మీ కోరిక ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్** వారు క్యాష్ క్రెడిట్ ఋణ సౌకర్యం కల్పించినారని మీకు తెలియును. దిగువ తెలిపిన సదరు ఋణం కొరకు వివిధ పత్రములను సెక్యూరిటీ క్రింద బకాయి చెల్లించుట కొరకు మీరు అమలు చేసినారు. నెం.1 గా ఉన్న మీ పేరున బ్యాంకు వారు మంజూరు చేసిన సదరు ఋణ వివరములు దిగువ తెలుపబడినవి.

వ.నెం.	సౌకర్యం యొక్క స్వభావం	పరిధి (కోట్లలో)	తేది. 31.07.2024 నాటికి బకాయి మొత్తం
1)	Cash Credit (50200031096552)	1.65	రూ. 1,82,60,569.74
2)	WCTL-GECL (8187731)	0.15	రూ. 3,45,271.77
3)	Corporate Card - (AAN No.0001011680000074173)	0.08	రూ. 3,56,231.37
4)	Business Loan (114509709)	0.15	రూ. 56,014.00
	మొత్తం	2.03	రూ. 1,90,18,086.88

ఈ పై ఋణసౌకర్యము పొందుటకు, మీరు అనేక భద్రత పత్రములను, హామీతో కూడిన దస్తావేజులను, ఇతర భద్రతా పత్రములను మరియు నిల్వల తాకట్టు, పుస్తక జమలు మరియు భద్రతా ఆసక్తితో కూడిన ఈ క్రింది షెడ్యూలులో వివరముగా చెప్పిన సమాన నిష్పత్తితో ఆస్తులను తనఖా ఉంచినారు.

మీచే పొందబడిన ఋణసౌకర్యము ఖాతా సక్రమముగా నిర్వహించబడక మీలో నెం.1 వారు ఋణమొత్తము మరియు వడ్డీ సకాలములో చెల్లింపక, విఫలమైనారు. కనుక మీ ఋణఖాతా **తేది. 27.02.2024 న** ఆర్‌బిఐ వారి నిబంధనల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించటమైనది.

కనుక బ్యాంక్ వారు బకాయి మొత్తములను తిరిగి పొందుటకై ఋణగ్రహీతగా మీలో నెం.1 చిరునామాదారుడు, ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్స్ 3 మరియు 4, గ్రూప్ ఫర్మ్ 2, పార్ట్‌నర్ / హామీదారులు / తనఖదారులు 3 అందరూ కలిసిగాని, లేక విడివిడిగా కాని **తేది. 31.07.2024** నాటికి (చెల్లించవలసిన) బకాయి మొత్తములను పూర్తిగా **రూ. 1,90,18,086.88 పై (అక్షరాల ఒక కోటి తొంభై లక్షల పద్దెనిమిది వేల ఎనభై ఆరు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీతో కలిపి చెల్లించవలసిందిగా కోరటమైనది.

సర్ఫేసి చట్టం 2002 నందలి నిబంధనల ద్వారా ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్స్ 2002 ద్వారా ఈ దిగువ సంతకందారుడు బ్యాంకు వారిచే అధీకృత అధికారిగా నియమించబడినారు.

సదరు చట్టం సెక్షన్ 13(2) ద్వారా సంక్రమించిన అధికారములతో మీరు అందరు కలిసిగాని లేక విడివిడిగా కాని బ్యాంక్ వారికి చెల్లించవలసిన ఋణ మొత్తములను **తేది. 31.07.2024 నాటికి రూ. 1,90,18,086.88 పై (అక్షరాల ఒక కోటి తొంభై లక్షల పద్దెనిమిది వేల ఎనభై ఆరు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)** చెల్లించవలసిన మరియు భవిష్యవడ్డీ, కాస్ట్స్ మరియు అన్ని ఇతర ఖర్చులు, ఈ ప్రకటన అందిన 60 రోజులలోగా చెల్లించవలెను. అట్లు చెల్లించని ఎడల, సదరు చట్టం సెక్షన్ 13(4) ప్రకారం ఈ దిగువ తెల్పిన ఆస్తుల పై తదుపరి చర్యలు తీసికొనగలరు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకం / లీజు లేదా ఇతర విధములుగానూ నోటీసులోని తనఖాలో ఉన్న సెక్యూర్డు ఆస్తులను గాని అందలి భాగములు గాని ఏవిధముగానూ బ్యాంకు వారి వ్రాత పూర్వక అనుమతి లేనిదే బదిలీ చేయరాదు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(6) ప్రకారం బ్యాంకు వారికి సంక్రమించిన అధికారములతో ఈ సెక్యూర్డ్ ఎసెట్స్‌పై పూర్తి హక్కులు, బదిలీ హక్కులతో సహా కలిగి ఉన్నది. బ్యాంకు వారిచే జరుపబడే అన్ని బదిలీలు, చర్యలు ఆస్తి యజమానిచే చేయబడినవిగా భావించవలెను. ఇందుమూలముగా మీరు ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా అన్ని ఋణ మొత్తములను మరియు అట్టి వసూలు కొరకు అగు అన్ని ఖర్చులు, కాస్ట్స్ మరియు ఛార్జీలు పూర్తిగా చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు పై చట్టము ప్రకారము తదుపరి చర్యలు తీసుకొనగలరు. అయిననూ బ్యాంకు వారి పూర్తి బకాయి మొత్తములు వసూలు కాని యెడల చట్ట ప్రకారం మీపై మరియు హామీదారుల పై తగు చర్యలు తీసుకొనగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇతర చట్టబద్ధ / చర్యల ప్రకారం ఇతర చట్ట బద్ధంగా ప్రస్తుతం అమలులో ఉన్న నియమముల ప్రకారంగా అనుకూలమైన చర్యలు బ్యాంకు వారు తీసుకొనుటకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది. సదరు చట్టం ప్రకారం మీరు సదరు ఆదేశములకు విరుద్ధము / ఏదేని నిరోధము విరుద్ధంగా ప్రవర్తించుట నేరముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఆస్తుల వివరములు

ఐటమ్-1 : షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, గుణదల జిల్లా రిజిష్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామం మరియు పంచాయితీ ఏరియా వద్ద గల ఫ్లాట్ నెం. 34, 35, ఆర్.ఎస్.నెం. 133/1 లోని మొత్తం విస్తీర్ణం 887.5 చ॥గ॥లు లేదా 742.06 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 44.75 చ॥గ॥లు లేదా 37.42 చ॥మీ॥లు నివాసయోగ్యమైన స్థలం నందు మొత్తం అపార్ట్‌మెంట్ అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు. **దస్తావేజు ప్రకారం హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 28, 29 - 106.6 అ॥లు, **పడమర :** 30 అ॥ల వెడల్పు పంచాయితీ రోడ్డు - 106.6 అ॥లు, **దక్షిణం :** సింగరాచార్యులు గారి ఫ్లాట్ నెం. 33 - 75.0 అ॥లు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 36 లోని విజయ సాయి ప్లాజా యొక్క ప్రహారీ గోడ - 75.0 అ॥లు.

షెడ్యూల్-బి : ఆంధ్రప్రదేశ్-521108, కృష్ణా జిల్లా, విజయవాడ, రామవరప్పాడు గ్రామం మరియు పంచాయితీ, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, కరెన్సీ నగర్, డోర్ నెం. 2-132, ఫ్లాట్ నెం. 34 & 35, ఎల్.పి.నెం. 337/80, లే-అవుట్ నెం. 10492/1980/డి, ఆర్ ఎస్ నెం. 133/1 లోని "రాజ్ రెసిడెన్సీ" యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 502 నివాసయోగ్యమైన ఫ్లాట్. విస్తీర్ణం 1204 చ॥అ॥లు (కామన్ ఏరియా 135 చ॥అ॥లు మరియు 106 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో కలిపి) **శ్రీ వేమిరెడ్డి రాజా రమేష్ రెడ్డి గారి పేరున కలదు. (దస్తావేజు నెం. 590/2018, తేది. 02.02.2018, ఎస్ఆర్ఓ గుణదల)** **దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **తూర్పు :** కామన్ కారిడార్, **పడమర :** ఓపెన్ టు స్కై.

ఐటమ్-2 : షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, గుణదల జిల్లా రిజిష్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామం మరియు పంచాయితీ ఏరియా వద్ద గల (అసెస్‌మెంట్ నెం. 4-146 / ఎఫ్-401) ఫ్లాట్ నెం. 34, 35, ఆర్.ఎస్.నెం. 133/1 లోని మొత్తం విస్తీర్ణం 887.5 చ॥గ॥లు లేదా 742.06 చ॥మీ॥లులోని నివాసయోగ్యమైన స్థలం నందు అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 44.75 చ॥గ॥లు లేదా 37.42 చ॥మీ॥లులోని మొత్తం అపార్ట్‌మెంట్ అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు. **దస్తావేజు ప్రకారం హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 28, 29 - 106.6 అ॥లు, **పడమర :** 30 అ॥ల వెడల్పు పంచాయితీ రోడ్డు - 106.6 అ॥లు, **దక్షిణం :** సింగరాచార్యులు గారి ఫ్లాట్ నెం. 33 - 75.0 అ॥లు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 36 లోని విజయ సాయి ప్లాజా యొక్క ప్రహారీ గోడ - 75.0 అ॥లు.

షెడ్యూల్-బి : ఆంధ్రప్రదేశ్-521108, కృష్ణా జిల్లా, విజయవాడ, రామవరప్పాడు గ్రామం మరియు పంచాయితీ, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, కరెన్సీ నగర్, డోర్ నెం. 2-132, ఫ్లాట్ నెం. 34 & 35, ఎల్.పి.నెం. 337/80, లే-అవుట్ నెం. 10492/1980/డి, ఆర్ ఎస్ నెం. 133/1 లోని "రాజ్ రెసిడెన్సీ" యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401 నివాసయోగ్యమైన ఫ్లాట్. విస్తీర్ణం 1204 చ॥అ॥లు (కామన్ ఏరియా 135 చ॥అ॥లు మరియు 106 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో కలిపి) **శ్రీ వేమిరెడ్డి రాజా రమేష్ రెడ్డి గారి పేరున కలదు. (దస్తావేజు నెం. 5258/2018, తేది. 07.10.2016, ఎస్ఆర్ఓ గుణదల)** **దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **తూర్పు :** కామన్ కారిడార్ & మెట్లు, **పడమర :** ఓపెన్ టు స్కై.

షెడ్యూల్-బి : పుస్తక ఋణములు & రావలసినవి మరియు నిల్వలు.

స్థలం : విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,**

మీకోసం

వంకాయ కూర వండేటప్పుడు రెండు చుక్కల నిమ్మరసం పిండితే కూర రంగు మారదు, రుచిగా కూడా ఉంటుంది.

జీవన సౌరభం

విలువ కోసం విలువలేని చోట ప్రయత్నించడం ఉన్న విలువను వదులుకోవడమే అవుతుంది.

గమ్యం లేని పయనం

అంతా బిజీ బిజీ
అంతే లేకున్నది.
కాలమే తెలియకుండ
కరగి పోతున్నది .

చదువుతోనె బాల్యమంత
సరదాలతో గడచి పోగ
ఉద్యోగం వేటలో
విసిగి వేసారి పోగ,

సంతోషాపు ఛాయలే
మనలో లేకున్నవి.
సరదాలు పరదాల
చాటున దాగున్నవి.

అమ్మ చిన్నప్పటి
అష్టా చెమ్మా ఆటలేవి?
అమ్మమ్మ చెప్పిన
అనగనగా కథలేవి?

కండ పుష్టి కలిగించే
ఆనాటి రుచులేవి?
ఒళ్లు గుల్ల చేసేటి
మసాలాలు నేటివి!

ఆరుబయట ఆటలేదు
ఎంతసేపు సెల్ ఫోనే
సరదాగా మాటలాడు
మనుషులే కరువాయే!

ఉత్తరాలు లేవాయే
ఉత్త మాటలే గాని
స్వార్థాల నెలవాయే
ఎవరి దారి వారిదే!

బాల్యంలో తెలుసుకోక
తప్పుదోవ పడుతున్న
సరిదిద్దే మనసు లేదు
చెడు మార్గం పడుతున్నా.

చూసి కూడా సహాయం
చేయలేని మనుషులాయే
ఇది మంచి అని చెప్పే
నోరు రాని మనసులాయే!

వాగులతో ప్రమాదాలు
రోజు చూస్తున్న గాని
చదువుకున్న మూర్ఖుల వలె
తిరిగి అటకె వెడుతున్నాం!.

సెల్ఫీలని రీల్స్ అని
ప్రాణాలు పోతున్నా
అదో గొప్ప కార్యమనే
భ్రమలోనే మనమున్నాం.

ఏదారిన పోతున్నదో
నేటి ప్రగతి రాతి రథం.
గాలిలోని మేడలాగ
గమ్యం లేని పయనం!

- కూచిమంచి నాగేంద్ర,
91821 27880.

నేను గీసిన బొమ్మ

ఎస్.శశాంత్, 8వ తరగతి,
జి.ప.ఉ.పా.నర్సింహుల పల్లి,
పెద్దపల్లి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అతిసార ... అప్రమత్తతతో నివారణ

అతిసార వ్యాధి మామూలుగా వైరస్ వల్ల వస్తుంది. కొన్ని రకాలైన బ్యాక్టీరియా, ప్రోటోజోవాల ద్వారా కూడా అతిసార రావొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఒక మనిషి రోజులో మూడు లేక అంతకంటే ఎక్కువ సార్లు వదులుగా విరేచనాలు చేసుకుంటే దానిని అతిసార అంటారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో జరిగే మరణాలకు అతిసార వ్యాధి రెండో ప్రధాన కారణం. ఐదేళ్లలోపు పిల్లల్లో పోషకాహార లోపానికి అతిసారం ప్రధాన కారణం. డయేరియా అతి భయంకరమైన వ్యాధి కాకపోయినా దీని కారణంగా చాలా మరణాలు కూడా సంభవిస్తున్నాయి. చిన్న జాగ్రత్తలతో కూడా డయేరియాను నివారించుకోవచ్చు. కొద్దిపాటి ప్రాథమిక వైద్యంతో కూడా ప్రాణహాని జరగకుండా కాపాడుకోవచ్చు.

సాధారణంగా సీజన్ మారినప్పుడు లేదా వర్షాలు కురుస్తున్నప్పుడు జ్వరం, దగ్గు, జలుబు వంటి రోగాలు వస్తుండటం తెలిసిందే. ప్రస్తుతం శీతాకాలం వచ్చినా ఇంకా అడపా దదడపా వర్షాలు కురుస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో వాతావరణంలో మార్పులు, తాగునీరు కలుషితం కావటం, ఇతర వైరస్‌లు గాలి ద్వారా వ్యాపించటం, ఈగలు, దోమలు వంటివి సైతం విజృంభిస్తుండటం ఇప్పుడు వ్యాధి కారకాలుగా మారుతున్నాయి. డయేరియా అనేది పసిపిల్లల నుంచి ముసలివారి వరకూ అన్ని వయస్సుల వారికి వచ్చే సాధారణ వ్యాధి. ఈకాలంలో ఎక్కువమంది పిల్లలు దీని బారినపడుతుంటారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ ఈ సీజన్‌లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే చాలా జాగ్రత్తగా ఉండటం ఎంతో అవసరం. ఆరోగ్యపరమైన విషయాల పట్ల అప్రమత్తంగా ఉంటూ డాక్టర్ల సూచనలు పాటించటం ద్వారా మెరుగైన జీవితాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

నీళ్ల విరేచనాలు

'అతిసార (నీళ్ల విరేచనలు) లేదా డయేరియాగా పిలుస్తుంటారు. సాధారణంగా లూజు లేదా నీళ్ల విరోచనాలు అవటమే ఈ వ్యాధి లక్షణం. ముఖ్యంగా రెండు రకాలున్నాయి. ఒకటి నీళ్ల విరోచనాలు. దీన్నే 'నార్మల్ డయేరియా' అంటారు. రెండోది రక్తం బంకతో వచ్చే విరోచనాలు. దీన్ని 'డిసెంట్రీ' అంటారు. పిల్లల్లో వచ్చే డయేరియాకు 'రోటా వైరస్', పెద్ద వాళ్లల్లో వచ్చే డయేరియాకు 'నోరో వైరస్'లు కారణం. ఇవే కాకుండా రక రకాల ఫంగల్ ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాలు, జీర్ణ వ్యవస్థ దెబ్బతినటం, ఫుడ్ పాయిజనింగ్ లాంటివి డయేరియాకు కారణమవుతాయి. డయేరియా సోకినప్పుడు శరీరంలో నీటి శాతం, లవణాలు తగ్గిపోతాయి. దానివల్ల నీరసంగా తయారవుతారు. ఆ సమయంలో శరీరానికి సరిపడా లవణాలు అందించకపోతే డీహైడ్రేషన్ ఎక్కువై పరిస్థితి ప్రమాదకరంగా మారుతుంది. అందుకే డయేరియాను వెంటనే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల్లో డీహైడ్రేషన్ ఎక్కువైతే నాడి వేగం తగ్గి, బేహోష్ అయ్యే అవకాశం ఉంటుంది. పిల్లలు, వృద్ధుల్లో డయేరియా సమస్య ఎక్కువైతే కోలుకోవటానికి కొంత సమయం పడుతుంది. అందుకే లక్షణాలు ఎక్కువైనప్పుడు వెంటనే డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాలి. రక్తంలో లవణాలు ఏ స్థాయిలో ఉన్నాయో వారు పరిశీలించి అవసరమైన చికిత్సలు చేస్తారు.

డాక్టర్ నవీన్ నాగపవన్ కళ్యాణం,
తాడివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
పొందూరు మండలం,
శ్రీకాకుళం జిల్లా

ఈ ఆహార పదార్థాలు తీసుకోవటం మేలు

నీళ్ల విరేచనాల వల్ల శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి పునరుద్ధరణ చేయాలంటే గ్లూకోజ్, ఓఆర్ఎస్, కొబ్బరినీళ్లు లాంటివి తీసుకోవాలి. ఎలక్ట్రాల్ పొడి కలిపిన నీళ్లు, కొబ్బరినీళ్లు, నిమ్మరసం వంటివి తాగితే శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి పొందుతుంది. విరేచనాలతోపాటు వాంతులు కూడా అవుతుంటే సిలైన్ ఎక్కించాల్సి రావొచ్చు. తగినంత విశ్రాంతి తీసుకుంటూ డాక్టరు సూచించిన మందులు వాడితే వాంతులు, విరేచనాలు తగ్గుతాయి. అలాకాకుండా విరేచనాల్లో రక్తం, జిగురు లాంటివి కన్పిస్తున్నా, మూడురోజులైనా విరేచనాలు, వాంతులు తగ్గకపోతే డాక్టరు సలహా తీసుకోవటం మంచిది.

బంక విరేచనాల ద్వారా పేగుల్లో ఉండే మ్యూకస్ బయటకొచ్చేస్తుంది. దానివల్ల పేగులకు పోషకాలు, లవణాలను అందించే శక్తి తగ్గిపోతుంది. అప్పుడు బ్లడ్ ప్రెషర్ ప్రమాదకరస్థాయికి పడిపోతుంది.

అజాగ్రత్త వద్దు

ప్రమాదస్థితికి చేరుకోక ముందే విరేచనాలతో శరీరం కోల్పోయిన నీరు, లవణాలను సరి చేసుకోవడంతో ఈ ప్రమాదం జరగకుండా చూసుకోవచ్చు. ఇందుకోసం కొబ్బరినీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఉప్పు కలిపిన నిమ్మకాయ నీళ్ళు, పండ్ల రసం, ఉప్పు కలిపిన గంజి లాంటి పానీయాలను తీసుకోవడం మంచిది. ఈ పానీయాలను తెచ్చుకోవడం, కలుపుకోవడం సాధ్యపడనప్పుడు అన్నివేళలా, అన్ని ప్రాంతాల్లో అందుబాటులో ఉండే ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ను తెచ్చుకొని తరచుగా తాగొచ్చు. ఒక్కసారిగా ఎక్కువ మోతాదులో తీసుకుంటే వాంతులయ్యే అవకాశం ఉంటుంది. కొద్ది కొద్దిగా ఎక్కువ పర్యాయాలు తీసుకోవడం మంచిది. వాంతులవుతున్నప్పుడు ఈ పానీయాలను తీసుకోవడం సాధ్యం కాకపోతే సెలైన్ ఎక్కించుకోవడం అవసరం.

ఎప్పుడు ప్రమాదమంటే..

కొద్దిపాటి విరేచనాలకు ప్రమాదం ఏమి జరగదు. విరేచనాలు ఎక్కువగా అయ్యి శరీరంలోని నీటి శాతం ఎక్కువగా తగ్గి, బిపి తగ్గిపోయి శరీర భాగాలకు ప్రధానంగా మూత్రపిండాలు, మెదడుకు రక్తప్రసరణ తగ్గినప్పుడు ప్రాణహాని జరిగే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రధాన లవణాలైన సోడియం, పొటాషియంలు తగ్గిపోయి తీవ్రమైన బలహీనతకు గురై అపస్మారక స్థితిలోకి చేరుకునే అవకాశం ఏర్పడుతుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే త్వరగానే ఈ అనారోగ్యం నుంచి బయటపడొచ్చు.

ఇవే డయేరియా లక్షణాలు

కడుపులో నొప్పి
పొత్తి కడుపు ఉబ్బటం
ఆకస్మిక మలవిసర్జనలు
బరువు తగ్గిపోవటం
కడుపులో వికారం
నీరసం, బాగా గుండెదడ
విరోచనాలతోపాటుగా జ్వరం
వాంతులు అవుతుండటం
బాగా దప్పిక అవుతుండటం
చర్మం పొడిబారడం
పొత్తికడుపు పిండిసినట్లుగా ఉండటం

బాగా నీరసం
లేవలేని పరిస్థితులు
మలము రక్తంగా ఉండటం
వదలకుండా వాంతులవ్వటం
ఇవి ఉంటే మరింత జాగ్రత్త అవసరం

రాకుండా ఇవి పాటించండి

- రక్షిత మంచినీటినే తాగటం మేలు
- చేతిగోళ్లు పెంచుకోవద్దు
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి
- భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి
- తేలిగ్గా అరిగే పదార్థాలనే తినాలి
- మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులను కడుక్కోవాలి
- కాచి చల్లార్చిన నీటినే తాగాలి
- తినే ఆహారపదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టాలి
- మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి
- స్ట్రీట్‌ఫుడ్‌ను తినొద్దు
- పొట్టలో ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకోవాలి

మోస్ట్ పాపులర్ హీరోగా విజయ్.. రెండోస్థానంలో ప్రభాస్

ఆర్మాక్స్ మీడియా సంస్థ సినీస్టార్స్‌కు సంబంధించిన ర్యాంకులను ప్రకటిస్తుంది. హీరో, హీరోయిన్ల క్రేజ్‌ను ఆధారంగా ప్రతినెలా మోస్ట్ పాపులర్ స్టార్స్ పేరిట టాప్ టెన్ జాబితాను విడుదల చేస్తుంది. తాజాగా సెప్టెంబర్ నెలకు సంబంధించి ఆ జాబితాను విడుదల చేసింది. మోస్ట్ పాపులర్ మేల్‌స్టార్స్‌లో విజయ్ మొదటిస్థానంలో నిలవగా, రెబల్‌స్టార్ ప్రభాస్, షారూఖ్‌ఖాన్ 2, 3 స్థానాల్లో నిలిచారు. ఆ తర్వాత అజిత్‌కుమార్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్‌బాబు, అక్షయ్‌కుమార్, రామ్‌చరణ్, సల్మాన్‌ఖాన్ ఉన్నారు. మొదటిస్థానంలో నిలిచిన విజయ్ ఇటీవల 'ది గోట్' మూవీతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే.

నటీమణుల్లో సమంత టాప్

మోస్ట్ పాపులర్ ఫీమేల్ స్టార్స్ జాబితాలో సమంత టాప్‌లో నిలిచారు. రెండు, మూడు స్థానాల్లో బాలీవుడ్ భామలు ఆలియాభట్, దీపికా పదుకొణె నిలిచారు. ఆ తర్వాత వరుసగా నయనతార, త్రిష, శ్రద్ధాకపూర్, కాజల్ అగర్వాల్, సాయిపల్లవి, రష్మిక మందన్నా, పదోస్థానంలో గేమ్‌ఛేంజర్ హీరోయిన్ కియారా అద్వానీ నిలిచారు. సమంత ప్రస్తుతం 'సిటాడెల్ హన్నీ బన్నీ' ఇండియన్ వర్షన్‌లో కనిపించారు. ఇటీవల ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. రెండోస్థానంలో నిలిచిన ఆలియాభట్ ఇటీవలే 'జిగ్రా' మూవీతో ప్రేక్షకులను పలకరించారు. మూడోస్థానంలో నిలిచిన దీపికా పదుకొణె 'కల్కి' సినిమాతో అభిమానులను అలరించిన విషయం తెలిసిందే.

ఆర్ఆర్ఆర్‌కు మించి మహేష్‌బాబు మూవీ

మహేష్‌బాబు కథానాయకుడిగా రూపొందుతున్న మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయాన్ని దర్శకుడు రాజమౌళి పంచుకున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆర్ఆర్ఆర్‌ను మించిన సన్నివేశాలు ఉంటాయని చెప్పారు. రాజమౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులపై చిత్ర బృందం కేంద్రీకరించింది. ఓ అంతర్జాతీయ ఈవెంట్‌కు హాజరైన రాజమౌళి తాను మహేష్‌బాబుతో తీయబోతున్న సినిమాలో ఆర్ఆర్ఆర్‌లో ఉన్న జంతువుల కంటే ఎక్కువగా ఉంటాయన్నారు. తనకు జంతువులంటే ఎంతో ఇష్టమని, ఆర్ఆర్ఆర్‌తో సహా గతంలో తాను తీసిన సినిమాల్లో జంతువులను ఉపయోగించానన్నారు. మహేష్‌బాబుతో తీసే సినిమాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులకు సైతం హాజరవుతున్నారు. సినిమాలకు అద్భుతమైన విజువల్స్ అందించే హాలీవుడ్ సంస్థ 'ఏ స్టూడియో'తో కలిసి పనిచేస్తున్నారు. ఈ మూవీని రెండు భాగాలుగా తీసుకొచ్చే ఆలోచనలు చేస్తున్నారని సమాచారం. కథకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా ఒకే భాగంలో సాధ్యమయ్యే పనికాదని చిత్ర బృందం భావిస్తున్నట్లుగా సమాచారం. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే అడ్వెంచర్ కథకావడం, భారీ బడ్జెట్ కేటాయించడం, స్టార్ నటీనటులు భాగస్వాములు కావటంతో ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నారు. ఈ అడ్వెంచర్ జానర్‌లో సీక్వెల్స్ వస్తాయని కూడా చెబుతున్నారు. 'ఇండియానా జోన్స్' మాదిరిగా ఒకదాని తర్వాత ఒకటి వస్తాయని అంటున్నారు. ఈ మూవీ షూటింగ్ జనవరి నుంచి ప్రారంభం కానుందని రచయిత విజయేంద్రప్రసాద్ ఇటీవల వెల్లడించారు. మహేష్‌బాబు పొడవాటి జుట్టు, గడ్డంతో పాత్రకు తగినట్లు మేకోవర్ అవుతున్నారు. మహేశ్‌బాబును ఓ సరికొత్త అవతార్‌లో చూపించనున్నారు. విదేశీ నటులు కూడా నటించబోతున్నారు. భారతీయ భాషలతోపాటుగా విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లుగా సమాచారం.

సిఎం చంద్రబాబుతో బాలకృష్ణ 'అన్‌స్టాపబుల్ సీజన్-4'

హీరో నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న అన్‌స్టాపబుల్ సీజన్-4 మొదటి ఎపిసోడ్‌కు సంబంధించిన ప్రోమోను ఓటీటీ వేదిక ఆహా విడుదల చేసింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిఎం నారా చంద్రబాబు పలు ఆసక్తి కరమైన విషయాలను పంచుకున్నారు. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తిచేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌కు సిద్ధమైంది. ఈనెల 25 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సీజన్‌లో మొదటి అతిథిగా చంద్రబాబు వచ్చి సందడి చేశారు. దీనికి సంబంధించిన ప్రోమోను ఆహా విడుదల చేసింది. ఈ సందర్భంగా షోకు వచ్చిన సిఎం చంద్రబాబుతో బాలకృష్ణ ప్రమాణం చేయించారు. చంద్రబాబు అరెస్ట్, జైలులో గడిపిన క్షణాలను ఈ ఎపిసోడ్‌లో పంచుకున్నట్లు ప్రోమోలో చూపించారు.

'కంగువ' లాంటి చిత్రం ఎవరూ చూసుండరు..

పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న 'కంగువ' చిత్రం సూర్య 42వ ప్రాజెక్ట్‌గా వస్తోంది. ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 14న ఈ సినిమా విడుదలకానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ అండ్ సూర్య టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా సూర్య ఈ చిత్రం గురించి మాట్లాడారు. 'ఉత్తమమైన సినిమాలకు అందించేందుకు ఎప్పుడూ గజినీ, సింగం, 24, జై భీమ్ లాంటి సినిమాలు చేసే ప్రేరణతో మాకు మేం ముందుకెళ్తుంటాం. కంగువ లాంటి సినిమాను మనలో ఎవరూ చూడలేదు. '300', 'బ్రేవ్ హార్ట్' సినిమాలు చూసి అద్భుతంగా ఉన్నాయంటాం. భారతీయ సినిమాలెందుకు అలా ఉండకూడదు. నా దర్శకుడు శివ విజువల్స్ విషయంలో చాలా స్ట్రాంగ్‌గా ఉన్నాడు. 170 రోజులు షూట్ చేశాం. కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన సినిమా కంగువ' అన్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తోంది దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

కామన్వెల్త్‌లో పది క్రీడలు తొలగింపు

- ఖర్చుల భారం తగ్గింపునకు అంటూ సమాఖ్య ప్రకటన

గ్లాస్గో(స్కాట్లాండ్): 2026లో గ్లాస్గో వేదికగా జరగనున్న కామన్వెల్త్ క్రీడల నుంచి 10 క్రీడాంశాలను తొలగించారు. ఈ మేరకు కామన్వెల్త్ క్రీడల సమాఖ్య మంగళవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. కామన్వెల్త్ క్రీడల సమాఖ్య తాజాగా తొలగించిన క్రీడల్లో హాకీ, రెజ్లింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, స్క్వాష్, షూటింగ్, ట్రయథ్లాన్, నెట్‌బాల్, రోడ్ రేసింగ్ ఉన్నాయి. ఖర్చుల తగ్గింపుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాఖ్య ఆ ప్రకటనలో పేర్కొంది. 2022 క్రీడల్లో (బర్మింగ్‌హామ్) 19 ఈవెంట్‌లను నిర్వహించారు. అలాగే టేబుల్ టెన్నిస్, స్క్వాష్, ట్రయథ్లాన్‌లను కూడా ఖర్చులను పరిమితం చేయడానికి తొలగిస్తున్నట్లు తాజాగా పేర్కొన్నారు. 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ క్రీడలతో పోల్చిచూస్తే సగానికి సగం క్రీడలు తగ్గాయి. ట్రయథ్లాన్‌పై ప్రస్తుతానికి ఏ నిర్ణయం తీసుకోక పోవడంతో 2026 కామన్వెల్త్ గేమ్స్ 10 క్రీడలతో జరగనున్నాయి. నాలుగేళ్లకొసారి జరిగే కామన్వెల్త్ క్రీడలు 2026లో స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో జులై 23 నుంచి ఆగస్టు 2 వరకు జరగనున్నాయి. దీంతో గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో అథ్లెటిక్స్ మరియు పారా అథ్లెటిక్స్ (ట్రాక్ అండ్ ఫీల్డ్), స్విమ్మింగ్ మరియు పారా స్విమ్మింగ్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, ట్రాక్ సైక్లింగ్ మరియు పారా ట్రాక్ సైక్లింగ్, నెట్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్ మరియు పారా పవర్‌లిఫ్టింగ్, బాక్సింగ్, జూడో, బౌల్స్ మరియు పారా బౌల్స్, మరియు 3క్ష్మ3 బాస్కెట్‌బాల్ ఉన్నాయి. మరియు 3క్ష్మ3 వీల్‌చైర్ బాస్కెట్‌బాల్‌కే పరిమితం చేసినట్లు కామన్వెల్త్ గేమ్స్ ఫెడరేషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

commonwealth games
GLASGOW 2026

భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ

ఈ నిర్ణయం భారత్‌కు ఒకరకంగా ఇబ్బందికరమే. ఎందుకంటే హాకీ, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, క్రికెట్, షూటింగ్‌లో భారత్‌కు అత్యధిక పతకాలు వచ్చే ఛాన్స్ ఉండేది. ఇప్పుడు ఆ క్రీడాంశాలను తొలగించడంతో భారత్‌కు దక్కే పతకాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముంది. 2022 కామన్వెల్త్ క్రీడల్లో భారత్ మొత్తం 61 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచింది. ఇందులో 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్యాలున్నాయి. రెజ్లింగ్‌లో అత్యధికంగా 12 పతకాలు రాగా.. వెయిట్ లిఫ్టింగ్‌లో 10 వచ్చాయి. వాస్తవానికి వచ్చే కామన్వెల్త్ క్రీడలు ఆస్ట్రేలియాలోని విక్టోరియాలో జరగాల్సింది. కానీ ఖర్చులు పెరగడంతో విక్టోరియా ఆతిథ్య హక్కులను వదులుకుంది. దీంతో టోర్నీ నిర్వహణకు స్కాట్లాండ్ ముందుకొచ్చింది.

రెండో టెస్టుకూ విలియమ్సన్ దూరం

పూణే: భారత్‌తో జరిగే రెండో టెస్టుకూ న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ దూరమయ్యాడు. పుణె వేదికగా భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో టెస్ట్ జరగనుంది. న్యూజిలాండ్ మధ్య అక్టోబర్ 24 నుంచి రెండో టెస్టు ప్రారంభంకానుంది. శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు విలియమ్సన్ గాయం కారణంగా దూరం కాగా.. అతడు కోలుకోవడానికి మరింత సమయం పట్టే అవకాశమున్నట్లు సమాచారం. దీంతో అతడు జట్టు సభ్యులతో కలిసి భారత్‌కు రాలేదు. స్వదేశంలోనే చికిత్స పొందు తున్నాడు. పూర్తిగా కోలుకున్నాక మళ్లీ బ్యాట్ పట్టాలని భావించినట్లు తెలిసింది. "కేన్ విలియమ్సన్ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం. వేగంగా కోలుకుంటున్నాడు. ఇంకా వంద శాతం ఫిట్‌గా మాత్రం లేదు. మరికొన్ని రోజుల్లో మూడో టెస్టుకు అందుబాటులోకి రావచ్చని ఆశిస్తున్నాం" అని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు తెలిపింది. మూడు టెస్టుల సిరీస్‌లో న్యూజిలాండ్ 1-0 ఆధిక్యంలో ఉంది.

बैंक ऑफ महाराष्ट्र
Bank of Maharashtra
भारत सरकार का उद्यम
एक परिवार एक बैंक

జోనల్ ఆఫీస్: విజయవాడ
1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం. 59ఎ-21-7/3, హై స్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఎపి-520007, టెలి: 8827097314, ఇ-మెయిల్: zmvijayawada@mahabank.co.in

రూ.10 నాణేల స్వీకరణపై ప్రజా చైతన్య ప్రచారం (పీఏసీ) 3.0

ఆర్‌బిఐ (RBI) మార్గదర్శకాలకు అనుగుణంగా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 21.10.2024 & 22.10.2024న వివిధ కేంద్రాల్లో (విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, తిరుపతి, కాకినాడ, రాజమండ్రి) ప్రజా అవగాహన ప్రచారాన్ని (పిఎసి 3.0) నిర్వహించింది.
ఆర్‌బిఐ జారీ చేసిన రూ.10/- నాణేలు చట్టబద్ధమైనవని, అన్ని బ్యాంకు శాఖల వద్ద ఆమోదించబడతాయని ప్రజలకు తెలియజేయడానికి ఈ ప్రచారం నిర్వహించింది.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర శాఖలు అవగాహన కరపత్రాలను తమ సంస్థలోని ప్రముఖ ప్రదేశాలలో అతికించడం, రూ.10/- నాణేల పంపిణీ ద్వారా రూ.10/- నాణేల చట్టబద్ధతను తిరిగి ధృవీకరించాయి. అంతేకాకుండా, ఈ రెండు రోజుల్లో బ్యాంకు ఖతాదారులు బ్రాంచ్ నుండి నగదు ఉపసంహారణలో సహేతుకమైన భాగం రూ.10/- నాణేల ద్వారా జరిగాయి. అలాగే అవగాహన కార్యక్రమంలో భాగంగా బ్యాంకుకు అనుబంధంగా ఉన్న ఫీల్డ్ స్టాఫ్/బిజినెస్ కరస్పాండెంట్లను (బీసీలు) స్థానిక మార్కెట్‌లకు పంపించారు.

తేది: 23-10-2024, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68